# తెలుగు జ్యోతి

తెలుగు కళా సమితి వారి సారస్వత మాస పత్రిక

# Telugu Jyothi

A Literary Magazine from
The Telugu Fine Arts Society, Inc.


పాఠకులకు కృష్ణాష్టమి, భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



GREETINGS FOR KRISHNA ASHTAMI & INDEPENDENCE DAY OF INDIA TO OUR READERS

[redacted]

TFAS Home Page: www.tfas.net

Bulk Rate

[redacted]

Address Service Requested

June/July 2000

# ABSON IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన
మా షోరూమును సందర్శించండి
మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

## TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES

*On Other Days By Appointment Only*



తెలుగుజ్యోతి పాఠకులకు,

నమస్కారం. జూన్, జూలై - రెండునెలలు సాంస్కృతిక, సారస్వత కార్యక్రమములతో విరామరహితంగా-నిత్యకళ్యాణంగా జరిగిపోయినవి. వివరములకు తె.క.స. వార్తలు చదవండి.

12 సంవత్సరముల పిదప (1988 ఆనందభైరవి నైట్) తె.క.స. చేపట్టిన ప్రముఖ గాయకులు శ్రీ బాలసుబ్రహ్మణ్యం గారి కార్యక్రమం- "బాలునైట్" జూన్ 24వ తేదీన విజయవంతమయింది. వెయ్యి సీట్లు నిండిపోయి, క్రిక్కిరిసిన ఆడిటోరియంలో బాలుగారు ప్రత్యేకించి తెలుగుపాటలనత్యంత మధురముగా ఆలాపించారు. ఆడియో దొర ఆలస్యంగా రావడం, ఇండియానుంచి తెచ్చిన ఆంప్లిఫయరుకు అప్పటికప్పుడు కేబుల్ కొని తీసుకురావడం- వీటివల్ల కార్యక్రమం ఒక గంట ఆలస్యంగా ప్రారంభమయినందులకు క్షమాపణలు తెలియచేస్తున్నాను.

ద్రవిడభాషలలో, భాషాశాస్త్రంలో ప్రముఖులు-దేశవిదేశాలలో కూడ గుర్తింపబడి-గౌరవ మర్యాదలందుకొనిన శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి గారు, (రిటైర్డు వైస్ ఛాన్సలర్, సెంట్రలో ఆఫ్ హైదరాబాద్) గత సంవత్సర కాలం ప్రిన్స్టన్ యూనివర్సిటి లో అకుంఠితముగా భాషాశాస్త్ర పరిశోధన జరిపి, నిర్విఘ్నంగా పూర్తిచేసి, తమ సతీమణితో కలిసి ఇండియాకు తిరుగుప్రయాణం చేయనున్నారు. సంవత్సరకాలం-ఆదరాభిమానములతో, పితృవాత్సల్యంతో మమ్మల్నందరినీ చేరదీసిన 'ఆధునికాంధ్రవాణి' యగు కృష్ణమూర్తిగారికి న్యూజెర్సీతెలుగువారు అంజలి ఘటించి వీడ్కోలు చెప్పారు.

ప్రముఖ సినీతార-ప్రజానటి శ్రీ మతి జమున గారు మే నెలలో కుటుంబసమేతంగా గత మూడునెలలలో అమెరికా దేశ పర్యటన చేస్తున్నారు.

గత జూలై 1,2,3 తేదీలలో అట్లాంటాలో జరిగిన 'ఆట' సభలకు ఆరువేల మంది హాజరయినారు. సాంస్కృతిక కార్యక్రమములలో క్రొత్త జిలుగులు-వెలుగులు ప్రవేశపెట్టారు. ముఖ్యంగా బాలుగారి 'పాడుతా-తీయగా' కార్యక్రమం అందరి ప్రశంసలనందుకున్నది. 'అంజలి' పెర్ఫార్మింగ్ ఆర్ట్స్-టెక్సస్ వారు పంచభూతములను విశదీకరిస్తూ ప్రదర్శించిన 'సృష్టి' నృత్యరూపకం-అద్భుతంగా ఉండి, ప్రేక్షకుల కోరికపై రెండవపర్యాయం ప్రదర్శింపబడినది. 'నృత్య జుగల్‌బంది' క్రొత్త ప్రయోగం అందరికీ నచ్చింది. తననాట్యంతో త్రైరాష్ట్రముల తెలుగువారందరినీ మురిపించిన మన చిన్నారి 'నిధి' (చిల్లర) ఆటాలో వేలమంది తెలుగువారి ప్రశంసలందుకున్నది. వీటిని చూసిన తరువాత ఇకమీదట ఇండియానుంచి కళాకారులను పిలిపించవలసిన అవసరం, ప్రవాసాంధ్రులకు లేదని-వచ్చిన అతిథులందరికీ తెలిసిపోయింది. శ్రీ మతి సుశీలగారు, బాలు, శైలజ గార్ల గానకచేరి ఆహ్లాదకరంగా ఉండినది.

మాజీ ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారు ప్రధానవక్తగా ప్రసంగించడం, ఆటా సభల విశిష్టత. ఆయన ఆరువేలమంది ఆంధ్రులనుద్దేశించి, తెలుగుతనం నిండిన ఆంధ్రత్వం గర్వించదగిన విషయమైనప్పటికీ, విదేశాలలోనున్న భారతీయులందరూ భారతీయతను గుర్తించి ప్రాధాన్యతనివ్వాలని కోరారు.. శ్రీ సి. నారాయణరెడ్డిగారు తమ ప్రసంగంలో ఆంధ్రుల ఘనచరితకు శాశ్వతచిహ్నంగా ఆంధ్రవైభవమును గుర్తుచేసే మ్యూజియమును హైదరాబాదులో 20 కోట్ల వ్యయంతో స్థాపించనున్నామని దానికి ప్రవాసాంధ్రుల సహకారం అవసరమన్నారు.

మొదటిరోజున ఆటాలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం, శ్రీ విశ్వనాథ్ జరిపి శ్రీ నాగఫణి శర్మ గారి శతావధానం -న్యూయార్కు, న్యూజెర్సీలలో జరిగిన కార్యక్రమంతో పోలిస్తే మూడవరకంగానే ఉండినది.

ఒకేవేదికపై నటసామ్రాట్ అక్కినేని, మెగాస్టార్ చిరంజీవి, జమున, జయప్రద, మురళీమోహన్, కె. విశ్వనాథ్, చక్రవర్తి, సిరివెన్నెల, సినారె మొదలైన వారందరినీ చూడటం కన్నులపండువుగా ఉన్నప్పటికీ, మన ప్రవాసాంధ్రులు వ్యయప్రయాసలను వెచ్చించి, చలనచిత్రాల మూలంగా కీర్తితో పాటు పుష్కలంగా నిల్వధనం కూడపెట్టిన సినీ నటులను-నటీమణులను పిలిపించడం కూడ అనవసరం. ఇండియాలో మధ్య తరగతి జీవితాలపై-రాజ్యాంగంపై సినీరంగపు ప్రభావం విపరీతంగా ఉంది. ఆ ప్రభావ ప్రలోభితులైన ప్రవాసాంధ్రులు తమ కష్టార్జితాన్ని దుర్వినియోగం చేయకుండా, తమ శక్తి సంపదలతో అనాథప్రజలనాదుకుని ప్రగతిలో ప్రయాణం చేయవలసినదిగా అభ్యర్థిస్తున్నాము.

అనిర్వచనీయమైన వేదశాస్త్ర జ్ఞానమమోఘం-వేదములను మతరూపంలో కాక, ఒక శాస్త్రపరంగా తెల్సుకుని సనాతన ధర్మ రహస్యములను గ్రహించి-సామాన్యులకర్థమయ్యేలా చక్కటి మీమాంసలు జరుపు వేదసభలు కూడ ప్రచారమవుతున్నవి. కాలిఫోర్నియాలో శ్రీ విశ్వనాథ అచ్యుతరాయలుగారి VESCO (Vedic Education & Scientific Conscious Organization) మరియు WAVES (World Association for Vedic Studies) - ముఖ్యమైనవి.

ఆగస్టు 13వ తేదీన హోమ్‌డెల్ పార్కులో తె.క.స వారు జరుపుతున్న వనభోజనమునకు మీరందరూ బంధుమిత్రులతో విచ్చేసి ఆటలలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నాము. ముఖ్యంగా యువతరం-పిల్లలున్నవారు-తప్పకరాగలరు. ...... జనని

Millenium Ugadi 2000 Accounts:

Date: April 4,2000, 4 PM - Venue: Oldbridge High School, Attendance: 575+, Dinner by Udupi Restaurant.

| Income: | | Expenses | |
|---|---|---|---|
| Door Collections: | $4,915 | School: | $1,265.38 |
| Soda Sales: | $ 92 | Udupi | $2,125.00 |
| New York Life | $ 100 | Audio | $ 480.00 |
| Sponsors | $2,250 | Orchestra | $ 600.00 |
| Souvenir Ads | $ 500 | Souvenir | $ 375.00 |
| | | Trophies/Awards | $ 765.00 |
| | | Flyers+Mailing | $ 450.00 |
| | | Dancers | $ 375.00 |
| | | Miscellaneous | $ 450.00 |
| **Totals** | **$7,857** | | **$6,885.38** |
| **Net income for TFAS** | | | **$ 971.62** |

TFAS thanks the following sponsors of Ugadi Program

| | |
|---|---|
| Logistic Solutions | $ 500 |
| Yesu Das Tadepalli | $ 300 |
| Ram Kolluri | $ 250 |
| Satyaveni Rao | $ 100 |
| Radha Kasinadhuni | $ 100 |
| Prasad Avatapalli | $ 100 |
| Rohini Kumar Vemula | $ 100 |
| Sarma Chitti | $ 100 |
| Raja Rao Bandaru | $ 100 |
| Santhosh Cheela | $ 100 |
| Ramakrishna Jonnada | $ 100 |
| Rammohan Rao Ballem | $ 100 |
| Shanthi Travels | $ 100 |
| Ravindranath Guthikonda | $ 100 |
| Yugandhar Vallabhaneni | $ 100 |

# తెలుగు జ్యోతి

**The Telugu Fine Arts Society, Inc.**
(A tax exempt and not for profit corporation)
10 Taylor Run, Holmdel, NJ 07733

తెలుగు కళా సమితి

***************************************
సంపుటి:16 జూన్-జూలై2000 సంచిక: 5
***************************************

**Editor:** Kidambi Raghunath, 1 Woodlake Drive, Piscataway, NJ 08854, P: (732) 463-0876, F: (732) 463-1221, email: kidambi1@aol.com

**Telugu Jyothi Committee:** Dr. Kidambi Raghunath, Dr. Murty P. Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr. Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumala, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K. V. Rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Dr. Satyam Upadrashta, Mr. Anantha Sudhakar Uppala,

**Board of Trustees
2000 & 2001**

**President**
*Dr. Janani Krishna*
10 Taylor Run
Holmdel, NJ 07733
(732) 957-0404
president@tfas.net

**Vice-President**
*Mr. Neppalli Prasada Rao*
(732) 251-8326
vicepresident@tfas.net

**Secretary**
*Mr. Patri Raghava*
9/14 Stratford Apts.
Oldbridge, NJ 08857
(732) 316-9380
secretary@tfas.net

**Treasurer**
*Mr. Thoga Viswam*
(732) 396-4860
treasurer@tfas.net
826 Inman Ave
Edison, NJ 08820

**Annual Events**
*Dr. Satyaveni Rao*
((973) 335-7671
annualevents@tfas.net

**Membership Services**
*Mr. Seethala Ramakrishna*
(609) 936-9195
membership@tfas.net

**Community Affairs**
*Mrs. Avatapalli Seetha*
(609) 275-2802
communityaffairs@tfas.net

**Youth Affairs**
*Mrs. Kasinadhuni Radha*
(973) 366-2177
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
*Mr. Chilumula Shanthikumar*
(732) 389-3008
info@tfas.net

**Advsior**
*Mr. Dama Venkaiah*
P: (718) 762-7173
F: (718) 886-7007
vdama@aol.com

## మామాట

కష్టాలుకానీ, సుఖాలుకానీ వరుసగా మూడుసార్లు సంభవిస్తాయుట. ఈసారి కూడా పత్రిక ఆలస్యమైంది.. ఇంకోసారి కూడా అవుతుందేమోనని అనుమానం. చూద్దాం.

జూలై నెలలో కొన్ని అశుభాలు అకస్మాత్తుగా జరిగాయి. విజయవాడ సంగీత కళాశాల మాజీ ప్రిన్సిపాల్, ప్రముఖ సంగీత కళాకారులు - వెంపటి చిన్నసత్యం గారి కూచిపూడి నృత్యనాటికలకు గాత్రకారులు - శ్రీ పెమ్మరాజు సూర్యారావుగారి సతీమణి శ్రీ మతి నిర్మలగారు ఇక్కడకు వచ్చిన రెండురోజుననే అకస్మాత్తుగా వచ్చిన గుండెపోటుతో మా యింట్లో మరణించారని తెలుపుటకు విచారిస్తున్నాం. అలాగే మన సంఘంలో మొదటినుండి యావజ్జీవసభ్యులు, హితోభిలాషులు డా. దశిక రాధాకృష్ణమూర్తిగారి - మాజీ న్యూయార్క్ తెలుగు సారస్వత సాంస్కృతిక సంఘ అధ్యక్షులు - సతీమణి శ్రీ మతి అన్నపూర్ణగారు హఠాత్తుగా అన్యూరిజమ్‌తో జూలై ఇరవై తారీఖున పరమపదించారని తెలుపుటకు కూడా విచారిస్తున్నాం. అలాగే మన తెలుగుజ్యోతిలో పూలఅల్లికలకని ప్రకటనలిస్తున్న శ్రీ మతి మాలిని చంద్రశేఖర్‌గారు లంగ్ కాన్సర్‌తో మరణించారని తెలుపుటకు కూడా విచారిస్తున్నాం. వీరి కుటుంబసభ్యులకు నా తరఫున, తెలగుజ్యోతి తె.క.స.ల తరఫున సంతాపం తెలుపుతున్నాం. ఇవన్నీ చూస్తూంటే జీవితం బుద్బుధప్రాయమనే నానుడి జ్ఞాపకం వస్తుంది. ఏ నిముషానికి ఏమి జరుగుతుందో మనకే తెలియదు. అందుకే జీవితం సాఫీగా జరుగుతున్నప్పుడు చేసిన ధర్మకార్యకలాపాలే కలకాలం నిలుస్తాయని, వాటివల్ల కలిగే తృప్తికి అంతం లేదని అంటారు..

తెలగు మహాసభలను విరివిగా నిర్వహిస్తున్నారు. జూలై లో అట్లాంటాలో జరిగిన ఆటాసభలు, ఆగష్టులో చికాగోలో రెండవ అమెరికా తెలుగు రచయితల సదస్సు, డల్లాస్‌లో సెప్టెంబరు ౨౦౦౦లో తానా రీజనల్ సభలు, డిసెంబరు లో విశాఖపట్టణంలో ప్రపంచ తెలుగు సమాఖ్య సభలు, ఫిబ్రవరి, ౨౦౦౧న బెంగళూరులో పొట్టిశ్రీ రాములు తెలుగు విశ్వవిద్యాలయం నిర్వహిస్తున్న నాల్గవ తెలుగు మహా సభలు, జూలై ౨౦౦౦ లో ఫిలడెల్ఫియాలో తానా సభలు, వీటన్నింటితో కళాకారులకు, రచయితలకు, రాజకీయవేత్తలకు హడావిడి,. ఆరాటం,. పెత్తనం, వీటన్నిటివల్ల కలిగే మానసోల్లాసం (మనస్తాపం!!!!!). అందరూ అన్నింటిలోనూ పాల్గొని ఆనందిస్తారని ఆశిద్దాం. తెలగువారు బలపడ్డం మంచిదేగా! అదే విధంగా తెలుగుభాష కూడా బలపడాలనేదే నా ఆశ.

ఇంతే మరి, మీ నేస్తం..... కి.ర.

### విషయసూచిక

| | | |
|---|---|---|
| 1. | From the President.......... | 3 |
| 2. | మామాట..... | 4 |
| 3. | తె.క.స. వార్తలు, విశేషాలు....... | 5 |
| 4. | రెండో చేగోడీ కంప్యూటర్ కథ.. వంగూరి చిట్టెన్‌రాజు... | 7 |
| 5. | తులసి తాంబూలం... సత్యం శంకరమంచి...... | 9 |
| 6. | ధర్మం - అధర్మం - సీరియల్... బేతనపల్లి బోస్...... | 10,11 |
| 7. | బ్రహ్మజ్ఞానం... కథ... ఈశ్వర వేణుగోపాల్.... | 13 |
| 8. | Potti Sreeramulut Telugu University Info. | 13 |
| 9. | మెఱపులు..... వేమూరి వేంకటరామనాథం...... | 14,15 |
| 10. | స్వాతంత్ర్యసిద్ధి...ఒక అభిప్రాయం..జి.వి.సుబ్రహ్మణ్యం | 17-19 |
| 11. | మోహనవంశి... గేయం... చల్లా సత్యవతి.... | 20 |
| 12. | ఇంద్రచాపమో..గేయం... సుప్రభ.... | 20 |
| 13 | ఎడబాటు....- గేయం... రాచకొండ నృసింహశర్మ... | 20 |
| 14. | విక్రమా! స్వాగంతం... శేషం సుప్రసన్నాచార్యులు | 21 |
| 15. | నాన్నల దినం...గేయం... దోర్నాదులు సుబ్బమ్మ... | 21 |
| 16. | రాళ్ళబండి అవధానం...నివేదిక... దూసి ధర్మారావు.... | 22,23 |
| 17. | ఎంకన్నా..... గేయం.... సాయిలక్ష్మి... | 25 |
| 18. | శక్తి.... కథ.... ఆరుపల్లి గోవిందరాజులు..... | 27 |
| 19. | మధుకైటభులు.... వ్యాసం.... గురజాడ సత్యకుమారి.. | 28 |
| 20. | అనంతర ప్రబంధకాలంలో స్త్రీ ..వ్యాసం.. ఇందిరాదేవి. | 29-31 |
| 21. | ఆంజనేయ మంగళాష్టకం..పద్యం గుళ్ళపల్లి లక్ష్మికమలమ్మ | 31 |
| 22. | Application Form...... | 32 |
| 23. | Matrimonials.... | 32 |
| 24. | ఎంతో అందంగా వుంది విజయు... కథ.. శ్రీచంద్ర.... | 33-35 |
| 25. | స్వాతి తిరునాళ్....ఒక పరిశీలన...ద్వారం వి.జె.లక్ష్మి... | 36-38 |
| 26. | అష్టలక్ష్మీగీతం... గీతం... చల్లా సత్యవతి........ | 38 |

ADVERTISEMENT DONATIONS:
Inside full page: $300, Half Page:$175, Quarter Page: $100 per year. For cover ads please calll the editor. Our year starts in January and we usually prorate the ads thru December.

The articles published and the views expressed are those of the authors only and not necessarily reflect the opinions of either the editors or The Telugu Fine Arts Society.

ముఖచిత్రం: కృష్ణాష్టమి సందర్భంగా... డా. ద్రోణంరాజు రామమోహనరావుగారి

We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V. Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish

తె.క.స. వార్తలు:

<u>మే 20, 2000</u>: తె.క.స. ట్రస్టీ శ్రీ రామకృష్ణ, శ్రీమతి రత్న సీతాల గార్ల వివాహ రజతోత్సవం బంధుమిత్రుల సమక్షంలో సరదాగా, కన్నుల పండువుగా జరిగినది. గత మూడు సంవత్సరాలుగా ఈ దంపతుల అవిరామ కృషికి, సహకారమునకు తె.క.స. ఎంతో ఋణపడియున్నది. స్నేహపాత్రులయిన వీరికి తె.క.స కార్యవర్గం హార్ధికాభినందనలనందజేస్తున్నది.

<u>మే 26, 2000</u>: తె.క.స సభ్యులు-మిత్రులు దాసరిపల్లి లక్ష్మీపతి, డా.లక్ష్మి గార్ల వివాహ రజతోత్సవం సత్యనారాయణ వ్రతం, మేరియాట్ డిన్నర్, బ్యాక్‌యార్డ్ బార్బిక్యూలతో మూడురోజులు ఘనంగా జరిగినది. సార్థకనామధేయులయిన యీ దంపతులకు శుభాకాంక్షలు.

<u>మే 28, 2000</u>: తె.క.స. సభ్యులు, శ్రేయోభిలాషులు శ్రీ మురుకుట్ల రాజగోపాల్, డా.సీత గార్ల వివాహ రజుతోత్సవం న్యూజెర్సీ వేంకటేశ్వరాలయ ప్రాంగణంలో- వేంకటేశ్వర కళ్యాణం,విందుభోజనం, గానకచేరీలతో బంధుమిత్రుల సమక్షంలో వైభవంగా జరిగినది. దంపతులకు శుభాకాంక్షలు.

<u>జూన్ 4, 2000</u>: రాజమండ్రి తెలుగు యూనివర్సిటీలో (డీన్-స్కూల్ ఆఫ్ లిటరేచర్) ప్రొఫెసర్ గా నున్న శ్రీ బేతవోలు రామబ్రహ్మంగారు భార్యాసమేతంగా నెలరోజులు అమెరికా పర్యటన చేశారు. అప్పాజోస్యుల సత్యనారాయణ గారింట "తెలుగు పద్యం-నాడు నేడు" అన్న శీర్షికపై ఉపన్యసించారు. జూన్ 16వతేదీన కాశీనాథుని ప్రసాద్‌గారింట దేవీభాగవతంపై ఇష్టాగోష్టి జూన్ 17వ తేదీన డా.చిట్టిమూర్తి గారింట రామాయణం పై మీమాంస జరిగినది. రామబ్రహ్మంగారు సంస్కృతాంధ్రములలో దిట్ట, మంచి వక్త.

<u>జూన్ 8, 2000</u>: తె.క.స. సభ్యులు శ్రీమతి గీత మరియు శ్రీ ఆంగర జయకుమార్ గార్ల నూతన గృహప్రవేశం. వారి పుత్రుడు శ్రీ వివేక్‌కి బ్రహ్మోపదేశం బంధుమిత్రుల మధ్య ఆడంబరంగా జరిగినది. వీరికి తె.క.స. శుభాకాంక్షలు.

<u>జూన్ 18, 2000</u>: భాషాశాస్త్రంలో ప్రపంచ ప్రముఖులలో పేరెన్నికగన్న ఆంధ్రుడు- డా.భద్రిరాజు కృష్ణమూర్తి గారు- గత సంవత్సరకాలంగా ప్రిన్స్‌టన్ యూనివర్సిటిలో భాషాశాస్త్రంపై ప్రత్యేక పరిశోధన జరిపిరి. ఆ సందర్భంగా పురప్రముఖుల సమక్షంలో సభ జరిపి తె.క.స. శ్రీ కృష్ణమూర్తి గారిని సత్కరించడమయినది. ఈ సభలో బేతవోలు రామబ్రహ్మం గారు కూడ పాల్గొన్నారు.

<u>జూన్ 24, 2000</u>: 12 సంవత్సరాల తరువాత తె.క.స. చేపట్టిన బాలసుబ్రహ్మణ్యం గారి లలిత సంగీత కార్యక్రమం క్రిక్కిరిసిన ప్రేక్షకులతో విజయవంతమయినది.

<u>జూన్ 28, 2000</u>: రాజ్యసభ సభ్యులు-ప్రఖ్యాత కవి- రాజాలక్ష్మీ అవార్డు, జ్ఞానపీఠ్ గ్రహీత అయిన డా.సి. నారాయణరెడ్డి గారు 'ఆటా' సభలకై అమెరికా వచ్చిన సందర్భంగా- తె.క.స. వారిని సత్కరించినది. అదేరోజున ప్రముఖ జర్నలిస్ట్ శ్రీ ఎ.ఎస్.రామన్ (రాజలక్ష్మీ అవార్డు గ్రహీత-99), 'పికాసో' ని ఏకాంతంగా కలిసి యిష్టాగోష్ఠి జరిపిన-ఒక్కగానొక్క భారతీయుడు అమెరికా పర్యటనలో ఉన్నందున తె.క.స. శ్రీ రామన్ గారిని కూడ పిలిచి గౌరవించడమయినది. డా.జనని గారింట జరిగిన ఈ సభలో ఇద్దరు వక్తలు తమ ప్రసంగాలతో ప్రేక్షకులను ముగ్ధులను గావించినారు.

<u>జూన్ 30, 2000</u>: ఆటా సభలకు అమెరికా విచ్చేసిన 'నాంది' ఫౌండేషన్ ప్రముఖులు, రెడ్డి లాబ్స్ అధినేత డా. అంజిరెడ్డి, సత్యం కంప్యూటర్ అధినేత శ్రీ రామలింగరాజుగారు, గ్లోబల్ ట్రస్టు బ్యాంక్ శ్రీ రమేష్ గెల్లి గారలను న్యూయార్కులో తానా, ఆటా సంఘములు విందుభోజనంతో గౌరవించారు.

<u>జూలై 1-3, 2000</u>: ఆనవాయితీ ప్రకారం అట్లాంటాలో ఆటా మహాసభలు మూడురోజులు వైభవముగా జరిగినవి. ప్రధానవక్తగా మాజీ ప్రధాని శ్రీ పి.వి.నరసింహారావు గారు రావడం ఒక విశేషం.

<u>జూలై 16, 2000</u>: ఆటా సభలకై విచ్చేసిన ప్రఖ్యాత సినీ రచయిత శ్రీ సిరివెన్నెల సీతారామశాస్త్రి గారిని, ఉస్మానియా యూనివర్సిటీ వైస్‌ఛాన్స్‌లర్ ప్రొ.డి.సి.రెడ్డి గారిని తె.క.స. బ్రిడ్జ్‌వాటర్ దేవాలయ ప్రాంగణంలో సభజరిపి, గౌరవించి సత్కరించడమైనది. ప్రొ.రెడ్డి గారు ఉస్మానియా యూనివర్సిటీ ప్రగతిబాటలో పురోగమించనున్నదని తెలిపారు.

<u>జూలై 23, 2000</u>: ఆటా సభలలో పాల్గొన్న శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ గారి గౌరవార్థం తె.క.స. సభ్యులు కాశీనాథుని ప్రసాద్ గారింట సభ జరిగినది. శర్మగారు 'రుద్రం' గురించి ప్రసంగించి ఎన్నో ధర్మసూక్ష్మములను తెలిపారు. సభ విందుభోజనంతో ముగిసింది.

<u>జూలై 23, 2000</u>: తె.క.స. సభ్యులు, శ్రేయోభిలాషులు శ్రీ గుత్తి వరప్రసాదరావు, శ్రీమతి పార్వతి గార్ల కుమారుడు చి. శ్రీనివాసప్రసాద్ హైస్కూలు గ్రాడ్యుయేషన్‌తో బాటు మనోవిల్‌లోని వేంకటేశ్వరాలయములో దాదాపు 400 మంది బంధుమిత్రుల సమక్షంలో కూచిపూడి నృత్యాన్ని ప్రదర్శించాడు. పట్టుదలగా పద్మభూషణ్ వెంపటి చిన్న సత్యం, ఆయన శిష్యురాళ్ళు నాట్యవిశారద బాలా కొండలరావు, కమల రెడ్డి రాజుపేట్ వద్ద నాట్యాభ్యాసం చేసి అద్భుతంగా, అద్వితీయంగా ప్రదర్శించిన చి. వాసుకు, నట్టువాంగం నిర్వహించిన నర్తకి, చి. వాసు సోదరి బిందు గుత్తిలకు తె.క.స. అభినందనలను తెలుపుతున్నది.

<u>జూలై 29, 2000</u>: WAVS సభలకై సతీమణితో న్యూజెర్సీ విచ్చేసిన శ్రీ విశ్వనాథ అచ్యుతరాయల వారి గౌరవార్థం-శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి దంపతులకు వీడ్కోలుగా తె.క.స. సభ్యులు-అప్పాజోస్యుల సత్యనారాయణ గారింట సభ-విందుభోజనం జరిగినవి.

<u>జూలై 29, 2000</u>: న్యూయార్కులో తె.క.స. సభ్యులు- పోలేపల్లి ద్వారకనాథ్, శ్రీమతి శ్రీదేవి గార్ల పుత్రిక లావణ్య భరతనాట్య రంగప్రవేశం జరిగినది. బంధుమిత్రుల సమక్షంలో చక్కటి నాట్యప్రదర్శన ఇచ్చి,అభినందనలందుకొన్నిన చిరంజీవికి తె.క.స. శుభాశీస్సులు..

<u>జూలై 30, 2000</u>: న్యూయార్కు గణపతి దేవాలయం ఆడిటోరియంలో బ్రహ్మశ్రీ మాడుగుల నాగఫణిశర్మగారి అష్టావధానం అపూర్వంగా జరిగినది.

**SAVE THE DATE:** *TFAS celebrates Deepavali Festival on either Saturday, Nov 4, 2000 or Sunday, Nov. 5, 2000 at noon in central Jersey Location.*

తిల్లానా

*మిలినియం సంవత్సరంలో తె.క.స. చేబడుతున్న మరో ప్రయోగం తిల్లానా. త్రైరాష్ట్రములలోని నాట్యాభిమానమున్న తెలుగుపిల్లలందరికీ సదవకాశం కల్పించవలెనను అభిప్రాయంతో, బృంద నృత్యం పోటీలు జరుపవలెనని ఆలోచిస్తున్నాము. వేషధారణకు విలువనిచ్చి - బృందనృత్యములను రెండు రకములుగా విభజించి - జానపదం మరియు చలనచిత్ర నత్యములు, శాస్త్రీయ మరియు లలిత నృత్యముల పోటీలు అక్టోబరులో జరుపనున్నాము. ఉత్సాహమున్న పిల్లలు తె.క.స. ను సంప్రదించండి..*

# SRINIVAS S. VASIREDDI, M.D.

*Diplomate American Board of Internal Medicine and Gastroenterology*

**606 Roosevelt Avenue**
**Carteret, New Jersey 07008**

**2080 Route 35**
**Holmdel, New Jersey, 07733**

**Tel: (732) – 796 -0025**
**Fax: (732) – 796- 0024**
**Web:** www.Mydoctor.com/Vasireddi

***ADMITTING and CONSULTATIVE Privileges at***

- ***JFK, Bayshore, Raritan Bay Medical Center ( Perth Amboy and Old Bridge), Rahway and Robert –Wood-Johnson University Hospitals.***

---

**LAW OFFICES OF**

# JAYSHREE J. PATEL

Immigration Matters, Immigrant & Non-Immigrant Visas,
Permanent Residence Green Card,
H1 B, F-1, L-1, Labor Certificate, O&P, J-1 Visas

**Real Estate, Closings- Residential & Commercial**

*Our clients inlcude Business Houses, Individuals, Software Companies & Educational Institutions.*

**WE GUARANTEE YOU BEST RATES, PROMPT & EFFICIENT SERVICE**

Call: (732) 404-4051, Fax: (732) 404-4054,
Email: Jayshree10@yahoo.com

1430 Oak Tree Road, Iselin, NJ 08830

# రెండో చేగోడి కంప్యూటర్ ప్రోగ్రామర్ కథ

వంగూరి చిట్టెన్‌రాజు, Houston, TX

ఇది జరిగి సుమారు ముప్పయి సంవత్సరాలయింది. అంటే 1969 ప్రాంతాలలో అన్నమాట. నాకు తెలిసి ఆంధ్రదేశంలో ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబీకులు ఇంట్లో మానేసి, హాస్పిటల్‌లో పిల్లల్ని కనడం మొదలుపెట్టిన రోజులవి. ఆ రోజు హాస్పిటలు పురిటివార్డులో చంటిపిల్లలందరూ ఉంగా, ఉంగా అనీ, క్యార్ క్యార్‌మని శుద్ధ తెలుగులో ఏడుస్తున్నారు. ఒక చంటివెధవ మటుకు అమ్మే, అమ్మే అనీ, కంపూ, కంపూ అని సరికొత్తరాగంలో తాళం తప్పుతూ, రోదిస్తున్నాడు. ఆ చంటివాడు ఆ విధంగా అందరి దృష్టినీ ఆకర్షించి పుట్టగానే పరిమళించాడు. చంటాడికి, అంటే శివరాంకి హాస్పిటల్ వాతావరణం ఏదోరకమైన వాసన వేస్తున్నదనీ అందుకే కంపూ అని ఏడుస్తున్నాడనీ అందరూ అనుకొని, వాడి తెలివితేటలకి అందరూ ఆశ్చర్యపోయారు. ఆ సంతోషంలో పైన ఆకాశంలో ఆకాశవాణి ఏదో ఘోషిస్తోంది... అది ఎవరూ వినిపించుకోలేదు.

బారసాలనాటికల్లా పురోహితుడు అమ్మురాజుగారు శివరాం జాతకంవేసి పట్టుకొచ్చారు. ఈ కుర్రాడి ముప్పయ్యోఏడు దాటగానే, అంటే 21వ శతాబ్దం ప్రారంభం అవగానే, ప్రారబ్ధం చుట్టుకునే అవకాశం ఉందనీ వైటువాళ్ళు అంటే దొరలమూలాన ఆ కష్టం మొదలవుతుందనీ ఖచ్చితం చెప్పినా, అది వచ్చినపుడే చూసుకుందాంలే అని ఎవరూ పట్టించుకోలేదు. పైన ఆకాశవాణి ఏదో ఘోషిస్తోంటే ఎవరూ వినిపించుకోలేదు.

అందరిలాగానే శివరాం దుంపలబడిలో అ,ఆ లు నేర్చుకుని, ఎర్రకాన్వెంటులో (అంటే పిల్లల యూనిఫారం ఎర్రరంగు. దానికి పోటీగా బ్లూ కాన్వెంట్ ఉందిలెండి) చేరి హైస్కూలుదాకా చదివి, ఆంధ్రాలో ఎక్కడా సీటురాక కన్నడదేశంలో డొనేషన్ కాలేజీలో కంప్యూటర్ సైన్సెస్‌లో డిగ్రీ సంపాదించాడు. ఆ రోజుల్లోనే అసలు అమెరికావాళ్ళకంటే ఎక్కువ అమెరికావాడిలాగ ఉండేవాడు. దైవవశాత్తు ఆంధ్రాలో పుట్టానుగాని అసలు నా స్వస్థలం వాషింగ్టన్ అనీ వాకలపూడికాదని తనకొక గాఢనమ్మకం. ఆ దారుణానికి కారకుడైన వాకలపూడి స్కూలులో తెలుగుమాష్టారు అయిన కన్నతండ్రిని చులకనగా చూసినరోజులు కూడా ఉన్నాయి.

డిగ్రీ పూర్తవుతుండగానే అమెరికా వెళ్ళే మంత్రతంత్రాలన్నీ అర్జంటుగా నేర్చేసుకుని క్రిస్‌మర్తీగారి చేగోడీ కంప్యూటర్ కంపెనీలో అవసరమైన అరడజను కోర్సులు నేర్చుకుని ఆంధ్రమాతా ఇదే నీకు నా ఆఖరి నమస్కారం అని ఏర్ ఇండియా వారి విమానంలో డల్లస్ చేరుకున్నాడు అయిదేళ్ళక్రితం. 1994లో తన పాతికోయేట క్రిస్‌మర్తీగారు అంటే అసలుపేరు కృష్ణమూర్తి కలిశారు. ఆయన అమెరికా వచ్చేసరికి శివరాం అసలు పుట్టలేదు. ఆయన మంచివాడు, మంచి వక్తగాను, మంచి వ్యాపారస్థుడిగాను పేరు తెచ్చుకొన్నాడు. చదువుకు తగ్గ మంచి ఇంజనీరింగ్ ఉద్యోగంచేసి ఇక విరమణ అయిపోదామనుకునేసరికి ఉద్యోగం నుంచి తీసేసారు. వెంటనే అందరిలాగానే కంప్యూటర్ బానిస ఉద్యోగం మొదలుపెట్టాడు. అందరిలోకి పెద్దబానిస తనే మరి ... శివరాం, అతనితోబాటు ఇతర హెచ్1 ఉద్యోగస్థులు తనని అలానే చూశారు మరి.

అరుసంవత్సరాలక్రితం అంటే శివరాం అమెరికా వచ్చినప్పుడు కంప్యూటర్ ప్రోగ్రామర్స్‌దే రాజ్యం. వాళ్ళు పట్టుకున్నది బంగారం. ఏ అమెరికా కంపెనీవాళ్ళు హైదరాబాదు వచ్చి బతిమిలాడగా, అందరితోటి బేరం ఆడి..... అరవైవేల డాలర్ల జీతంమీద చేగోడీ కంపెనీ ద్వారా అమెరికా వచ్చాడు శివరాం. వచ్చిన పదిరోజులలోనే ప్రాజెక్ట్ రావడం, చేగోడీ ఖర్చుమీద అమెరికా హంగులన్నీ, అంటే అపార్ట్‌మెంట్, కారూ, క్రెడిట్ కార్డులు, లాప్‌టాప్ కంప్యూటర్లు, సెల్‌ఫోన్లు అన్నీ అరేంజ్ అయిపోయాయి. మరీ బావుండదని ఊర్కున్నాడు కానీ....లేపోతే చేగోడీవారే ఆంధ్రా అమ్మాయిని చూపించి వారిఖర్చుల మీదే పెళ్ళిచేయాలనికూడా షరతు పెడదామనుకున్నాడు.

అప్పుడు కూడా ఆకాశవాణి ఏదో తనపనిగా ఘోషిస్తూనేఉంది. కానీ శివరాం పట్టించుకునేస్థితిలో లేడు. మరి మేఘాలమీద ప్రయాణం. శివరాం వచ్చిన యేడాదిలోగా నల్లనిజుట్టు క్రిస్‌మర్తీ తలమీద వెంట్రుకలు లేకుండా అయిపోయాడు. నెలకొకసారి జీతం పెంచకపోతేమరో కంపెనీకి మారుతానని బెదరించడం, ఇంతఖర్చుమీద తీసుకవచ్చిన ఈ కంప్యూటర్ ప్రోగ్రామర్ మరో చోటికిపోతే ఆ నష్టం భరించడం ఎలాగరా భగవంతుడా అని జుట్టుపీక్కోవడంతో పాపం ఖర్వాటుడయ్యాడు మిగతా ఓనర్లలాగానే. వ్యాపారకీలకాలంటేనూ, అంచెలంచెల మోక్షమంటే ఇదేమరి అనేవారు.

అది ఫిబ్రవరి 29, 2000. ఆ రోజుకూడా షికాగోలో బయలుదేరిన విమానం హైదరాబాదులో ఆగింది. ఎంతసేపైనా ప్రయాణీకులు ఎవరూ క్రిందకు దిగడంలేదు. వాళ్ళని రిసీవ్ చేసుకోవడానికి ఎప్పుడూ తండోపతండాలుగా వచ్చే బంధువులు, మిత్రులు ఎక్కువమంది లేరు.

అమెరికాలో బయలుదేరిన దగ్గరనుంచి దించిన తల ఎత్తలేదు శివరాం. ఆ విమానంలో ఉన్నవాళ్ళు ఇంచుమించి అందరూ హీరో హీరోయిన్లిద్దరూ ఆఖరిసీనులో చచ్చిపోయిన వీర్రటాజెడీ సినిమానుంచి అప్పుడే బయటకువచ్చిన వాళ్ళలా ఉన్నారు. అందులో శాస్త్రి కోబాల్, రాజు విజ్వల్ బేసి క్కూ, రెడ్డి కోబాల్, చౌదరి మెయిన్ ఫ్రేమ్ ఇలా తలొక్కరు తలో కంప్యూటర్ విద్యల్లో ప్రవీణులు. అందరూ కామన్‌గా పనిచేసిన వైటూకే రోగం, ఆ యియర్ 2000 బగ్ బర్న్ట్ అయిపోయింది. రోగం మహర్దశలోనున్నప్పుడు కాలరెత్తుకుని షరతులు విధించి బట్ట (ఆకాశహర్మ్యాలు) కట్టిన కంప్యూటర్ దురంధరులు, కళాకారులు.

హఠాత్తుగా శివరాం తలెత్తాడు. ఓరి దాని దుంపతెగ అనుకున్నాడు. అమ్మురాజుగారు చెప్పిన తెల్లవాళ్ళమూలాన కలిగేకష్టం అంటే వైటుకే అనీ, వైటు అనగా తెల్లవాళ్ళనీ, కే అనగా కష్టం అనీ అమ్మురాజుగారి అన్వయం అని అప్పుడు అర్థం అయింది. స్వస్థలం వాకలపూడికీ తనకు ఉన్న సంబంధం తెగనిదని, వైటుకేకీ తనకీ ఉన్న సంబంధం పుటుక్కున తెగినదనీ అర్థం అయింది. విమానం దిగ్గానే పైనించి ఘోష వినవస్తూంటే అదేంటా అని ఈసారి శ్రద్ధగావిన్నాడు. ‘‘నాయనా, శివరాం! నువ్వు పుట్టగానే అమ్మా అంటే అమెరికా అంటున్నావనీ, కంపూ అంటే కంప్యూటర్ అంటున్నావనీ నాకెప్పుడో తెలుసు. అమెరికా - అరవైవేల డాలర్ల జీతం చూసి అందలం ఎక్కితే అపహాస్యం పాలవుతావు సుమా! అని ఎంత ఘోషించినా వినిపించుకోలేదు. ఇప్పటికైనా కొంపమునిగిందిలేదు. జననీ జన్మభూమిశ్చ స్వర్గాదపీగరీయసి అన్నట్లు తెచ్చిన డబ్బును జాగ్రత్తగా అనుభవించు’ అంటూ ఆకాశవాణి గబగబా పరుగెత్తింది, పాపం అమెరికాలోని క్రిస్‌మర్తీ బట్టతలని కూడా కాస్త నిమురిద్దామనే ప్రయాసతో.........

•••

With Best Compliments from THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE.
EDISON, NJ 08820
Phone: (732) 396-4860 Fax: (732) 396-9569
E-mail Address: Tviswam@aol.com

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
  Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
  Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# అమరావతి కథలు

## సత్యం శంకరమంచి




వర్షం విడవకుండా కురుస్తోంది.

ఆకాశంలోని మేఘాలన్నీ అమరావతిని చుట్టుముట్టాయి. జోరున, భోరున కురుస్తున్న ఆ వర్షంలో మూడో ప్రాకారం మంటపంలోంచి వామనాచార్లు తదేకంగా పెద్ద బజారు వైపు చూస్తున్నాడు. కళ్ళు విచ్చుకు గాలిస్తున్నాడు మనిషి కోసం. పెద్ద బజారంతా జలమయంగా వుంది తప్ప జన సంచారం లేదు.

అప్పుడే పదకొండు గంటలు దాటింది. ఇంతవరకూ ఒక్క యాత్రికుడు రాలేదు. ఎవరో యాత్రికుడు రావాలి. అతగాడు అర్చన చేయించుకోవాలి. తనకో రూపాయి ఇవ్వాలి. ఆ రూపాయితో బియ్యం తెచ్చి వండితేనే స్వామికి నివేదనా, వామనయ్య దంపతులకు భోజనమున్నూ. వామనాచార్లు భార్య తాయారమ్మ కిందటి రాత్రే ఇన్ని అటుకులు, బెల్లం ఉడికించి విస్తట్లో వడ్డించి "ఈ పూటతో అటుకు లయిపోయాయి" అంది. బియ్యం నిండుకున్నాయి సరేసరి రేపటికి అటుకులు కూడా లేవని అర్థమయింది వామనాచార్లుకి.

అందుకే ఉదయం నుంచి యాత్రికుల కోసం ఎదురు చూస్తున్నాడు. వర్షం తగ్గేట్టు లేదు. "ఇంత తుపానులో భక్తులెవరొస్తారు?" వామనాచార్లు ఆశగా పెద్ద బజారు వంకే చూస్తున్నాడు. దూరంగా రెండు గొడుగులు-ఆచార్లు కళ్ళల్లో ఆశ, "కూర లేకపోతే ఫర్వా లేదు, పచ్చడేసుకు తినొచ్చు!" గొడుగులు స్పష్టంగా కన్పిస్తున్నాయి. "అమ్మ! ఒకళ్ళు కాదు ఇద్దరు! రెండు రూపాయిలు దొరికితే ఇవాల్టికే కాదు. రేపటి గురించిన చింత కూడా వుండదు" గొడుగులు ఇంకా ముందుకొచ్చి చటుక్కున ఇళ్ళల్లోకి దూరిపోయాయి. వాళ్ళు యాత్రికులు కాదు. వామనాచార్లు కుంగిపోయి చతికిలపడ్డాడు.

పన్నెండు దాటుతోంది. వామనాచార్లుకి ఆశ సన్నగిల్లుతోంది. నీరసం వస్తోంది. "వేణుగోపాలా! నీకు ఇంత వర్షంలో గన్నేరు పూలు తీసుకొచ్చి పూజ చేశానే! మందార మాల అల్లి మెళ్ళో వేశానే! దానికి ఫలం నాకు నస్తా?" అనుకున్నాడు. అంతలో పెద్దబజారు చివర్న ఒక గొడుగు. వామనాచార్లు కళ్ళు ఆశగా చూశాయి. గొడుగు మరీ దగ్గరకొస్తోంది. చేతిలో సంచి. తప్పకుండా యాత్రికుడే! గొడుగు గాలిగోపురం దగ్గరకొచ్చింది. అంత వర్షాన్ని లెక్క చెయ్యకుండా వామనాచార్లు మెట్లు దిగి రయ్యిన పరుగెత్తుకొచ్చాడు. ఆ యాత్రికుడు కొబ్బరికాయలు కొంటుంటే "అయ్యవారి గుళ్ళో ఒకటి, అమ్మవారి గుళ్ళో ఒకటి, క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామికూ్కడా ఇంకో కొబ్బరికాయ తీసుకోండయ్యా" అన్నాడు.

ఆ యాత్రికుడు రెండు కొబ్బరికాయలు, పళ్ళూ తీసుకొని ముందుకు నడుస్తుంటే అతని వెనకాలే "క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి పై ప్రాకారంలో నండయ్యా" అంటున్నాడు వామనయ్య. ఆ యాత్రికుడు ప్రదక్షిణం చేస్తుంటే వెంట వెంటనే అంటిపెట్టుకు తిరుగుతూ క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామి గుడి ఇదేనండయ్యా" అన్నాడు. "పెద్ద గుళ్ళోకి వెళ్ళి రానివ్వండి" అని ఆ యాత్రికుడు అమరేశ్వరుడి దగ్గరకి వెళ్ళినా వామనయ్య అతన్ని వదల్లేదు. అయ్యవారి గుళ్ళో పూజయ్యే దాకా పక్కనే వున్నాడు.

రెండు కొబ్బరికాయలు అక్కడే కొట్టేశాడు అయ్యవారి గుళ్ళో అర్చకుడు. మిగిలిన రెండు పళ్ళూ అమ్మవారి గుళ్ళో ఇచ్చాడు యాత్రికుడు. నివేదనకు లేకపోతే లేకపోయింది. "క్షేత్రపాలకుడు వేణుగోపాల స్వామికి కొంచెం కర్పూరం వుంచండయ్యా" అని వామనయ్య వేడుకోగా కొంచెం కర్పూరం మిగిల్చాడు యాత్రికుడు. అక్కడ పూజ కాగానే "క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి గుడి ఇటు రండయ్యా" అని దోవ చూపిస్తూ వేణుగోపాల స్వామి గుళ్ళోకి తీసుకొచ్చాడు యాత్రికుణ్ణి.

'అర్చన చేస్తా'నన్నాడు వామనయ్య.

'వొద్ద'న్నాడు యాత్రికుడు.

'పోనీ మంత్రపుష్పం' అన్నాడు వామనయ్య.

అయినా సరే గోత్ర నామాలతో అర్చన చేసి మహాభక్తితో హారతిచ్చాడు వామనయ్య. ఆ యాత్రికుడు సంతోషించి అర్థరూపాయి పాదుకల పళ్ళెంలో వేశాడు. "పోన్లే! ఒక పూట ముద్ద పెట్టాడు స్వామి" అని తృప్తిపడుతున్న వామనయ్యకి పెద్ద గుళ్ళో గంట మోగటం విన్పించింది. ఇంకో యాత్రికుడేమోనని ఆశ పడ్డాడు వామనయ్య. ఇంతలో "నానయ్యేది వరదయ్యేది దేవుణ్ణే చూడకుండా భోంచెయ్యనుగా!" అన్న చిల్లర కొట్టు సుబ్బయ్య గొంతు విన్పించింది.

వేణుగోపాలస్వామి గుళ్ళో కొస్తూనే "స్వామీ" అని గంట మోగించి చేతులు జోడించి నిలబడ్డాడు సుబ్బయ్య. వామనయ్య పాదుకల పళ్ళెం తీసుకొచ్చి పాదుకలు సుబ్బయ్య తల మీద పెట్టడంతో పళ్ళెంలో అర్థ రూపాయి తళుక్కున మెరిసింది. తులసి దళం కోసం చేయి జాపవలసిన సుబ్బయ్య చటుక్కున ఆ అర్థరూపాయి లాక్కుని బొడ్లో దోపుకుని బాకీలో జమేసుకుంటానని వెనక్కి చూడకుండా వెళ్ళిపోయాడు. వామనయ్య వూరందరిలాగే ఉప్పు, పప్పు సుబ్బయ్య దగ్గర అప్పు తెచ్చుకుంటాడు.

వామనయ్య తెల్లబోయాడు. దిమ్మరపోయి తూలి పడబోయి ద్వారపాలకుడి పక్కనే చతికిలపడ్డాడు. కొంత సేపటికి పెద్ద గుళ్ళో నైవేద్యాలు జరుగుతున్న గంటలు విన్పిస్తే అందులో ఓ అర్చకుణ్ణి పిల్చి "ఇవాళ మా ఇంట్లో ఇబ్బందయింది. వేణుగోపాలస్వామి గుళ్ళో కూడా నివేదన పెట్టమ"ని అడిగాడు. అతగాడు నివేదన పూర్తిచేసి వెళ్ళినా వామనయ్య అక్కణ్ణించి కదల్లేదు.

కొంతసేపటికి ఆగని ఆ వర్షంలోనే తడుస్తూ, నీరసంగా ఇంటికొచ్చాడు. తాయారమ్మ తులసి పూజ చేసుకుని ఇంట్లో కొస్తోంది. భర్త చేతిలోనూ ఏమీ లేదు, చెంగునా ఏమీ లేదు. పీట వాల్చుక్కూర్చోవలసి నాయన మంచం వాల్చుకోవటంతో అర్థమయిందామెకు. వామనయ్య దగ్గరకొచ్చి తీర్థం ఇచ్చి నాలుగు తులసి దళాలు వామనయ్య చేతిలో పెట్టింది. చెవుల్లో పెట్టుకోవలసిన తులసి దళాలు వామనయ్య నోట్లో వేసుకుని నమలటం మొదలెట్టాడు. ఎదురుగా స్తంభాని కానుక్కూర్చుని తాయారమ్మ కూడా తులసిదళాలు నములుతోంది. వాళ్ళు దళాలు ఎలా నములుతున్నారంటే సుష్టుగా పిండి వంటలతో భోంచేసి తృప్తిగా తాంబూలం నమిలినట్టు నములుతున్నారు.

అలా నములుతూ ఒకళ్ళని చూసి ఒకళ్ళు నవ్వుకున్నారు. వామనయ్య 'గోపాలా' అంటే, తాయారమ్మ 'వేణుగోపాలా' అంది. తులసి దళాలు నమలగా నమలగా వాళ్ళ నోళ్ళు పండాయి.



# ధర్మం - అధర్మం - 10

- బోస్ బేతపల్లి, Fairlawn, NJ

(గత మూడుసంచికల నుండి ఈ బృహత్కథ కొన్ని అనివార్యకారణాలవల్ల ప్రచురింపబడలేదు. పాఠకుల సహాయార్థం జరిగిన కథను టూకీగా ప్రచురిస్తున్నాము. జరిగిన కథ : ఏమీలేదు. శతకోటిలింగాల్లో రీటా ఒక బోడిలింగం. ఎందరో విదేశాలకు వెళ్తూనే వున్నారు. అలాగే నాయకురాలు రీటా సాలూరు నుండి సౌత్ బ్రాంక్స్, న్యూయార్క్ కు వలసవచ్చింది. కుమారి రీటా శామ్యూల్ని పెళ్ళిచేసుకోవడం వల్ల శ్రీమతిగా మారింది. రాజుకి రాజ్యం వుంటే చాలు. లోభికి సంపదవుంటే చాలు. రీటాకు ప్రకృతి వుంటే చాలు. దూరపుకొండలు దూరానికి ఎంత నున్నగా వుంటాయో, దగ్గరగా వెళ్ళినా అంతే నున్నగా వుండాలని కోరుకునేది. అమెరికా అందచందాలతో బాటు, సుఖసంపదలు కూడా వుంటే బావుణ్ణు అనుకొనేది.

శామ్యూల్ - రీటా భర్త. కష్టేఫలే అని నమ్మేవాడు. కష్టపడుతున్నవాడు. ఆకాశం ఎత్తు మాటలకంటే చిన్నమెత్తు చేతలు మిన్న అనుకునేవాడు. మనసులో మాటలుగా చెప్పుకోలేని గొప్పవ్యక్తి.

రాబర్టు - శామ్యూల్ స్నేహితుడు. రాత్రిపూట పనిచేసేవాడు. పగటిపూట రీటాకు కంపెనీ. మాటలపుట్ట. అనుభవమే జీవితం. జీవితమే అనుభవం అని నమ్మేవాడు. ఆచరించేవాడు. పెళ్ళిప్రయత్నంలో వున్నాడు. జోస్యం చెప్పించుకుని సలహాకోసం రీటాదగ్గరకు వస్తాడు. చీవాట్లు పొంది వెళ్తాడు. ............ఇక చదవండి.)

ఆదివారం. అంతా రొటీనే. అపార్ట్‌మెంట్ వాక్యూమ్ చేసేదానికి కన్వర్టబుల్ బెడ్‌ని మడచి సోఫాచేశాడు శామ్యూల్. సోఫాను ముందు క్లీన్‌చేసి, గోడకు దగ్గరగావున్న సోఫాను ముందుకు లాగాడు మిషను పట్టేదానికి వీలుగా. సోఫా వెనుక వెక్కిరించినట్లుగా సిగరెట్ ఆష్ వుంది. అక్కడకు ఎలా వచ్చింది? గత వారం రాబర్టు వచ్చివెళ్ళాడు. అప్పుడు కూడా సిగరెట్ ఆష్ పడింది అక్కడ. ఇది రెండవసారి. రాబర్టు వచ్చాడని అనుకోవడానికిలేదు. ఇన్ని సంవత్సరాలుగా పిలిస్తే తప్ప ఏనాడూ రాలేదు తనకు తానుగా. మరి, రీటాకు కుతూహలం కల్గిందా? ఆడవాళ్ళకు కుతూహలం జాస్తి. ఆలోచనలో పడ్డాడు.

లక్ష్మణుడితో సంబంధం పెట్టుకొంటే ఎలా వుంటుందో అని శూర్పణఖకు కుతూహలం. లక్షణరేఖ దాటితే ఏమవుతుందో చూడాలనుకోవడం సీత కుతూహలం. కూడదు అన్న పండు తింటే ఏమవుతుందో చూడాలనుకోవడం ఈవ్ కుతూహలం. వర్జిన్ మేరీది ఒక కుతూహలం. కుంతీదేవిది మరో కుతూహలం. ప్రెసిడెంట్‌తో సంబంధానికి మోనికా కుతూహలం. రాచరికపు జీవితం నుండి బయటపడితే ఎలావుంటుందో నని ప్రిన్సెస్ డయానా కుతూహలం. కుతూహలం మనిషి గుణంలోనే వుంది. వద్దు అంటే రీటా స్నోలో తిరిగివచ్చింది. అలాగే కుతూహలం చంపుకోలేక సిగరెట్ కాల్చిందా? ఏమో మరి.

మాటలు విత్తనాలవంటివి. విత్తనాలు ఎంతకాలం అయినా నిద్రాణంగా వుండి అనుకూల పరిస్థితిలో మొలకెత్తినట్లు - రాబర్టు వచ్చినప్పుడల్లా సిగరెట్టు కాల్చడం, కవిత్వం చెప్పడం, రీటా శ్రద్ధగా వినడం జ్ఞాపకం వచ్చింది. ఆ తరువాతనుండే బిల్ బోర్డ్ ప్రకటనలను పరిశీలనగా చూడడం గుర్తుకు వచ్చింది. ఇట్ ఈజ్ ఎ విమెన్ థింగ్ అని చిలిపిగా కవ్విస్తున్నట్లు చూస్తున్న నీలికళ్ళ సుందరి, సిగరెట్టును చేతితో సుతారంగా పట్టుకొని అవ్యక్త అనందం పొందుతున్న మరో సుందరి - ఒక అబ్బాయి, ఇద్దరు అమ్మాయిలు ప్రపంచంలో వున్న ఆనందం అంతా వాళ్ళసొంతం అనేలా వుండే పార్లమెంట్ సిగరెట్టు ప్రకటన. ఇక ఆలోచించలేకపోయాడు శామ్యూల్. ఒక క్షణం తదేకంగా ఏష్ వైపు చూసి వెంటనే వాక్యూమ్ చేసేశాడు, నిజం నిలకడ మీద తెలుస్తుందిలే అనుకొని. పనులు ముగించుకొని చర్చ్‌కి వెళ్ళివచ్చారు.

*********

ఏప్రిల్ నెలాఖరు కావొస్తుంది. రీటా మెల్లగా నడుస్తూ - తను వచ్చిన ఫిబ్రవరికి ఏప్రిల్‌కి ఎంత తేడా! ప్రకృతి ఎంత వింత? అప్పుడే సాయంత్రం ఏడున్నర వరకూ చీకటి పడడంలేదు భలే అనుకుంది. ఇంతకుముందు చూసిన చెర్రీబ్లాజమ్ వడలి రాలిపోతున్న రేకులు జన్మనిచ్చిన తల్లిని పూలతో పూజిస్తున్నట్లు నేలంతా పేరుకొని వున్నాయి. చిన్నచిన్న ఆకులు సంతరించుకోవడం బాగానే తెలుస్తుంది. కొన్ని చెట్లు ఇంకా నిద్రలేచినట్లుగా లేవు. మొత్తం రెండు మిలియన్ల చెట్లు వున్నాయట న్యూయార్కులో అని చెప్పాడు రాబర్టు - మనం చూసే మొక్కల్ని మూడురకాలుగా విభజించారు, 1. ఆకుల అందం, 2. పూలకోసం, 3. ఫలాలకోసం. అంతా మనుషుల్లాగానే కొందరి ఒడ్డు పొడుగు బాగుంటే, కొందరి కళ్ళు ముక్కు బాగుంటాయి. మరికొందరి నోరు, మరికొందరి రంగు బాగుంటుంది. మనుష్యుల్లో రకాలు తెలుసుకోవాలంటే అమెరికా సెన్సెస్ ఫారం చూడాలి. చెట్లవలన వీధులకు అందం, నేచురల్ ఎయిర్ కండిషనింగు. శబ్దాన్ని హరిస్తాయి. లాండ్‌స్కేప్ చేయించిన యిళ్ళకు మంచిధర వస్తుంది.

అరచేతిలో మూడు వేళ్ళను నామంలాగా చేసి ఇలావున్న ఆకుగల చెట్టుపేరు పేపర్‌బార్క్ మేపుల్. దీని బెరడు పైపొర పేపరులాగానే ఊడివస్తుంది. ఫాల్‌లో దీని ఆకులు ఆరంజ్ ఎల్లోగా మారుతుంది.

అరచేతి ఐదువేళ్ళల్లా వుండే ఆకుగల చెట్టుపేరు ఓక్. చక్కని చిక్కని షేడ్ కావలసినవారు షుగర్ మేపుల్ నాటుతారు. దీని ఆకులు అరచేతి ఐదువేళ్ళకు అటు ఒకటి ఇటు ఒకటి అతికించి ఏడు వేళ్ల చేతిలా వుంటాయి. ఫాల్ లో అందమైన ముదురు ఎఱుపు రంగులు చూసేదానికి ఎంతో బాగుంటుంది.

బట్టలమీద ప్రింట్ చేసే ఆకులు, పూలను పరిశీలంగా చూస్తే అవి ఏ దేశం బట్టలో చెప్పవచ్చు.

ఫ్లవరింగ్ డాగ్ ఉడ్ వైట్, పింకు రంగుల్లో వున్న చెయ్యంత నాలుగు రేకుల పువ్వులు, ప్రతి రేకు అంచుమీద, మధ్యలో గాయం తగిలి మానినట్లుగా నల్లనిమచ్చ.

క్రాబ్ ఆపిల్ దారంతో చిన్న చిన్న పింక్ రంగు పువ్వుల్ని దండలుగా చేసి కొమ్మ కొమ్మకు చుట్టేసినట్లు వుండి బెరడు కన్పించలేదు. జపనీస్ క్వాన్‌జాన్ పింకు పువ్వులో పువ్వు అతికించినట్లుగా చెట్టంతా విరబూసివున్నాయి. పచ్చనిపచ్చిక, పచ్చని చిగుళ్ళతో ప్రకృతి ఎంతో అందంగా కన్పిస్తుంది.

7,8 అడుగుల ఎత్తులో దుబ్బుగా గడ్డంలా వుండి పైన రెండు అడుగులు మాత్రం చిక్కని పసుపుతో ఫర్స్తె ఎంతో బాగుంది. హైబస్కస్ అనే మందారాలు, పింకు ఎరుపు రంగుల్లో జెరేనియమ్స్, ఇంకా పేర్లు తెలియని పూలమొక్కల అందాలను తనివిదీరా చూసింది రీటా.

రీటా ప్రతిరోజూ మధ్యాహ్నం మూడు గంటలకు శ్యామ్‌కు ఫోన్ చేసి ఇంటికి వస్తుంది. తలారా స్నానం చేసి, టవల్ గుండెలవరకూ చుట్టుకుని అద్దం ముందు నిల్చుంది. బాత్‌రూమ్ టిష్యూతో ఆవిరి పట్టిన అద్దాన్ని తుడిచింది. కాసేపు తనను తాను చూసుకుంది. శరీరం రంగు తిరిగినట్లు, ఒళ్ళు నునుపుదేరి పుష్టిగా పెరుగుతున్నట్లు గమనించింది. తాను అమెరికా వచ్చి పదమూడు వారాలు పూర్తి కావచ్చాయి. తన అందం పెరుగుతున్నట్లే, జుట్టు కూడా ఒత్తుగా, పొడవుగా పెరుగుతోంది. ఇక్కడ చాలామంది పొట్టిగా జుత్తు కత్తిరించి, స్టైల్ చేస్తుంటారు.

అంతలోనే రాబర్టు జ్ఞాపకం వచ్చాడు. ఏం చేస్తున్నాడో? ఏమో! వారం రోజులుగా కన్పించలేదు. జుట్టు చిక్కుతీసుకుంటూనే కనుబొమల మధ్య పరీక్షగా చూసుకొంది. అక్కడ నిలువుగీతలుంటే మనిషికి కోపం ఎక్కువట. ఎప్పుడూ నొసలు చిట్లించుకొని వుండటంవల్ల శాశ్వతంగా గీతలు పడిపోతాయి. చూశావా! నాకు నిలువుగీత మార్కులు లేవు అంటూ మీదకు వంగి తన నొసలు చూపించిన విషయం జ్ఞాపకం వచ్చింది. నిజమే. తనకు కుడా లేవు. అంటే తనకు కోపం లేదనా! ఎంత గమనింపు అంటూ నవ్వుకుంది.

ముత్యాల్లా మెరుస్తున్న జబ్బలమీద నీటిబిందువులను తుడిచి, జుట్టుని రెండుపాయలుగా చేసి ఒక్కోపాయను డ్రై చెయ్యడం ప్రారంభించింది. రాబర్టు మాటలు మళ్ళీ జ్ఞాపకం వచ్చాయి. మొదట్లో చిగురుగా వున్న జడను, తన బట్టలు చూసి గాబోలు, నిన్నటి అందాలకొమ్మ, ఈనాటి అమ్మ, రేపటి బొమ్మ పుస్తకం చదివావా అనడుగుతుండేవాడు. అందం ఎలాగుండాలంటే అలవోకగా కదలిపోయే మేఘాల్ని చూస్తున్నా, చీకటిలో బారులుతీరి కదలిపోతున్న కార్ల దీపపుకాంతుల్ని చూస్తున్నా, చిరుగాలికి చక్కిలిగింతలు పెట్టినట్లు ఊగిపోతున్న పూలకొమ్మల్ని చూస్తున్నా, గుసగుసలాడుతున్నట్లుగా నిశ్శబ్దంగా మోముపై కదలాడే ముంగుర్లనీ చూస్తున్నా తనివితీరకుండా ఉండేది. నువ్వు తలంటుపోసుకున్న రోజున జడ వేసుకొన్ని రోజున నా దృష్టి నీకు దిష్టే. స్త్రీ అంటే ప్రకృతి. ఏ ఋతువు అందం ఆ ఋతువుకు సొంతం. ప్రకృతిలా మార్పుచెందే అమ్మాయిలదే అసలయిన అందం. మగవాడు చేయ్యగలిగేది అందాన్ని శోధించడం, సాధించడం, ఆరాధించడం, అనే రాబర్టు మాటలకు మళ్ళీ నవ్వు తెప్పించాయి రీటాకు.

అంతలోనే శోధించడం, ఆరాధించడం, సాధించడం అన్న మాటలు గాభరా తెప్పించాయి. శామ్యూల్ ఏ నాడు రీటాను నువ్వు అందంగా ఉంటావు, నీ జుట్టు పట్టులా ఉంటుంది అనలేదు. పైగా ఏనాడూ ముట్టుకున్నట్లు గుర్తులేదు. తన అందాన్ని ఏనాడు గమనించి ఉండడు. దేవుడు శామ్యూల్ని తనకు భర్తగా యిస్తే, తన్ను భార్యాగా చేసేడు. ఎవరి ధర్మం వాళ్ళు నిర్వర్తించడం తప్ప భార్యాభర్తల సంబంధంలో అంతకు మించి ఏమీ లేదా? తెలియకుండానే దిగులుతో కూడిన నిట్టూర్పు విడిచింది. భయం కూడా వేసింది. ఇలా ఆలోచిస్తున్నానేమిటని.

రెండవపాయను భుజం మీదుగా ముందుకు తీసి డ్రై చేసింది. ఒక్కోపాయకు రబ్బరు బ్యాండ్ బిగించింది. ఒక్కసారి అద్దంలో వెనుకభాగం కనబడగానే తుళ్ళిపడింది. అద్దానికి దగ్గరగావచ్చి మరీ చూసుకుంది సందేహ నివృత్తికోసం. చెప్పలేని ఉద్వేగంతో గుండెలు కొట్టుకోవడం రీటాకే వినిపించిది. బుగ్గల్లోకి వెచ్చని నెత్తురు ఎగదన్ని గులాబీరంగుకు తిరిగాయి. రాబర్టు తనకు కాబోయే భార్యకు రెండుగూళ్ళ మధ్య పుట్టుమచ్చ వుంటుంది అని చెప్పడం జ్ఞాపకం వచ్చి వళ్ళు జలదరించింది. ఇదీ నిజమేనా? మళ్ళీ గుబులు మొదలయింది. అంతా యాధృచ్ఛికం అంటూ సరిపెట్టుకుని చల్లని నీళ్ళతో గబగబా ముఖం కడుక్కుని డ్రెస్ చేసుకోవడానకి వాకిన్ క్లాజెట్ వైపు నడిచింది బాత్‌రూమ్‌లో నుండి......

( సశేషం)


Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P.
(female doctor)
Experienced Board Certified Pediatrician



Friendly, Caring Service for Newborns, Infants, Children, and Adolescents

Services Include:
- FREE Prenatal Consult
- Well Visits
- Immunizations
- Sick Visits
- School Physicals
- Sports Physicals
- Travel Vaccines

DAY, EVENING, & SATURDAY
APPOINTMENTS AVALIABLE
WALK-INS WELCOMED
24 HOUR EMERGENCY COVERAGE
MOST INSURANCE PLANS/ HMO/
MEDICAID ACCEPTED
CALL: (732) 545-9878
LOCATION: 330 Livingston Avenue
New Brunswick, NJ 08901
*AMPLE PARKING AVALIABLE

# SUBRAHMANYAM GANTI

## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

Williamsburg Commons
2C Auer Court
East Brunswick, NJ 08816

**(732) 390-0211**

906 Oak Tree Road
Suite E
South Plainfield, NJ 07080

**(908) 822-1181**

By Appointment Only
Weekends & Evenings Available

Most Insurances Accepted

Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals

# బ్రహ్మజ్ఞానం

కథాసంకలనం: ఈశ్వర వేణుగోపాల్, NJ

మానవుల్లో మహనీయమూర్తి, మనల్ని ఉద్ధరించడానికి మనకు దగ్గర్లోనే నివసించాలన్న తలంపుతో మనమధ్యన వెలసిన కారుణ్యమూర్తి దైవాంశసంభూతుడు షిరిడీ సాయిబాబా భవరోగచికిత్సకుడు. ఆయన జీవనకాలంలో భక్తులకు చేసిన ఉపదేశాలు కోకొల్లలు. ప్రస్తుత సంఘటన శ్రీ సాయి మహత్తర చతురతకు మచ్చుతునక -

ఒకప్పుడు ఒక ధనవంతుడు శిరిడీకి వచ్చి శ్రీ సాయి ధర్శనంకోసం భక్తసమూహంలో కూర్చున్నాడు. సాయిని చూసి నమస్కరించి ఇలా అన్నాడు. సాయీ! మీరు అడిగినవారికి ఆలస్యం చేయకుండా బ్రహ్మజ్ఞానాన్ని ప్రసాదించి బ్రహ్మసాక్షాత్కారాన్ని కల్గిస్తారని విన్నాను. అదేదో త్వరగా యిప్పించండి. చాలదూరంనుండి ప్రయాసపడివచ్చాను. నేను త్వరగా వెళ్ళాలి అన్నాడు. అది విని సాయి చిరునవ్వుతో ఇలా బదులిచ్చారు.- ''నాయనా! నీరాక నాకు ఎంతో ఆనందాన్నిస్తున్నది. ఎంతమందో జనులు ఇక్కడికి వస్తారు. నన్ను చూస్తారు. ఎన్నెన్నో కోరికలు కోరుతారు. సంతానం, ఆరోగ్యం, ధనం ఇలా చాలా లౌకిక విషయములు కోరుకొంటారు. కానీ, నీలాగా బ్రహ్మజ్ఞానం ప్రసాదించమని కోరలేదు. ఇన్నాళ్ళకు ఇంతమందిలో నీ ఒక్కడివే అడిగావు. కొంచం సేపు ఆగు. నీకు తప్పక బ్రహ్మజ్ఞానం కల్గిస్తాను'' అని అన్నాడు. ఆ ధనవంతునితో ఇతరవిషయాలు కొంతసేపు మాట్లాడుతూ ఒక పిల్లవాడిని పిలిచి అబ్బాయీ! నీవు త్వరగా బజారుకు వెళ్లి మార్వాడీవద్దకు వెళ్ళి బాబాకు అయిదురూపాయలు అవసరమని అప్పుగా అడిగి తీసుకురా అని అబ్బాయిని పంపించారు.

కొంతసేపటికి ఆ అబ్బాయి తిరిగివచ్చి ''బాబా! మార్వాడీ యిల్లు తాళంవేసియున్నది'' అని అన్నాడు. బాబాగారు నాయనా! అయితే నీవు వెళ్ళి కిళ్లీకొట్టు యజమాని ''కాలా'' వద్దకు వెళ్లు అన్నారు. ఆ అబ్బాయి వట్టిచేతులతో తిరిగివచ్చాడు. శ్రీ బాబాకుఅయిదురూపాయలు అప్పు పుట్టలేదు. ఇదంతా వింటూ కిమ్మనకుండా కూర్చున్నాడు. తనెవరివద్దనుండి బ్రహ్మజ్ఞానం ఆత్మసాక్షాత్కారం సంపాదించాలని అనుకుంటున్నాడో అట్టి శ్రీ బాబాకు అయిదురూపాయల అవసరం అయిందని తెలిసికూడా చలించని వ్యక్తి అయ్యా! అవసరానికి అప్పుకై ఎక్కడెక్కడికో పంపడం ఎందుకు? ఇదండి. నేనిస్తానన్న ఒక్క మాటకూడా అనలేదు. ఎంత వింత? పైగా అయ్యా! నాకు అలస్యం అవుతున్నది. నేను తొందరగా వెళ్ళడానికి ఆ బ్రహ్మజ్ఞానమేదో తొందరగా యిప్పించండి అని వత్తిడి చేశాడు.

ఇదంతా విని సాయి ఇలా సెలవిచ్చారు. ''మిత్రమా! నీకు బ్రహ్మజ్ఞానం కలిగించడానికే ఈ నా ప్రయత్నమంతా. అజ్ఞానం వలన నీవు గ్రహించలేకపోతున్నావు.

బ్రహ్మజ్ఞానం కోరుకునేవ్యక్తి ముందుగా గురువుకి పంచప్రాణాలు, పంచేంద్రియాలు, బుద్ధి, మనస్సు, అహంకారాలు ముందుగా సమర్పించాలి. మన నిత్యకర్మానుష్టానసంధ్యావందన ప్రక్రియలో మన బుుషులు ఆరంభంలో ఇలా అన్నారు. ''కాయేన వాచామనసేంద్రియైర్వా బుద్ధాత్మవావా ప్రకృతేః స్వభావాత్ కరోమి. యద్యస్సకలం పరస్మై నారాయణాయేతిః సమర్పయామి.'' అని. దీనిభావం ఇది. నేను చేసేది ఏమైనా శరీరము, వాక్కు, మనస్సు, ఇంద్రియములు, బుద్ధితో కూడుకున్న దైవకర్మలన్నీ శ్రీమన్నారాయణమూర్తికే సమర్పిస్తాను'' అని. అలా చెయ్యని కర్మ వ్యర్థం. దీనిభావం, తాను ఏంచేసినా అది అంతా తన ప్రయోజనము కాదని, అంతా దైవానుగ్రహంవలననే జరిగిందని భావించాలి.

# POTTI SREERAMULU TELUGU UNIVERSITY
# LALITHA KALA KSHETRAM
# HYDERABAD, AP, INDIA

The state of Andhra Pradesh has a rich heritage and history of its own. To preserve and perpetuate this valuable telugu culture, the state government established TELUGU VIJNANA PEETHAM in 1984 in the state capital city of Hyderabad. This university has taken up a number of academic programs in undergraduate and graduate levels. In 1996, after significant expansion into various fields, this institution became POTTI SREERAMULU TELUGU UNIVERSITY.

Telugu university aims to provide advanced study and research opportunities in performing arts, culture, literature and other subjects. Given the presence of Telugu culture beyond India's boundaries, Telugu University invites students from around the world. Since the beginning of the new millenium, a satellite study center has been established in the United States of America, in the Chicagoland area, to conduct examinations and award credits.

In particular, Telugu University offers courses, workshops, seminars and study materials for students of KUCHIPUDI dance style. If you wish to register your school, please send brochures and other publicity materials and for more details, please contact:

**Dr. Saradapurna Sonty Visiting Professor, Potti Sreeramulu Telugu University, 3042 Carmel Drive, Flossmoor, IL 60422**
**P: (708) 957-4302, email: ssonty@msn.com, ssonty@aol.com or susarla4@hotmail.com**

## Saradapurna Sonty, M.A., Ph.D., D.A.M.S.



Born in Tirupathi, AP, India, Saradapurna received undergraduate degree in science, masters' in Telugu literature from Andhra U., Visakhapattanam, AP, India, Diploma in Child Psychology & School Administration from Depaul U., Chicago, IL, A certificate in Music, Doctorate from Dept. of Telugu, Andhra U. in 1997. Presently, Sarada is pursuing Masters degree in Sanskrit from Andhra U.

Sarada is the Founder Secretary of **Sonty Renaissance International Foundation,** (SRI), Founder Secretary, **Sri Annamacharya Project of North America** (SAPNA), Board Member, Nrityalaya Dance Academy, Chicago, Founder Director of **Susarla International Trust Academy** (SITA), India and Vice President, **Kalavani,** India and Chairperson of **Anandalahiri Publications**, India.

Dr. Sonty is a recipient of **Sahitya Visarada**, Institute of Hindu Studies, Edmond, OK & **Rayaprolu Subbarao Sahiti Award** from Vamsee Arts International, Hyderabad. She is also a recipient of **Tripuraneni Gopichand Memorial Gold Medal** for her doctoral dissertation.

Sarada's publications include, **"Sarannikvanam."** a compilation of poems and essays, **"Niti Saahasri",** a translation of a thousand maxima of Chanakya, Kalidasa's **"Meghadutam",** a translation entitled **"Srikala"**, the last three co-authored with Dr. Ramavarapu Saratbabu, **and "Tallapaka Annamacharya Sangeeta Nritya Kalaabhijnatha",** music and dance concepts of Saint Annamacharya, a doctoral dissertation.

Present works include **"Bharata Sastram"**, a translation with Citkala, **"Upanishadsaram"**, a translation with commentray Citkala, Nairupyam, an anthology of poems and "**Rallu Ratnalu"**, a study about gems and semi-precious stones.

She is the spouse of Dr. Sriram Sonty, an opthamolgist and community activitst, and mother of Sonty sisters, Siri & Sita, Kuchipudi and Bharatanatyam dancers. She has been a life-member of TFAS Telugu Fine Arts Society since the beginning. TFAS congratulates Dr. Sarada on her achievements and wish her good luck with her new endeavour as a visiting professor.

# మెఱుపులు: వ్యాసుని ఆకలి

- వేమూరి వేంకటరామనాథం, Piscataway, NJ

ఈ మధ్య మా చెల్లెలొకతె ఉత్తరం వ్రాస్తూ తాను ఒక ఆధ్యాత్మిక ఉపన్యాసానికి వెళ్ళినపుడు విన్న వింతకథను ఇలా తెలియపఱచింది.

కొందఱు గోపికలు సల్లాపంలో గంతులు వేస్తూ ఒక నది ఒడ్డు దగ్గఱకు వస్తారు. వారానదిని దాటవలసివుంది. అక్కడ పడవలేదు. ఎలానా అని సందిగ్ధతలో పడియుండగా వారి ముందు వ్యాసమహర్షి ప్రత్యక్షమయినాడు. వస్తూనే ఆయన ''నాకు బాగా ఆకలిగా ఉంది'' అన్నాడట. గోపికలు తాము తెచ్చిన పాలు, పెరుగు, పరమాన్నం తెఱటి, తమతోపాటు ఆయనకు కూడ సమర్పించారు. అందఱు సంతోషంతో తిన్నారు. వ్యాసుడు ''ఎంతో రుచికరమయిన భోజనం దొరికింది'' అని వ్యాఖ్యానించాడు.

గోపికలు వ్యాసునితో అన్నారు, ''మహాత్మా! మేము నది దాటి అవతలి ఒడ్డుకు పోవాలి. మార్గం తోచటంలేదు.'' వ్యాసుడు నవ్వుతూ, బొజ్జ నిమురుకుంటూ, ''మనలో ఎవరు ఆకలితో ఉన్నారో వారు నదిని ప్రార్థిస్తే అది పాయలవుతుంది. ఇటు నుండి అటు పోవచ్చు '' నన్నాడు.

గోపికలు తెల్లబోయినారు. ''ఇపుడే చూశారు కదా అందఱం భోజనం చేశాం. అర్రెరే'' అని మ్రోగారు.

వ్యాసుడు లేచి నిల్చుండి నదీమతల్లికి చేతులు మోడ్చి దారి విడువుమమ్మా అని ప్రార్థించాడు. అంతే. నది రెండు పాయలయింది. అందఱు అవతలిగట్టు చేరారు.

గోపికలు అడిగారు, ''స్వామీ, మీరూ మాతోపాటు సంతుష్టభోజనం చేశారు. మీరు ఆకలితో ఉండటమేమిటి. మీ ప్రార్థనకు నది స్పందించింది?''

వ్యాసుడు పెద్దగా నవ్వి, నేనుకాదు తిన్నది, భగవంతుడు అందువలన నేను ఆకలి గలవాడనే అన్నాడు.

నేను వృత్తిగతంగా ఆధ్యాత్మికజ్ఞానిని కాదు. తనకన్న వయస్సులో మిన్నఅన్న వట్టి ఊహతో మా చెల్లెలు నాకీ కథ వినిపించింది. ఈ కథను ఎలా అన్వయించుకోవాలి అన్న తహతహ నాలో రేకెత్తింది.

వ్యాసుడుకాదు. తిన్నది భగవంతుడు అన్న సూక్తికి సాధారణార్థం ఇలా చెప్పవచ్చు. ''తనలో భగవంతుడు ఉన్నాడు. భగవంతునికి భోజ్యం తాను కుడ్చాడు. తాను చేసే చర్యలన్నీ - తినటంతో సహా - భగవంతుడే చేయిస్తున్నాడు. దొరికిన తిండి భగవంతునికి దక్కిన వెంటనే ఇక తాను తానుగా ఆకలితో మిగిలినవాడు అయినాడు'' అని.

ఈ వ్యాఖ్యానంలో కొన్ని ప్రశ్నలు చెలరేగుతాయి. అగాధ వాఙ్మయం సృష్టించిన వ్యాసుని నోటిమాటలలో ఎంత లోతైన భావం దాగి ఉన్నదో!

మొట్టమొదటగా, తన భోజనం భగవంతునికోసమే అయితే, తాను నిరంతరం ఆకలిబాధతో ఉండాలి.

రెండు, తాను తింటున్నా, నిజంగా అది భగవంతుడే ఆరగిస్తున్నాడు అన్నమాటను బట్టి గోపికలు తిన్నదికూడ భగవంతుడే తింటూ ఉంటాడు గదా! మఱి వారు కూడా ఆకలి నిరంతరం గలవారు అయి ఉండాలి. (వారికీ నది వంగియుండాలి గదా!)

మూడు, వ్యాసుడు తిన్నది మాత్రమే భగవంతుడు తిన్నాడు, కాని గోపికలు తిన్నది ఆయన ఆరగించలేదేమో. అనగా, వ్యాసునికి వారికి భగవంతుని భోజనేచ్ఛలో భేదభావం ఉన్నదన్నమాట.

నాలుగు, వ్యాసుడు ప్రార్థించగానే నది తొలగింది. ఆయన మహాపురుషుడు, వేదాలను కుర్చినవాడు, మహాభారతభాగవతాలను రచించినవాడు, ఐతిహాసకంగా ఎన్నో ప్రత్యేకతలు ఔన్నత్యాలు గలవాడు, అందువలన ఆయన ప్రార్థనను నది ఆలకించినది. అవునా?

ఈ విశ్లేషణలో చివరి సోపానం అన్నిటిలోను సులభతమయినది. దానికి ఎదురుప్రశ్న లేదు. అది మన విశ్వాసంమీద ఆధారపడి ఉన్న వివరణ. కాని ఒక విధంగా మిగత మూడు అంశాలు పరిశీలించిన తరువాత, దీనికి సమాపన్నప్రాయంగా ప్రాముఖ్యం ఉంది, చివరకు చూతాం.

మొదటిప్రశ్నకు మళ్ళీవద్దాం. పరమాత్మ గీతలో చెప్పినట్లు, ప్రతిపని చేస్తున్నది తానే, మనం నిమిత్తమాత్రంగా ఉంటాము. అర్జునుడిని ''చంపు'' మని ఉత్సాహపఱుస్తూ ఆయన అంటాడు, ''వీరందఱును ఇదివఱకే నాచే సంహరింపబడినారు. నీవు కేవలం నిమిత్తమాత్రుడమగుము.''
11 వ అధ్యాయం, 33 వ శ్లోకం ''మయమైతే నిహతాః పూర్వమేవ నిమిత్తమాత్రం సవ్యసాచిన్.''

ఈ అవగాహనమార్గంలో తేలేది యేమంటే, తాను తిన్న భోజనం నిజంగా భగవంతుడే తిన్నాడన్న ఆధ్యాత్మికజ్ఞానం వ్యాసునికి ఉంది. ఆ రీతిని తాను తిరిగి ఆకలిగలవాడుగానే ఉన్నాడు. భౌతికంగా అని మనం నిశ్చయంగా చెప్పలేము. తన మనస్సుకు తోచిన యోగమార్గంలో ఈ విషయం అర్థం చేసుకోవాలి. భగవంతునికి తనకుగల అద్వైతభావం, కాని తాను భౌతికంగా భగవంతునికన్న వేఱు అన్న విషయం ఇందులో ఉన్నాయి, క్లిష్టంగానైనా.

రెండవప్రశ్నకు వత్తాం. గీతలో పైన చెప్పిన విధంగా గోపికల చర్యలన్నీ కూడ భగవంతుడే గదా చేసేవాడు! మఱి వారికి కూడ వ్యాసునిలాగా తిరిగి ఆకలి వేసినట్లు అనిపించలేదేమి? కారణంకోసం వారి ఆధ్యాత్మిక మహోదయంవైపు చూడాలి. అది వ్యాసునికన్న తక్కువ గనుక వారికి ఆయనపొందిన అనుభూతి కలగలేదు.

మూడవప్రశ్న చూతాం. భగవంతునికి వ్యాసుడని, గోపికలని వ్యత్యాసం లేదు. వారి భోజనకార్యాలకు తానే కర్తృత్వం వహించటంలో. అన్ని ప్రాపంచిక కార్యాలకు ఆయనదే కర్తృత్వం. అయితే అది గోపికలు గ్రహించలేకపోయినారు, వ్యాసుడు అవగాహన చేసికొన్నట్లు. ఈ గ్రహించటం అన్నమాటకు గల గూఢార్థం రూఢిగా అర్థం చేసికోవాలి. అది ఎక్కడో చదవటమో, వినటమో కాదు. అది అనుభవించాలి. అంటే భగవంతునికి తమకుగల అంతస్సంబంధం ప్రతి నిముసం అనుభవించాలి. దీనికి వలసినది కేవలం విజ్ఞానమేకాదు. అనుక్షణము భగవంతునిలో సాన్నిహిత్యం, భగవంతుడన్న భావానికిగల నిజమైన అర్థం గ్రహించుకొనగల్గి ఉండటం, ఏదో పుస్తకం నుండి కాదు, తమ క్షణక్షణ జీవనగతిలో.

ఈ సందర్భంలో భగవంతుడు అన్న శబ్దానికి అర్థం సుమా అన్న ప్రశ్న రేకెత్తుతుంది. ఆయన ఎక్కడో కూర్చున్నాడని, ఆయన మాయ వలన - ఈ వ్యాసవిషయం పరంగా - మనం తినేప్పుడు తానే తింటున్నాడని, అనుకోవటం పాండిత్యానికి కొంత సంతుష్టి కల్గించవచ్చుగాని, జ్ఞానానికి కాదు. భగవంతుడు రూపం, గుణం, స్థానం లేనివాడని వేదాలే చెపుతాయి.

ఇది సరిగ్గా అర్థం చేసుకుంటే భగవంతుడు అన్న పదం ఎవరో పైన కూర్చుని ఉన్న మహారాజుని సూచించదు. మానవులు ఆపాదించిన అత్యుత్తమత్వానికి అది పీలయిన పదం అని మనం గ్రహించాలి. ఈ గ్రాహ్యతను భగవంతుని మౌలిక - ఉత్తమత్వాన్ని అనుభవంలో తెలిసికొనటం అని చెప్పవచ్చును. కొన్ని మాటలలో వివరించాలంటే ఈ అనుభవం అనగా సత్వగుణం సంఫుల్లంగా కల్గి ఉండటంలో - తిరిగి భగవద్గీత పరిభాషలోకి పోతాం - సుఖదుఃఖాలను సమభావంతో చూడగల్గి ఉండటం.

భగవద్గీత 14వ అధ్యాయంలో 23-25 శ్లోకాలో ఇలాంటి వ్యక్తియొక్క స్వభావం నిర్వచింపబడింది.

‘‘సమ దుఃఖః సుఖః స్వస్థః
సమలోష్టాశ్మకాంచనది
తుల్యాప్రియో ప్రియో ధీర
స్తుల్యనిందాత్మ సంస్తుతిః’’

సూక్ష్మంగా చెప్పవలెనంటే భగవంతునికి ఏ మంచిగుణాలు మనం ఆపాదిస్తున్నామో - సత్యం, ధర్మం, కరుణ, సహాయం, బుద్ధి మొదలయినవి - అవన్నీ మనం మన దైనందిన జీవితంలో అనుభవరీత్యా అనుసరించటం. ఇదే భగవత్పదార్థం. ఇది అలవఱచుకొన్న వ్యాసునికి ఇది అలవఱచుకొనని గోపికలకు భేదం ఉంది. ఆ కారణంగానే ఆయన మనోనేత్రానికి వ్యక్తమయిన లీల ఒకటి వారికి విదితం కాలేదు. ఆయన నేనింకా ఆకలితో ఉన్నాను అన్న స్థాయి తమ స్థాయినుండి అర్థం చేసుకోలేకపోయినారు.

ఇక మనం అటుగా ఉంచిన నాల్గవప్రశ్నకు వత్తాం. వ్యాసుడు ప్రార్థించగానే నది తప్పుకొన్నదా? ఎవరు చెప్పగలరు? అది కేవలం మాజిక్కు వంటిదా? ఏమో! ఇలాంటివి కొన్ని - చిన్నస్థాయిలోనైనా - మనం చూస్తూనే ఉన్నాం. క్రైస్తవమత గ్రంథాలలో కూడ ఒక సన్నివేశం ఇలాంటిదే ఉంది. ఈజిప్పు ఫారోలనుండి తప్పించుకొని పారిపోయే ఇజ్రైలైట్స్ కు రెడ్ సీ అడ్డువచ్చింది. మోజెస్ ప్రార్థనతో జహోవా, అనగా భగవంతుడు - దయదలచటం వల్ల ఆ సముద్రం పాయలువిచ్చింది. వారు నడచి తమ రక్షణను పొందారు.

ఈ నాల్గవ ప్రశ్నకు సమాధానం మన విశ్వాసంమీద ఆధారపడిఉంటుంది. మనమింతవఱకు సంభవంగా తలచని ఎన్నో మాజిక్కులవంటి అభివృద్ధి చిహ్నాలు మన నిత్యజీవితంలోనే చూస్తున్నాంగదా. వీటికీ ఈ నది విచ్చుకొనటానికి ఒక భేదం ఉంది. వీటిలో ఏ కించిత్తు అయినా - ఏ వడియమంత చిప్ అయినా - ఉంటుంది. అది కూడ క్రమంగా కనులకందనంత చిన్నది అవుతున్నది. వ్యాసుని దగ్గఱ యీ చిప్ కూడాలేదు. ఆయన మహర్షిత్వమే చిప్ వంటిదేమో. ఇంతకుముందు నేను అన్నట్లు ఈ నాల్గవప్రశ్నకు సమాధానం మన విశ్వాసం మీద ఆధారపడివుంటుంది. కాని ఒకటి చెప్పవచ్చు. అలాంటివి సంభవమయ్యే పరిస్థితియే ఉంటే - ఏ భౌతికమైన చిప్ లేకుండానే - అది వ్యాసుని వంటి ఉత్తమవ్యక్తికి సాధ్యంకాని, గోపికలకు కాదు. వెనుక జన్మలో వారు మునీశ్వరులై ఉండవచ్చు. అలాంటి అద్భుతమైన చిప్ - శక్తి - కొందఱికైనా ఉండి ఉందేమో వయసు కొలతలేని విశ్వదీర్ఘంలో. ఆధ్యాత్మిక ప్రసంగాలు ఎక్కువగా వింటున్న మా చెల్లెలికి ఈ విశ్లేషణ ఎలా కనిపిస్తుందో. ఇందులో చాల ఉందిలే, నీకు అర్థం కానిది అని ఆధ్యాత్మిక ప్రవక్తలు అంటే అనవచ్చు. ఏమో! వీరు తమ బోధనలలో ప్రసంగాలలో పైన పేర్కొన్న నిజమైన భగవత్పదార్థం, సాత్వికగుణ ఆవశ్యకతను, గూర్చి నొక్కి చెప్పి, ‘‘మానావాతీత సంభవత’’లను మాత్రమే వక్కాణించకుండా ఉంటే బాగుంటుంది. ఈ వ్యాసం చదివి మా చెల్లెలు ‘‘నీకేమీ తెలియదులే అనవచ్చు.’’ శిరోహం...... ●●●

# తెలుగు సారస్వత సమూహం

ఆనవాయితీ అయిన శీతాకాలపు మాంద్యం ముగిసి, ఈ సమూహం మే 14, 2000 శ్రీ వేమూరి కృష్ణ యింటిలో కలిసికొన్నది. ఇటీవల ఆవిష్కరింపబడిన శ్రీ వేమూరి వేంకటరామనాథం ‘‘స్వాతంత్ర్యసిద్ధి’’ కావ్యం మీద పలువురు సభ్యులు చేసిన సమాలోచనము ఆనాటి మొదటి అంశం.

సుమారు 1800 పద్యములుగల యీ కావ్యం గుఱించి శ్రీ అప్పాజోస్యుల సత్యనారాయణ విమర్శ ప్రారంభకులుగా అందులోని ఒక పద్యం మీద సుదీర్ఘ సమీక్ష చేశారు. 53 వ పుటలోని 36 మత్తకోకిల మీద ముఖ్యంగా అందలి ‘‘క్షీర నిర్మల వర్తనస్థితి’’, ‘‘నీరునందలి తామరంబలె’’ అన్న ఔ సమ్యం, ‘‘క్షాంతి, దాంతి’’ పదముల సార్థక్యం, ఎంతో నిశితంగా - మధ్య మధ్య నన్నయ మహాభారతార్థం స్పృశిస్తూ మాట్లాడారు. ‘‘వర్తన’’ శబ్దం వాడటంలో ధర్మం యొక్క ఆచరణానుభూతిని ప్రధానంగా సూచించానని శ్రీ రామనాథం అన్నారు.

బండ్లమూడి లక్ష్మిగారు ఈ కావ్యాన్ని వివిధస్థాయిలలో అర్థం చేసుకోవాలి. ఇందులో చరిత్ర సమాలోచన సమానాంతరంగా నిర్వహింపబడినాయి అంటూ అరబిందో ‘‘సావిత్రి’’, దాంతే ‘‘డివైన్ కామెడీ’’ల శిల్పచాతుర్యానికి, ఎన్నో సాదృశ్యాలను సూచించారు.

శ్రీమతి వైదేహి శశిధర్ మొదటిపుట 6వ పద్యం సరస్వతీస్తవములోని ‘‘నీ సల్లాప స్వనమే జగత్త్రయపు వాచాస్సాంద్రతన్’’ అన్న పదసంకలనం మీద మాట్లాడారు.

శ్రీ భావరాజు మూర్తి తనకిందులోని పద్యాలు అర్థం అయినట్లుగా ఉన్నాయని, శ్రీ రామనాథం తన జీవితంలో జరిగిన చరిత్రను పద్యకావ్యంగా వ్రాశారని అన్నారు.

శ్రీమతి జననీ కృష్ణ ‘‘నా కనులద్దములైన జీవగాథ’’ అన్న పదబంధం మెచ్చుకుంటూ, చిన్న పరిమాణంగల కందాలలో ఎంతో భావం యిమడ్చటం శ్రీ రామనాథం చూపిన ప్రజ్ఞ అన్నారు.

ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తి తన సూక్ష్మవిమర్శలో 335 పుటలోని 14వ పద్యంలోని ‘‘బ్రదికిపోతిని బాపు నీవపుడు చచ్చి... బ్రదికియుండినచో చత్తువయ్య నేడు’’ అన్న పాదాలు చాల అర్థవంతంగా ఉన్నాయన్నారు.

ఆచార్య కె. రామకృష్ణశర్మ - వి.సి.ఆర్.సి. ట్రస్టు ఎగ్జిక్యూటివ్ ట్రస్టీ - హైదరాబాదులో ఆచార్య సి. నారాయణరెడ్డిగారు ఈ కావ్యం ఆవిష్కరించిననాటి వివరాలు కొన్ని తెలిపారు.

తెలుగుజ్యోతి సంపాదకుడు శ్రీ కిడాంబి రఘునాథ్ తెలుగులో అక్షరముల, శబ్దముల ప్రాముఖ్యం గుఱించి చక్కని ఉదాహరణలతో మాట్లాడారు.

ఈ సమూహపు సాధారణ సమావేశంలో సరస్వతిమీద పద్యాలు, ‘‘జీవితం’’ అన్న వచనకవిత, ‘‘అమ్మ’’ అను రచన వినిపించారు. - మదర్స్‌డేకు ఎంతో సమంజసం.

శ్రీమతి వైదేహి శశిధర్ ‘‘ప్రతి ఉగాదికి’’, ‘‘అమెరికా వసంతం’’ అన్న వచనకవితలు చదివారు. వీటిలోని భావగాంభీర్యం, పదబంధసౌష్టవం ప్రశంసనీయంగా ఉంది.

శ్రీమతి జననీ కృష్ణ ‘‘అంతర్యామి అంతరంగం’’ అన్న కథవంటి కల్పనలో శ్రీ వేంకటేశ్వరస్వామి హృదయం, అమెరికాలో ఆయన దిగిఉండటం, అమ్మవారితో ఆయన సంభాషణలు, ఎంతో హృదయంగమంగా, హాస్యరసం పోషిస్తూ, చదివారు.

శ్రీ ఏడెం మస్తాన్ రెడ్డి తానీమధ్య వ్రాసిన వందల కందాలలో కొన్ని వినిపించారు.

ఈ సభలో సుప్రసిద్ధ సినీతార జమున పాల్గొన్నారు. తన జీవితంలోని కొన్ని ముఖ్యవిశేషాలను తెలియజేశారు. ఆమె ఉపన్యాసవైఖరి సభికులకు ఎంతో ఆనందం కలిగించింది.

తరువాత శ్రీ కృష్ణ వేమూరి, సుజాత దంపతులు ఏర్పఱచిన విందులో అందఱూ పాల్గొన్నారు.

సమీక్షకులు: శ్రీ వేమూరి వేంకట రామనాథం

# LIVINGSTON PEDIATRICS

## RAMALAKSHMI YERRAMILLI
## M.D., F.A.A.P.

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff

(hindi, tamil, telugu and spanish)

# స్వాతంత్ర్య స్వర్ణోత్సవ వీర రసకావ్యం

- ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం, **Hyderabad, AP**

తెలుగులో ఇరవయ్యోశతాబ్ది చివర వచ్చిన చార్రితిక మహాకావ్యం వేమూరి వేంకటరామనాథం గారి స్వాతంత్ర్యసిద్ధి. 1750 పద్యాలలో రచించబడిన ఈ కృతిని కొందరు దీర్ఘకావ్యమనీ, సుదీర్ఘకావ్యమని, బృహత్కావ్యమనీ, పాశ్చాత్యపరిభాషాజ్ఞానంతో పిలుస్తున్నాను. నేను నిశ్చయంగా ఇది మహాకావ్యమంటాను.

కవి చెప్పకుండా చేసి చూపెట్టిన విశేషం ఒకటి ఉంది. రామనాథంగారికి తిక్కనగారన్నా, ఆయన పలుకుబడి అన్నా అభిమానం. తెలుగు నుడికారాన్ని తెట్టలు కట్టించటం, తత్సమపదాలతో వాటికి చెట్టపట్టులు పట్టించటం వీరికి బాగా తెలుసు. శైలిలోనేకాక, తిక్కన గడుసరి కావ్యప్రయోగంమీద కూడా వీరికి చూపు మళ్ళినట్లుంది. అయన ఉత్తరరామాయణాన్ని నిర్వచనంగా వ్రాశారు. వీరు స్వాతంత్ర్యసిద్ధిని కూడా నిర్వచనంగానే నిర్వహించారు. తిక్కన నాటకీయతను కథాకథనంలోనే పొందికగా అమర్చాడు. రామనాథంగారు నాటకీయతను లోపలి వెలుపలి శిల్పప్రక్రియలతో తీర్చిదిద్దారు. తిక్కనలాగా ఛందోవైవిధ్యాన్ని ప్రకటించినతీరు కూడా రామనాథంగారి వృత్తౌచిత్యదృష్టికి నికషోపలంగా నిలిచింది.

ఆచార్య వేమూరి వేంకట రామనాథంగారు తమ వృత్తిని, ప్రవృత్తిని ఇలా పేర్కొన్నారు. ''వృత్తియా అర్థశాస్త్రపు వీధులందు, బత్తియా శారదాంబ దేవాలయమున'', అర్థశాస్త్రపండితుడైకూడా అర్థవంతమైన కవిత్వం వ్రాస్తున్న వీరిని గమనించినప్పుడల్లా, అలనాటి కట్టమంచి రామలింగారెడ్డిగారు జ్ఞాపకం వస్తారు. రెడ్డిగారు ఆర్థికశాస్త్రాన్ని పద్యాల్లో వ్రాసిప్రయోగంచేసి శాస్త్రకవి అనిపించుకున్నారు. అంతేకాదు, తెలుగుసాహిత్యానికి కాల్పనికయుగ చైతన్యాన్ని అలవరించటానికి తమ కవితను, విమర్శను శక్తిమంతంగా వినియోగించారు. 'ముసలమ్మ మరణం' కావ్యమేకాదు, తెలుగున కాల్పనిక కవితాచైతన్యానికి ఉషఃకాంతి. 'కవిత్వతత్త్వ విచారం' విమర్శగ్రంథమేకాదు, కాల్పనికయుగ విమర్శమర్యాదలను తెలుగులో వెలుగుపూలుగా చల్లిన నవ్యదర్శనం.

అప్పటి ఆ ఆర్థికశాస్త్రవేత్త సాహిత్యరంగంలో ఒక సార్థకపాత్రను నిర్వహించారు. ఇప్పటి ఈ శాస్త్రవేత్తకూడా సజాతీయపాత్రను పోషిస్తున్నారు. ఆర్థికశాస్త్రంలో రామనాథంగారు అంతర్జాతీయఖ్యాతి గడించారు. 'ఏ దేశమేగినా ఎందుకాలిడినా, ఏ పీఠమెక్కినా ఎవ్వరేమనిన' రామనాథంగారు తన తల్లిబాసకు సువర్ణాభిషేకం చేశారు. తెలుగుశాస్త్రవిజ్ఞానంతో పాటు సాహిత్య సృజనాత్మకశక్తిని ప్రదర్శించారు. ఎన్నో ప్రక్రియలు వెలయించారు. 2000 వ సంవత్సరంలో స్వాతంత్రసిద్ధిని ప్రచురించారు. చార్రితిక మహాకావ్యరచనకు మూలం కాల్పనికశాఖలో ఒకటైన ప్రబోధకవిత్వం. కట్టమంచివారులాగా వేమూరివారుకూడా కాల్పనికవాసనలతో సాహిత్యరంగంలో కాలుపెట్టినా దాన్ని కావ్యరచనాస్పృహతో నవ్యసంప్రదాయోద్యమంలో లీనం చేసికొన్నారు. కాల్పనిక కవిగా రామనాథంగారు భావుకులుగా ప్రకాశిస్తారు. ఆత్మాశ్రయధోరణి కస్తూరి కట్టిన వస్త్రంలాగా వారి పలుకులలో పరిమళిస్తుంది. అయినా, ఇతిహాసమహాకావ్యాన్ని నిర్మించాలన్న వారి సాహిత్యస్పృహ నవ్యసంప్రదాయమార్గప్రయోగాలకు ఒక సమున్నత గౌరవాన్ని సంపాదించిపెట్టింది. అందువల్లనే వర్ణనలో వీరు భావకవిలా, కావ్యశిల్పంలో నవ్యసంప్రదాయకవిలా మనకు ప్రత్యక్షమౌతారు. ఆ రెండూ మైత్రితో మేళవించుకోవటం రామనాథంగారి వైశిష్ట్యం. <u>భరతమాతకు తెలుగుతల్లి అందించిన స్వాతంత్ర్య స్వర్ణోత్సవాల కానుక 'స్వాతంత్ర్యసిద్ధి.'</u>

భారతదేశభాషాసాహిత్యాలన్నింటిలో కంటె తెలుగులో స్వాతంత్ర్యోద్యమ సాహిత్యం విస్తారంగా వచ్చిందనేది చార్రితిక సత్యం. గేయం, పాట, పద్యం, ప్రబోధకవిత్వం, చార్రితికకావ్యం, నవల, కథానిక, నాటకం, నాటిక, బుర్రకథ వంటి అనేక జానపదకళారూపాలు స్వాతంత్ర్యోద్యమ సాహితిని తెలుగులో పుష్కలంగా పండించాయి. తెలుగుసాహితిని పరిపుష్టం చేశాయి. ఆ వివిధప్రక్రియలలో చార్రితికావ్యం సమున్నతం. అందులోనే ఖండ, లఘు, మహాకావ్యాలు వెలువడ్డాయి. కావ్యాలలో కూడా రసకావ్యాలు, వస్తుకావ్యాలూ, తాత్త్వికకావ్యాలూ వచ్చాయి. ఈ పరిణామంలో గమనింపవలసిన మైలురాళ్ళు రెండున్నాయి.

1. స్వాతంత్ర్యరజతోత్సవ సాహిత్యోత్సవాన్ని ముదిగొండ వీరభద్రమూర్తిగారి 'వందేమాతరం' కావ్యంద్వారా తెలుగుభారతి ప్రౌఢంగా నిర్వహించింది. అదొక మైలురాయి.

2. స్వాతంత్ర్య స్వర్ణోత్సవ సాహిత్యోత్సవాన్ని వేమూరి వేంకట రామనాథంగారి 'స్వాతంత్ర్యసిద్ధి' కావ్యంద్వారా తెలుగుతల్లి కళాపూర్ణంగా నిర్వహిస్తోంది. ఇదొక మైలురాయి.

స్వాతంత్ర్యం వచ్చినతరువాత చార్రితికకావ్యం వస్తే స్వాతంత్ర్యసమరం చర్రితనే వస్తువుగా తీసికొని రావాలి. అలా వస్తేనే సమకాలికస్పృహ వచ్చిన మహాకావ్యమయ్యేది. ఆ దృష్టితో 'వందేమాతరం', 'స్వాతంత్ర్యసిద్ధి' కావ్యాలు స్వతంత్రభారతచర్రితలో వచ్చిన రెండు విశిష్టకావ్యాలు. అయితే 'వందేమాతరం' కంటె 'స్వాతంత్ర్యసిద్ధి' వస్తుపరంగా ఒక సమగ్రత సాధిస్తోంది. కవి రచించేకాలంవరకు జరిగిన చర్రితను - అంటే స్వాతంత్ర్యస్వర్ణోత్సవాలవరకు గల చర్రితను - చిత్రించిన కావ్యమిదే. నాటి-నేటి దేశస్థితిని చిత్రించి ఒక సమగ్రచిత్రాన్ని అందించిన కావ్యం కూడా ఇదే. ఇది తెలుగుసాహిత్యం చేసుకున్న అదృష్టం. దానికి కారకులైన ఆచార్య వేమూరి వేంకట రామనాథంగారు సాహితీచర్రితలో సమాదరణీయులౌతున్నారు.

<u>కథ - కల్పన - కావ్యాత్మ</u>

మ. పర భూనాథుల క్రింద దాస్యమున రూపున్ బాసియున్నట్టి సుం
దరమౌ భారతమాత మోముపయి స్వాతంత్ర్యప్రభన్ గూర్ప సం
గరమున్ బిడ్డలు సల్పియున్న కథనే కావ్యమ్ముగా చేతు, న
క్షరభావోచిత కల్పన ప్రథితమౌ కావ్యాత్మ శోభిల్లగన్.

అన్న పద్యంలో వేమూరివారి కావ్యాదర్శం స్పష్టమౌతుంది. అంతులో మూడంశాలు ముఖ్యం. 1. కథ, 2. కల్పన, 3. కావ్యాత్మ. కథ భారత స్వాతంత్రోద్యమ (సమర) గాథ. ఇది పురాణకథ కాదు. వాస్తవేతిహాసం. చర్రిత సత్యం. అయితే ఉదాత్తతమాత్రం సమున్నతం. కడచిన రెండు శతాబ్దాలుగా ప్రపంచం ఫ్రెంచి, రష్యన్ విప్లవాలవంటి తిరుగుబాటు ధోరణులను చవిచూచింది. రెండు ప్రపంచయుద్ధాలను రొమ్మున మోసింది. రక్తసిక్తమైన ముఖాన్ని ప్రపంచం అణుబాంబు గాయంతో చిన్నబుచ్చుకున్నది. సామ్రాజ్యవాదం, వలసవాదం, ధనికవాదం, కార్మికవాదం చేస్తున్న నిరంతర సంఘర్షణలు భూదేవి శరీరంమీద మాయనిమచ్చలను కల్పించాయి. అయితే వీటన్నటిమధ్య భారతదేశం స్వాతంత్ర్యోద్యమ సంగ్రామంలో అనుసరించిన సత్యాగ్రహోద్యమసమరం ప్రపంచానికే కనువిప్పు కలిగించింది. శత్రువును పరిమార్చటం కంటె, అతనిలో పరిణామం కలిగించటం, ప్రాణంతీసే హింసాప్రవృత్తిని, ప్రాణత్యాగం చేసే ఆత్మార్పణ ప్రవృత్తిని ఎదుర్కొనటం, పశుబలంకంటె ఆత్మబలం గొప్పదని చెప్పటం, ఆర్థికశక్తికంటె ఆధ్యాత్మికశక్తి విజయకారకం అని నిరూపించటం, ఉద్యమం అధికారంకోసంకాదు, అర్హతకోసం అనే స్ఫూర్తిని పొందటం మొదలైన లక్ష్యాలతో గాంధీగారి నాయకత్వంలో స్వాతంత్ర్యసమరం రక్తపాతంలేని శాంతిసమరంగా సాగింది. ఇరవయ్యోశతాబ్దిలో ప్రపంచదేశాల స్వాతంత్ర్యోద్యమాలకు భారతస్వాతంత్ర్యోద్యమం ఒక మార్గదర్శిగా నిలిచింది. ఒక్కమాటలో చెప్పాలంటే స్వాతంత్ర్యంకోసం ప్రపంచంలో ప్రవర్తిల్లిన ప్రచండమైన యుద్ధాలకంటె, రక్తసిక్తమైన విప్లవాలకంటె, శాంతికోసం బలిదానంతో సాగిన భారతస్వాతంత్ర్యసమరం ఈ శతాబ్ది చర్రిత వస్తువులతో పొందిన అగ్రగణ్యం, అనన్యసామాన్యం. అందువల్ల 'స్వాతంత్ర్యసిద్ధి' లోని వస్తువు ప్రపంచ ప్రశస్తిపొందిన ప్రజాచైతన్య ప్రభంజనానికి ప్రాణప్రతీక. అందువలన 'స్వాతంత్ర్యసిద్ధి' వస్తువుచేత ఉదాత్తం. యునైటెడ్ నేషన్సు సంస్థలో సలహాదారుగా పనిచేసిన ఆచార్య రామనాథంగారెన్నుకున్న వస్తువు అంతర్జాతీయస్థాయిలో కూడా ఆదర్శప్రాయం!

చరిత్రను చరిత్రగా చెప్పితే కావ్యంకాదు. కావ్యానికి కల్పన, శైలి, రసం కావ్యాత్వాన్ని కల్పిస్తాయి. ఆచార్య రామనాధంగారికి కావ్యం కల్పనతో కీర్తికెక్కుతుంది అనే విశ్వాసం బలంగా ఉంది. చారిత్రికకావ్యంలో సముచిత కల్పనలు చేయటం కత్తిమీద సాములాంటిది. వస్తుతత్త్వం చెడకుండా కల్పన వర్తిల్లాలి. దాన్ని వస్తుశిల్పం అంటారు. రామనాధంగారు వస్తువుతో చేసిన కల్పనలన్నీ దాని ఆస్వాదనీయతను ద్విగుణీకృతం చేశాయి.

ఆచార్య రామనాధంగారు కల్పనలో తమ కవితాశైలినిగూడా ఒక అంతర్భాగంగా భావించారు. అందువల్లనే 'అక్షరభావోచిత కల్పన' అనే లక్షణం చెప్పారు. అక్షరోచితకల్పన శైలిలో శబ్దాన్ని ఆశ్రయించుకొని ఉంటుంది. అది వస్తువుకు అతీతంగా కవియొక్క ఆత్మాశ్రయ లక్షణంగా వెలుగొందుతుంటుంది. అయితే అది రసపోషణంగా ఉండటం ఔచిత్యప్రమాణం. దీనికి కావ్యం ఎత్తుగడే ఒక ఉదాహరణంగా కనపడుతుంది. చూడండి - కావ్యం అవతారికతో మొదలౌతుంది. అవతారికకు ఉపక్రమణిక అని పేరుపెట్టేరు రామనాధంగారు. ఆరంభం శ్రీ కారంతో రావాలి. అది నాందిలా 'ఆశీర్నమస్క్రియావస్తునిర్దోశోవాపి తన్ముఖమ్' అనే నియమానికి లొంగి ఉండాలి. ఉపక్రమణికలో రెండోపద్యంతో కావ్యం మొదలుకావాలి. కానీ, రామనాధంగారికి అక్షరరమణం ఎక్కువ. అందువల్ల శ్రీ కారం లేకపోయినా ఒక కందపద్యంతో ప్రారంభించారు.

కం. వాణీ! కల్పననిశితో
హాణీ! ప్రగతి ప్రసూన హాసాంక్య లస
ద్వేణీ! కవితా సస్య
క్షోణీ! సృజనాధినేతృ సూక్తి శ్రేణీ!

ఈ పద్యం చదవంగానే తెలుగువారికి ఒక ఆశ్వాసారంభ పద్యం తలపులో నిలుస్తుందే కాని, కావ్యారంభం మనసులో మసలదు. అయినా కవిగారి శబ్దాలంకారప్రీతి అశ్వాసారంభ శిల్పాన్ని కావ్యారంభశిల్పంగా మార్చింది. మొదట ఉండదగిన వృత్తాన్ని రెండోస్థానంలో ఉంచింది. అంతేకాదు. అవతారికలో ఇష్టదేవతల నెందరినో కీర్తించే సంప్రదాయం ఉంది. కాని, రామనాధంగారు భారతినే తొమ్మిది పద్యాలలో (బ్రహ్మకు సంకేతంగా) వర్ణించారు. లక్ష్మీదేవిని స్తుతించటంలేదు కాబట్టి శ్రీ కారంతో ప్రారంభం చేయలేదేమో! అవతారికా సంప్రదాయాల్లో ఇదొక ప్రగతిశీల కల్పన!

అక్షరం కలిగించే నాదంమీద శ్రద్ధ ఉన్న కవి శ్రవణానందాన్ని కల్పిస్తాడు కవితలో. అది శబ్దసౌందర్యసంధాయకమైన మనస్సుని రమింపజేస్తుంది. నన్నయగారి అక్షరరమ్యతలోని రహస్యమదే. అర్థశక్తి, ఊహాశబ్దలత భావకల్పనకు ఊపిరితిత్తులుగా పనిచేస్తాయి. అవన్నీ కావ్యాత్మ అయిన ధ్వనిసిద్ధమైన రసాన్ని వ్యంజింపచేస్తాయి. ఈ కావ్యరచనాంగ సంవిధాన సార్థక్యాన్ని శిల్పమంటారు. ధ్వనిసంప్రదాయాన్ని అనుసరించి రససిద్ధిని కావ్యంలో కల్పించే నవ్యసంప్రదాయకవుల భవ్యమైన కవితా దృక్పథం ఆచార్య రామనాధంగారి కావ్యకవితా దృక్పథంగా జాలువారింది. మచ్చుకు ఈ పద్యంచాలు!

గీ. మనసు సారించి భావకల్పనము చేసి
శబ్దసౌందర్యమును ధ్వని గతము చేసి
శిల్పి రాతిని బొమ్మగా చెక్కినట్లు
పదముల స్రవింపజేతు కావ్యార్థ్రతలను

ఉపమాలంకారం కవి శిల్పదృష్టిని ధ్వనింపజేస్తుంది.

<u>నాటకీయత కంటె దర్శనీయత:</u>

ఆచార్య వేమూరి వేంకట రామనాధంగారు తమ కావ్యంలో నాటకీయతకంటె దర్శనీయతను ఎక్కువగా ప్రదర్శించారు. స్థిరచిత్రాలను వర్ణించే పద్ధతికంటె చలనచిత్రం వలె కంటికి కమనీయంగా కనపడే వర్ణనలు చేయటం దర్శనీయతలోని ప్రధానాంశం. ఉదాహరణకు ఈ క్రింది రెండు పద్యాలను గమనించవచ్చు. దక్షిణాఫ్రికానుండి నౌకాయానంద్వారా గాంధీజీ ముంబయిరేవు చేరిన ఘట్టంలో నౌకను వర్ణించిన పద్యం, నౌక దిగి వస్తున్న గాంధీజీ వర్ణనం ఇందుకు మచ్చుతునకలు.

కం. అది దక్షిణాఫ్రికాలో
మొదలై భారతమహాసముద్రపు శయ్యన్
కదలుచు ముంబయి రేవున
నొదిగెను పసిపాప తల్లియొడిలో పగిదిన్.

ఒక పసిపాప విశాలమైన శయ్యపై పొరలిపొరలి చివరకు తల్లిఒడిలో ఒదిగిపోయి పడుకున్నట్లు దక్షిణాఫ్రికానుండి వ్యాపించియున్న హిందూమహాసాగరంలో నావ అలలపై ఊగుతూ ఊగుతూ వచ్చి బొంబాయి రేవులో ఆగింది అని అలంకారసుందరంగా ఒక స్థిరచిత్రాన్ని అందించారు కవి.

నౌక నుండి గాంధీజీ దిగుతున్నారు. వీడియో కెమెరాలాగా కవి కలాన్ని సారించి వర్ణించారు. దిగేటప్పుడు గాంధీజీ భంగిమలన్నీ చలత్ సౌందర్యంతో దర్శనీయంగా కనులముందు కదలాడేటట్లు చిత్రీకరించటం ఈ వర్ణనంలోని దర్శనీయత.

సీ. అదిగొ ఆఫ్రిక ప్రవాసావాసమును వీడి
తిరిగి స్వదేశ మేతెంచినాడు
అదిగొ యాతడె దక్షిణాఫ్రికాలో రాజ్య
తిమిరాబ్ధి సేతువై యమరినాడు
అదిగొ చేతులునెత్తి యంజలి నీ ప్రజా
సందోహమునకు నొసంగువాడు
అదిగొ తొణకనట్టి యాలోకనమరంద
శీకరముల చల్వ చిల్కువాడు

గీ. అదిగొ ప్రక్కనె వెనుకగా నొదిగినడచు
కస్తురీబాయి, ధర్మవిస్తారుడైన
పతికి యచ్చమ్ముగా ధర్మపత్ని యామె
ప్రిదిలెడు నలంతి నవ్వుల పెదవిబోడి.

పద్యం ఎత్తుగడలో ఒక పోతనపద్యం ఒక పింగళి కాటూరుల పద్యం, ప్రబోధ కవితాశాఖలో ఒక సీసపద్య రచనావైఖరి మన మనస్సులో మెరుస్తాయి. ఉల్లేఖం అనే అర్థాలంకారాన్ని ఒడుపుగా వాడుకొనే నేర్పుకూడా కనిపిస్తుంది. అయినా అంతకంటె విలక్షణమైన ఒక వర్ణనాశిల్పం ఆ సీసంలో పొందుపరచారు కవి. గాంధీగారు కనపడగానే అతనిని గూర్చిన దక్షిణాఫ్రికాచరిత్రస్మృతులను రెండుపాదాలలో వర్ణించటం ఒక విశేషం. ఆ తరువాత గాంధీజీ నౌక దిగుతూ అక్కడి జనాన్ని చేతులెత్తి నమస్కరించే భంగిమను నిండుదనంతో కూడిన ఆయన చూపులనూ వర్ణించటం భారతీయ వాతావరణ స్మరణానికి గుర్తు. ఆ తరువాత ఆ మహాపురుషుని వెనుక ఉన్న ఒక మహాశక్తి కస్తురీబాయిని, సహధర్మచారిణిగా పరిచయం చేయటం మరొక యెత్తు. భారతరాజకీయాలలో ఆ దంపతులపాత్ర ఆదర్శపాత్రం. ఆ ఆదర్శవనితను వర్ణిస్తూ 'ప్రిదలెడు నలంతి నవ్వుల పెదవిబోడి' అనే చరణం విశిష్టపదసంయోజనం. నవ్వకుండా ఉన్నప్పుడు కూడా కొద్దిగా పైకి చిలికే చిరునగవులాగా ఎప్పుడూ పెదవులసౌరు కలిగిన దేహం కలదట కస్తురీబాయి! వాల్మీకి సీతనుకూడా ఇలా వర్ణించాడు. ఈ పద్యం కదలుతున్న మనుషుల చిత్రీకరణమేకాదు, ఆ మనుషులను చూస్తున్న ప్రేక్షకుల స్పందనల సంపుటీకరణం కూడా! ఇది దర్శనీయత అనే కవితాశిల్పం.

ఈ కావ్యాలోని జడచేతనాలైన అంశాలనన్నింటికీ జీవిస్తున్న స్ఫూర్తిని కలిగించే సంజీవని విద్య దర్శనీయత. ఇది ఈ కావ్యరసాస్వాదనకు కీలకసూత్రం. చరిత్ర కావ్యానికి సహజస్వభావంగా అమరే వర్ణనశిల్పం. ఇది ఈ కృతికి పరశువేది.

చరిత్ర ప్రసిద్ధికెక్కిన స్థలాలను వర్ణించే సందర్భాలలో ఆచార్య రామనాధంగారు అనుసరించే వర్ణనశిల్పం మరెంతో అందంగా ఉంటుంది. మచ్చుకు హస్తినాపుర వర్ణనం గ్రహిద్దాం. బ్రిటిషు పరిపాలనలో దాస్యాన్ని అనుభవిస్తున్న భారతరాజ్యసింహాసనాన్ని కవి వర్ణించేటప్పుడు సీసపద్యంలో దాని పురవైభవాన్ని క్రమంగా చెప్పి, ప్రస్తుత దీనస్థితిని ప్రస్తావించి వదలిపెట్టే ఒక రచనాశిల్పం పాటించారు. చారిత్రిక మహాకావ్యంలో నగర

సింహాసనవర్ణనం కూడా చరిత్రకావ్యశీలానికి అనుగుణంగా ఉండటం విశేషం. గమనించండి.

సీ. భరతవంశపు దినంకరుడు యుధిష్ఠిరు
నొగి దాల్చి ముచ్చటనొందు గద్దె
మౌర్యగుప్తాది రాణ్మణుల మాయలలూపి
యార్ష ధర్మవిలాసమందు గద్దె
ఆఫ్ఘను దుండగీండ్రదండదళ దోపిళ్ళ
భరియించు కన్నీరు బఱపు గద్దె
సమధర్మవర్తనశాల అక్బరు చక్ర
వర్తి సంగతి హితంబైన గద్దె

గీ. చివరికీనాటి కెచ్చటొ సీమనుండి
బయలుదేరి విశాల ప్రపంచమెల్ల
విస్తరించిన ఆంగ్లేయ విభులక్రింద
ఢిల్లి సింహాసనము దాస్య ధిక్కృతమ్ము

చార్త్రికకావ్యంలో సీసపద్యం ప్రబోధకవితాశాఖ పండించిన పారిజాతకుసుమగుచ్ఛంగా పరిమళిస్తూ ఉంటుంది. దాని వైభవాన్ని విలాసాన్ని ఉజ్జ్వలంగా ప్రదర్శించి రామనాథంగారు కావ్యానికి ఛందసౌందర్యాన్ని సమ కూర్చారు.

ఆచార్య రామనాథంగారిశైలిని గురించి ఒకటి రెండు మాటలు చెప్పాలి. వీరి కవితాధార ధారాళం. సుశిక్షితుడైన అశ్వికుడు గుర్రంమీద స్వారిచేస్తున్నట్లు ఛందస్సులను నడిపే నేర్పు రామనాథంగారికి సహజశక్తిగా రాణిస్తుంది. విశేషవృత్తాలను సందర్భౌచిత్యంతో వాడే విజ్ఞత వారికి కరతలామలకం. నడకలో తిరుపతివేంకటకవుల కవితాయుగంలోని ఆశుచాటుకవితాలక్షణ మిశ్రితమైన ఒక మధుధారవంటి మాధుర్యగుణం జాలువారుతూ ఉంటుంది. దానివలన పద్యం ఎత్తుకుంటే కుంటువడదు. పద్యంలో ఎన్ని వాక్యాలు ఒదిగి ఉన్నా సరళసంఘటనతో అవి అవిచ్ఛిన్నతతో సాగుతూ ఉంటాయి. చిన్నచిన్న వాక్యాలలో అందంగా అలంకారంగా చెప్పాలంటే ఆటవెలదులూ, తేటగీతలూ రామనాథంగారి ముంజేతి రామచిలకల్లాగా పలుకుతాయి. సామాన్యంగా కందాన్ని సూక్తిమాకందంగా వాడుకుంటారు కావ్యకర్తలు. కాని, రామనాథంగారు కందాన్ని కథార్థసంధానకంగానే ఎక్కువగా వాడుకున్నారు. ద్విపదను ఉపాఖ్యానాలను చెప్పటంలో రసదీప్తికి వాడుకోవటం ఒక విశేషం. ఇతివృత్తాన్ని హితంగా మితంగా చెప్పటానికి వృత్తాలను వివిధమైన ఎత్తుగడలతో, నిర్వహణలతో రచించారు రామనాథంగారు. ఎక్కడైనా ప్రత్యేకత ప్రదర్శించాలంటే వారు సీసాన్ని ఎత్తుకుంటారు. ఈ కృతిలో సీసం కవి వాగ్విలాసం!

ఒక ఘట్టాన్ని పరిశీలిస్తే ఈ సత్యం బాగా బైటపడుతుంది. గాంధీ నిర్యాణఘట్టాన్ని కవి కరుణరసబంధురంగా చిత్రించారు.

సీ. ఇతడు ఫకీరని యీసడింపింపొంద
పలికె శబ్దాబ్ధి చర్చిలు మనీషి
ఇక మిగులని ఆంగ్లహేయపదమ్ములు
ప్రల్ల మ్రోగించె వేవెల్లు ప్రభుడు
తికమకగా తన తెలివిని త్రిప్పెడు
వన్నెకాడితడని పల్కె స్మట్సు
తన ఆప్తమిత్రులే తమ రాజకీయ నై
తిక సంకలనలతో చకితులైరి

గీ. పరులు పండితులితరులు పలువిధముల
నెంచినా రాతనిని తమ యిచ్ఛకొలది
మతము నిరసించి హిందువై మసలెనంచు
ముసిలిముల ప్రక్క నేర్పుగా మొగ్గెననుచు.

చం. మనుజుడు కాడతండు జనమధ్యమునన్ దివినుండి జారి వ
చ్చిన యొకజ్యోతి, దేహము నశించిన పిమ్మటనైన, నారకే
మనలకు వెల్గు విచ్చుచునె మర్త్యజగత్తు నమర్త్యశోభలం
జొనిపెడు శాశ్వతమ్మయిన జోతి, కనుల్గలవారి చూపులన్.

గీ. భావితరములు నమ్మకపోవచ్చు
పుడమిపై నిట్టి మనుజుడు నడచెనన్న
నని వచించెను ఐన్‌స్టీను, అణుమహత్వ
శాస్త్రకోవిద ప్రథముడు, చకితమతిని.

కం. నభమున కిటుగ నభూతో
న భవిష్యతి యన్న తెలుగునన్ మనె గాంధీ
యుభయమునకె గురువైనటు
స్వభావసిద్ధ ప్రభాత సన్నిభ విభుడై.

స్వాతంత్ర్యోద్యమనాయకుడైన గాంధీజీ చరిత్రం ముగుస్తున్న మహోజ్జ్వల ఘట్టంలో ఆ మనీషిని గురించి పలువురు ప్రపంచ ప్రముఖులు తేలికగా, ఘనంగా పలికిన వాక్కులు సీసపద్యంలో చిత్రించారు కవి. పై నాల్గుపద్యాలూ గాంధీజీ నిందా ప్రశంసలే. అయినా, సీసపద్యం తొలిగట్టుమీద నిలుస్తుంది. ఆపైన తేటగీతి, ఆ తరువాత వృత్తం, ఆపై కందం, మనల్ని ఆకర్షిస్తాయి. ఈ క్రమం ఆ ఛందస్సుల శక్తులు కావు. కవి, వాటికి తాము కల్పించిన శక్తియుక్తులు మాత్రమే.

'స్వాతంత్రసిద్ధి' కావ్యంలో పఠితకు ఎబ్బెట్టుగా కనపడే లక్షణం ఒకటి ఉంది. అది కావ్యంలో ఆశ్వాసవిభాగం లేకపోవటం. ౨౫ శీర్షికలక్రింద ప్రధానాంశాలు ఉన్నాయి. ఆ ప్రధానాంశాల క్రింద మరికొన్ని ఉపాంశాలున్నాయి. గాంధీ భారతదేశాగమనంనుండి భారతలక్ష్మీరత్నహారం వరకు ప్రధానఖండమని కవి పేరుపెట్టారు. సువర్ణోత్సవ ఘట్టాన్ని ఉత్తరకాండ అని పిలిచారు. ఇది ఏ కావ్యసంప్రదాయానికీ సంబంధించని స్వాతంత్ర్యం. అయితే కథలో అనుస్యూతి కనపడుతుంది.

భావకవిత్వయుగంలో ఖండకావ్యానికి పట్టం కట్టబడింది. భావకవిత్వ పరిధిలోనుండి వెలువడి నవ్యసంప్రదాయవాదులు మహాకావ్య నిర్మాణంవైపు పయనించారు. అయితే, కొందరు భావకావ్యయుగ స్వభావమైన ఖండకావ్యాలను, లఘుకావ్యాలను కలిపి ఏకవాక్యత, సువిధాన శిల్పం కల కావ్యాలను నిర్మించే ప్రయోగాలు చేశారు. సౌందరనందనం, శ్రీమద్రామాయణకల్పవృక్షం, ఆంధ్రపురాణం, వందేమాతరం - ఇటువంటి నవ్యసంప్రదాయ కావ్యాలన్నీ ఈ శిల్పాన్ని పాటించినవే. అయితే వాటిల్లో ఖండాలో, ఆశ్వాసాలో ఉండేవి. వాటిమధ్య జరిగిన కథను పఠిత ఊహించవలసివచ్చేది. వేమూరివారు అంతస్సంవిధాన్ని అంగీకరించినా బాహిర నిర్మాణాన్ని త్రోసిరాజన్నారు. అందువల్ల ఈ కావ్యం కవిత్వంలో వ్రాసిన చరిత్రగా పైకి అనిపిస్తుంది. కాని, నవ్యసంప్రదాయ కావ్యనిర్మాణశిల్పాన్ని అంతర్గర్భితంగా అమర్చుకొని ఉంది. వచన కావ్యేతిహాసంలో ఇతిహాసకావ్యంలో ఆధునిక ప్రయోగాలు ఇటువంటివి ఇప్పుడు సాగుతున్నాయి. సి. నారాయణరెడ్డిగారి విశ్వంభర, మట్టీ-మనిషీ-ఆకాశం అలాంటివి. వచన కావ్యేతిహాస, ఇతిహాసకావ్యప్రయోగాల ప్రభావంతో పద్యచార్త్రిక కావ్యాన్ని నిర్మించిన ప్రత్యేకత ప్రక్రియాపరంగా రామనాథంగారికి దక్కుతుంది.

స్వాతంత్ర్యవీరానికి మరో మంచి ప్రయోగం:

నేను 1960లో 'వీరరసం' గ్రంథం వ్రాస్తూ అచ్యుతరాయలు చెప్పిన ౨౧ వీరరసభేదాలకు మరొక మూడు భేదాలను చేర్చి ప్రతిపాదించాను. అవి 1. స్వాతంత్ర్య వీరం, 2. మానవీరం, 3. యశోవీరం. ఈ మూడు ఆధునిక చార్త్రిక కావ్యాల్లో పోషించబడిన వీరరస భేదాలు. ఈనాడు చాలమంది కవులు, విమర్శకులు స్వాతంత్ర్యవీరాన్ని అభిమానరసంగా పోషిస్తూ తమ రచనలు చేస్తున్నారు. ఈ 20వ శతాబ్ది చివరలో వచ్చిన 'స్వాతంత్ర్యసిద్ధి' లో కూడా ప్రధానరసం స్వాతంత్ర్యవీరం కావటం నాకు ఆనందకరంగా ఉంది.

నేను చేసిన నవీనరసప్రతిపాదనకు ఉదాహరణప్రాయమైన మరొక నవీన మహాకావ్యం స్వాతంత్ర్యసిద్ధి. ఈ మహాకావ్యరచయిత ఆచార్య వేమూరి వేంకట రామనాథం గారు సహజంగా స్వతంత్ర వీరావేశం కలవారు. వారిగుండెలో మ్రోగే దేశభక్తి ఘంటారావం వినండి.

శా. ఆశావాదిని నేను. వెన్కపడి బాధ్యాక్రాంతమౌ నెన్నియో
దేశమ్ముల్ క్రమబద్ధరీతి నభివృద్ధిన్ జెంద యత్నించు సం
దేశాంభోనిధి ఐక్యరాజ్యసమితిన్ సేవించు నా హార్దికా
వేశోత్కర్షను మ్రోగు భారతశుభావిర్భూతి ఘంటాధ్వనుల్. .......⊗

## మోహనవంశి

మోహనవంశీగానము వినిపించి
మోదము కుత్పుమ మోహనకృష్ణా
మోమున చిరునవ్వు వెన్నెల విరియగ
అందెలు మ్రోగగ అందాలకృష్ణా.

శ్రావణమాసాన శుక్రవారమునాడు
దేవికి పుణ్యమె మణిదీపికయై
ముల్లోకములకు చల్లనివెలుగుల
వెదజల్లితివి వంశీకృష్ణా
నందయశోదల మందిరమందున
నవరత్నమలే దొరికినవీ
మందారమకరంద మధురిమలెన్నో
మాకు లభించెను ముకుందకృష్ణా

గోవులకై గోపాలుర కొరకై
గోవర్ధనగిరి నెత్తితివీ
గోపికాంతల మానసవీణలు
మ్రోగించితివి మురళీకృష్ణా
రాసక్రీడల రాధకు ప్రియమౌ
రాగమె మోహనరాగమే
ఆ రాగమె మా వీనులవిందై
వినిపించినది రాధాకృష్ణా
ధర్మరక్షణకై పాండవపక్షానట
పార్థసారథిగా మెలగితివీ
భగవద్గీతామృతమును బోధించి
జగద్గురువైతివి జయజయ కృష్ణా.

- చల్లా సత్యవతి
Matawan, NJ

## ఇంద్రచాపమో - ఈశుని హాసమో

మెరిసె నచ్చట రంగుల చాపం
విరియగానిట పూవుగ డెందం
సురలు రాల్చిన సుమముల వోలెన్
ధరకు రాలగ చినుకులు వేగన్
తరణి పంపగ తూర్పుగ కాంతుల్
మెరిసె నచ్చట రంగుల చాపం
విరియగానిట పూవుగ డెందం ...

నింగినేలల కలుపుచు వేగన్
రెంటి మధ్యన వంతెన వోలెన్
ఏడు వన్నెలు అందములొల్కన్
చిందులేయగ గుండియ లోనన్
ఇంద్రచాపము వెలసిన దదిగో
మింటి పైనట రమ్యము యగుచున్

భువన మంతయు తన పటమనుచున్
చిత్రమేసెనో దైవము యనగన్
పూర్వదిక్కుగ భానుడువెల్గన్
నీలిగగనము పైనట నవ్వన్
మేఘమాలలు సాగుచునుండన్
నింగినంటెడి తరులకు పయినన్ (పైగా)
ప్రక్క ప్రక్కన వెల్గెను అవిగో
జంటగానట ధనుసులు రెండు .....

స్వర్ణకాంతుల భానుడు నవ్వన్
నవ్వుపూవులు గగనము నిండన్
పొంగిపోయిన ఆకసమంతన్
రంగులెన్నియొ చూపినదనగా ..
పశ్చిమంబుగ తోచినవవిగో
కంటికింపుగ ధనుసులు రెండు ...
వలపు జూపుచు జంటగాపైన ....

ఈసుపొందిన మేఘము ఒకటి
కప్పె తానట భానుని బింబం
అందమొల్కుచు నిలిచిన చాపం
అబ్బురమ్మగ నయ్యెను మాయం
ప్రకృతవ్వగ కాంతివిహీనం

క్షణికమైనది జీవితమంచున్
అనుభవించుచు అందమునంతన్
కైతరూపున నిల్పుము యంచున్
ఇంద్రధనుస్సది చెప్పగ పాఠం
వేగతీసితి నేనట గంటం ....

దృశ్యమంతయు పాటగ మార్చన్
కలము తానట చిందులు వేయన్
పలుకు లిచ్చిన తల్లికి భక్తిన్
కరము మోడ్చగ ప్రకృతి నవ్వన్
భువనమంతయు వెలిగెను మరల
మేఘమాలలు సాగగ వడిగ
స్వర్ణభానుడు చూడగ కాంతుల్
తరుణి గుండియ పొంగగ ధాత్రిన్

- సుప్రభ

## ఎడబాటు

1. ఆకులురాలెడి కాలములో
నీరాకయె నిజమగుచో
వేసవినంతయు
నిర్లక్ష్యముగా నెట్టుదు
ఇల్లాలుయు నొక ఈగనువలెనే

2. ఏడాదికి అయినను
నీదర్శన మగుచో
నెలబంతుల నన్నియు
అలమరు కంతల లోనుంచి
తేలికనే గెంతింతునులే

3 శతాబ్దములే
నిదానమైనను
వ్రేళ్ళను లెక్కించి నైతు
"వేండిమాను" దేశములో నవి
ఊడిరాలువరకునూ

4. జన్మాంతముమైనను
నీ నా కలయిక నిశ్చయమగుచో
అవ్యయమగు నా ఆనందము
చవిజూచుటకై
రసహీనంబగు నీ అసువుల
నిముసములో వీడెదలే.

5. కానిమరి
కాలపయోనిధి
పరిమితి ఎరుగమిచే
అనుమానము
పెను భూతంబై
నను శంకాపీడిత
గావించునులే.

రాచకొండ నరసింహాశర్మ
LEBANAN, P.A.

# విక్రమా! స్వాగతం

కోయిలపాటల మాటున
తీయని భావనలు నింపి తేనియలొలుకను
హాయినొసంగగ విక్రమ
శ్రీ యము గలిగింపరమ్మ శ్రితవత్సలవై.

మావికొమ్మలను జేరి మారాకు సేవించి
మనసులలో చల్లదనము నింపి
శుకపికమ్ములతోడ సుందరోహలదోగి
దివ్యరసాళిలో దీపినొసగి
సెలయేటి నురగలా చిరుమువ్వరవళిగా
కదలాడి జగతికి ముదము గూర్చి
ప్రకృతియందాలతో ప్రాభవమ్మునుపొంది
నూత్నభావాల వినూత్నపరచి
భావమందున పరవశత్వము నొంది
గానఝురిలోన మాధురుల్ కలయబోసి
హృదయమందున ఆనందమధువులొలుక
విక్రమా! స్వాగతము నీకు వేగరమ్మ.

తొలి ప్రొద్దుపొడుపులో పులకరించిన మేను
సప్తవర్ణాలతో సాగినట్లు
సెలయేటి పరుగులో చిరుతేనె చిందగా
పలుకులో ముత్యాలు చిలికినట్లు
అమృతభాండమలెల్ల అధరాలలో నింపి
మెరిసెడు మోవియై మురియునట్లు
శీతలపవనాల సేదదీరిన భంగి
శృంగార రాణియై పొంగినట్లు
కనులకొలనులో కరుణమ్మ కరిగినట్లు
నడక చూడగ సోయగమడలునట్లు
విశ్వవిఖ్యాత వేదిక విస్తుపోవ
కదలివచ్చెను విక్రమ కావ్యకన్య.

- శేషం సుప్రసన్నాచార్యులు

**Choppadandi, AP**

(విక్రమ ఉగాది వెళ్ళిపోయినా పద్యాలు మధురంగా ఉన్నాయని ముద్రించాము... కి.ర.)

# 'నాన్నలదినం' శుభాకాంక్షలు

*నాన్నలదినం... అభిమతాల, అభ్యర్థనల, అభిమానాల గుట్టలోంచి బహిరంగానికొచ్చింది.........*
*నాన్న, నేను అభిరుచుల్ని కలబోసుకొని అనురాగంతో చెక్కిళ్ళు చేతులు కలుపుకొంటున్నాం........*
*విశ్వమోహిని సమ్మోహనంగా చూసి నవరాగాన్నందుకొంటూ ఓ కోరిక కోరుకోమంది.....*
*నాలో వెంటనే తెలియని సంతోషం... ముందుకొచ్చి ముకుళితహస్తాలతో నిల్చుంది.... అడుగుతోంది....*
*నాన్న సహచర్యమే సర్వస్వంగా భావించే అమ్మను వంచనతో క్రుంగదీయక...*
*నన్ను అరువుకోసం అమ్మేసి, అమ్మకు దూరంచేసే కసాయితనాన్ని హతమార్చి....*
*అమ్మ జీవితానికి ప్రమిద అయి, ప్రమోదాన్ని వెల్గించాలని...*
*నన్ను అక్కున చేర్చుకుని... వాళ్ళు నిమురుతూ నా కళ్ళలో కోటికిరణాల కాంతి నింపి...*
*ఒకరికొకరం ఆప్యాయంగా.. అభయాన్నిస్తూ అనునయాల వెల్లువలో తడిసిపోవాలని.....*
*నాన్న నాకొక పంచతంత్ర గ్రంథమై చిత్రవిచిత్ర కథలు విన్పించాలని.....*
*నాన్న.... నా ప్రపంచానికి పంచవర్షప్రణాళిక.... పంచసూత్ర నిర్మాత కావాలని.....*
*నాన్న, నేను విశాల విశ్వసంగీతపు విపంచుల మృదుమధుర గానలోహరులమైపోవాలని.....*
*నాన్న, నేను అమృతభరిత జీవితరహస్యతంత్రులై, శృతులై, స్మృతులై పోవాలని.....*
*నాన్నచెంతలో చింతలన్నీ మటుమాయమై... నాన్న సన్నిధి మించిన పెన్నిధిలేదని చాటుకోవాలని.....*
*నాన్న, నేను అపరంజికి ఆణిముత్యమతికినట్టు నాన్నలదినంలో అమరిపోవాలని....*
*తన్మయ తలంపులు నింపుకొంటూ.... పరువు ప్రతిష్ఠల ప్రతిరూపాలు కావాలని.....*
*నా జీవితనావకి ది క్సూచియై, అవరోధాలు, అవహేళనలకు గొడుగై వుండాలని.....*
*సంభ్రమాశ్చర్యాల సువాసనలతో నిత్యమూ పూచే మల్లికలు కావాలని....*
*ఒకరికొకరం ప్రాణం.. అనే భావన మాటల్లో కాక చేతల్లో నిలవాలని....*
*బడుగు బ్రతుకు కాదు... బడా బ్రతుకు అని వేనోళ్ళ కీర్తించాలని.. నా కోరిక తెల్పాను....*
*అన్న విని, విశ్వమోహిని నవ్వింది... ఒక్క కోరిక కోరుకోమంటే.. ఎన్ని కోరావు?!? అని ప్రశ్నించింది....*
*సప్తవర్ణాల మిళితం కాంతికిరణమైనపుడు..... సహస్రాభిలాషల సంకలనమే.. 'కోరిక' అన్నాను....*
*పుడమితల్లి పురుటినొప్పులు పడ్తూ, ఆక్రోశిస్తూ... ఆత్మీయత ప్రసవిస్తూనే సమాధానం అందించింది.....*
*అన్యోన్యమైన అనుబంధమే అన్నిటికీ మూలం.. అది కలకాలం వర్ధిల్లితే..*
*కోరికలెన్నయినా ఫలిస్తాయని ప్రవచించింది.*
*ఇది విన్న ఈ ధాత్రి ... ధాత్రికంతా ఈ వార్త చేరేసి జీవితాన్ని వసంతమయం చేస్తానంటోంది.....*
*సహేతుకంగా ఆలోచించి... సాలోచనతో సాంప్రదాయబద్ధులై...*
*హేతువాద నిదర్శనమై నిలవమని ఆశీష్షులనిచ్చింది....*
*'నాన్నలదినం' ఈ సువర్ణావకాశం.. స్వర్ణాక్షర లిఖితం కావాలని ఆకాంక్షిస్తూ.....*
*అభినందన చందనాలకు అభివందనాలతో అందిస్తూ...*
*'నాన్నలదినం' అంతఃకరణ కిరణాలు ప్రసారంచేసే ప్రతిభావంతమైన సుప్రభాతంగా భావిస్తూన్న*

- దోర్నాదుల సుబ్బమ్మ

**Nellore, AP,** ప్రస్తుతం **- Voorhees, NJ**

---

ఒక రాజకీయనాయకుడి ముఖం మీద ఎవరో ఆసిడ్ పోశారు. ప్లాస్టిక్ సర్జన్ దగ్గరికి వెళ్ళి ముఖం బాగుచేసుకున్నాడు. మీ ఫీజు మళ్ళీ కనపడినప్పుడు ఇస్తా అని చెప్పేసి వెళ్ళిపోయాడు. పొలిటీషియన్.

వారం రోజుల తరువాత పొలిటీషియన్ డాక్టర్ దగ్గరకు వెళ్ళాడు. అతని ముఖం ఎంతగా మారిపోయిందంటే డాక్టర్ అతన్ని గుర్తుపట్టలేక ఎవరు మీరు అనడిగాడు. అంతే, జేబులో డబ్బులు తడిమి చూసుకొని ఆనందంగా వెనుదిరిగాడు పొలిటీషియన్......

(డా. యశస్వి)

---

''ఈ పెళ్ళిచూపులకు అందరం వచ్చాం. అయితే పెళ్ళికొడుకు తమ్ముడికి ఇంటర్వ్యూ వుండడంవలన రాలేకపోయాడు.''

''దానిదేముందిలెండి. మీరు వెళ్ళేటప్పుడు క్యారియర్ కట్టి పంపిస్తాం.'' అన్నాడు అమ్మాయి తండ్రి.......

(పి.వి. రమణకుమార్)

---

మిత్రుడు సూర్యనారాయణమూర్తి ఒకరి గురించి మాట్లాడుతూ.

''అజ్జో వాడు దేవాంతకుడండీ బాబు, కోడిగుడ్డుకు జడేస్తాడు అని చెప్పాడు.

...... వీరభద్రరావ్ పమ్మి.

# రాళ్ళబండి అవధానం

- దూసి ధర్మారావు, తెలుగుజ్యోతి ప్రత్యేక విలేఖరి, Srikakulam, AP

అవధానం తెలుగు జాతికే జాతీయమైన ప్రక్రియ. ప్రపంచంలో ఏ ఇతర భాషలోనూ లేనిది. తెలుగు వాళ్ళకు మాత్రమే సొంతమైనది. 'అష్టావధాన కష్టావలంబంబన్న నల్లేరుపై బండి నడకమాకు' అని ప్రకటించిన తిరుపతి వేంకట కవుల దారిలో, ఈ శతాబ్దిలోనే అనేకమంది అవధానులు ఈ విద్యలో విశేషమైన ప్రతిభాపాటవాలు ప్రదర్శిస్తున్నారు. అష్టావధానం శతావధానం, సహస్రావధానం, ద్విగుణిత, షడ్గుణిత, అష్ట, శత, సహస్ర అవధానాలు చేస్తూ కంప్యూటర్లతో పోటీ పడుతూ ధారణశక్తిని ప్రదర్శిస్తున్నారు. ఈతరం అవధానులలో మాడుగుల నాగఫణి శర్మ, మేడసాని మోహన్, జానా మల్లికార్జున రావు, రాళ్ళబండి కవితాప్రసాద్ మొ॥వారు సుప్రసిద్ధులు. ప్రపంచ తెలుగు సమాఖ్య ఢిల్లీ మహాసభలలో బేతవోలు రామబ్రహ్మం అవధానాలమీద ప్రసంగిస్తూ పంచె లాల్చీ కండువా ధరించి తెలుగుదనం మూర్తీభవించవలసిన ఈనాటి అవధానం జెర్కిన్స్ వేసుకుని ఆధునికమైపోయిందని చమత్కరించారు.

రాళ్లబండి కవితాప్రసాద్ కృష్ణాజిల్లాలో సాంఘిక సంక్షేమ అధికారిగా పనిచేస్తూనే అవధానంలో చేసిన సాధన పండితులకు ఆశ్చర్యం కలిగించింది. ఆ సమయస్ఫూర్తి, వినయం, చమత్కారం, సరస సంభాషణా చతురత ప్రశంసనీయమైనది.

అవధానం ప్రారంభానికి ముందు అవధాని నీళ్ళు తాగారు. అప్రస్తుత ప్రాసంగికులు 'అవధానం ప్రారంభం కాకుండానే అవధానిగారు నీళ్ళు తాగేస్తున్నారు' అని చమత్కరించారు. వెంటనే అవధాని 'అవధానం మధ్యలో తాగితే మేమే నీళ్ళు తాగిస్తున్నామని మీరు అనుకునే ప్రమాదముంది. అందుకే ముందే తాగేస్తున్నాను''. అన్నప్పుడు సభ ఆనందంగా నవ్వుకుంది. అప్రస్తుత ప్రసంగం శ్రీమూర్తి 'అవధానిగారూ! అవధాన సభని మీరు సర్కస్‌తో పోల్చి పృచ్ఛకులందరినీ సింహాలూ, పులులూ, ఏనుగులూ, గుర్రాలూ అని చెప్పారు. మరి నన్ను ఎవరితో పోలుస్తారు ?'' అని మూర్తి అడిగితే ''సర్కస్‌లో అందరినీ నవ్వించడానికి ఓ ప్రత్యేకమైన పాత్ర ఉంటుంది. ఆ పాత్రే మీరు.'' సభ నిండుగా నవ్వింది.

## సమస్యాపూరణం

''కలువల్ పూచె వియత్తలంబున పవల్ కన్గొంటిరే సత్కవీ !'' కె. ఉమా మహేశ్వరరావు సమస్య ఇచ్చారు.

మ॥ చలితంబై, రసదీప్తమై, మధురమై, శశ్వద్విధానంబునై
కలయన్‌సాగు ఉపగ్రహావళిని, ఇక్కాలంబునన్ కాంచగా
తెలిసెన్ నవ్యకవిత్వ ధోరణి నహో ! దీపించె నా దృశ్యమే
కలువల్‌పూచె వియత్తలంబున పవల్ కన్గొంటిరే సత్కవీ !

ఆకాశంలో ఉపగ్రహాలన్నీ తిరుగుతున్నవి. నవ్యకవిత్వ ధోరణితో చూస్తే ఆదృశ్యం పట్టపగలే ఆకాశంలో కలువలు పూచినట్లు కన్పిస్తున్నది అని పూరించడం అవధాని సమయస్ఫూర్తిని తెలియజేస్తుంది. అయితే ఉపగ్రహావళి రసదీప్తంగా, మధురంగా, శాశ్వతంగా తిరుగుతున్నాయి అనేలాంటి పాదపూరణ కోసం ఏవో పదాలు వాడడం తప్పనిసరి అవుతుంది. ఆ పదాలు కూడా సందర్భోచితంగా ఉంటే పద్యం మరింత రక్తి కడుతుంది.

## దత్తపది

ఈ అంశం నిర్వహించిన మావుడూరి రఘురామయ్య హార్లిక్స్, మాల్టోవా, బూస్ట్, కాంప్లాన్ పదాలు వాడి పురాణ సంబంధమైన ఏదైనా సన్నివేశాన్ని చెప్పమన్నారు.

శా॥ కామ ప్లానమితమ్ములై హృదయమే కన్నీరుకార్చంగ, స
ప్రామాణ్యంబుగ శంభుసన్నిధిని, శుభ్రజ్యోత్స్న బూస్టాధ్వనుల్
తామైకూర్చె రతీ విలాపములు యందామాలటోవా గతిన్
సామర్థ్యంబున సూపె పార్వతి రతిన్ సంసార హార్లిక్సుధల్.

ఇంగ్లీషు పదాలను తెలుగులో వింగడించి ప్రయోగించి పద్యరచన చేయడం ఆహా! అనిపిస్తుంది. అన్వయ సౌలభ్యంతో ప్రసన్న మధురమైన పద్యం శ్రోతలను మరింతగా అలరిస్తుంది కదా!

## నిషిద్ధాక్షరి

ఇది అవధాని భాషా చాతుర్యానికీ కవన విన్యాసానికీ నిజమైన పరీక్ష. శ్రీకృష్ణుని మీద పద్యం చెప్పమని శ్రీ రమణయ్య (పృచ్ఛకులు) అడిగారు. అవధాని శ్రీ అని ప్రారంభించారు. తరువాతి అక్షరం 'కృ' ఉండకూడదని పృచ్ఛకులు నిషేధించారు. అవధాని 'దా' అన్నారు. ఇలా ప్రతీ అక్షరాన్నీ నిషేధిస్తూ ఉంటే పద్యం పూర్తి చెయ్యడం ఒక గొప్ప సర్కస్ ఫీటులాంటిది.

శ్రీ దాయక నీకేళిని
మోదాంతక దుష్టశతతి పూతన శప్తన్
నీదౌ రీథన్ వామజ
శోధాంతర శక్తి చేత చోద్యము కృష్ణా !

పద్య రచన బాగుంది. రూఢిలో లేని 'రీథన్' వంటి పదాలూ, వామజ శోధాంతర శక్తి వంటి అన్వయ కఠినమైన సమాసాలు శ్రోతలను అనుమానంలో పడేస్తాయి. అయితే ఛందో ప్రవాహానికి ఆనందించిన ప్రేక్షకుల కరతాళ ధ్వనులు ఈ విషయాలను కనిపించనివ్వవు.

## వర్ణన

'మల్లికార్జును'డు 'మేడసాని' దగ్గరకు వెళ్ళాడు. మల్లికార్జునుడి మెడలో 'నాగఫణి' మేడసానిని చూచి బుస్సుమంది. ఆమె భయపడి పక్కనే ఉన్న 'రాళ్ళబండి'ని గట్టిగా కౌగలించుకుంది. ఈ సన్నివేశాన్ని శార్దూలంలో చెప్పమని పృచ్ఛకుడుగా పాల్గొన్న ఈ రచయిత అడిగారు. ఇందులో నలుగురు అవధానుల పేర్లూ ఉండడం చమత్కారం అని అధ్యక్షులు సూచించారు.

శా॥ మల్లీశుండదె మేడసాని గడపన్ మన్నింపగా చేర, ఉ
త్ఫుల్లంబయ్యెడు రీతి 'నాగఫణి' యే ఫూత్కారమున్ సల్ప, సం
పల్లీలంబుగ రాళ్ళబండిగని శోభన్ కౌగలింప, ధీ
సల్లాపంబులు సాగె నాడు రసవత్సామర్థ్యమూహించుచున్.

మేడసానికి భయం పోగొట్టి, తనను శోభతో కౌగలించుకునేట్టు చేసి, రసవత్ సామర్థ్యం ఊహిస్తూ ఆమెతో సల్లాపాలు సాగించిన రాళ్ళబండి రసికావతంసుడే. ఈ పద్యం ప్రశంసనీయం.

## న్యస్తాక్షరి

పృచ్ఛకులు డా॥ ఎ. శ్రీరామ్మూర్తి, ప్రధాని వాజపేయిని భారతంలో కృష్ణుడుగా ఓ పద్యం చెప్పమని అడిగారు. అవధాని భారతంలో కృష్ణుడా? భాగవతంలో కృష్ణుడా? అని ప్రశ్నించారు. బ్రహ్మచారిని స్త్రీలోలుడైన భాగవతం కృష్ణుడుగా చెప్పడం చమత్కారం అవుతుందని అవధాని సూచించారు. రాజకీయజ్ఞుడైన భారతంలో కృష్ణునిగానే వాజపేయిని వర్ణించమని పృచ్ఛకులు నిర్ధారించారు.

చం॥ వదనము భారతాంగణపు భావములంగమనించు చుండు, శా
రద హృదిలోన జేర పరిరంభిత నవ్య పథానుగామియై
తదనుగుణంబునన్ హరియె దాంతిగ శాంతిగ వాజపేయిలో
కదలు బరప్రకాశపు వికాసము గూల్చెడు రీతి సత్కవీ !

పై పద్యంలో మొదటి పాదంలో 'శా', రెండవ పాదంలో 'ర', మూడవ పాదంలో 'దాం' నాల్గవ పాదంలో 'బ' అనే అక్షరాలుండాలని పృచ్ఛకులు నిర్దేశించారు. ఈ నాలుగూ కలిపి చదివితే 'శారదాంబ' అవుతుందని రసజ్ఞ ప్రేక్షకులు గ్రహించి చమత్కారానికి సంతోషించారు. మూడవ పాదంలో 'యతి' స్థానంలో దాం ఉండాలని పృచ్ఛకులు కోరడం, ప్రాస స్థానంలో

కూడా మరో 'ద' ఉండడం, పాదం ప్రారంభించడం అదే అక్షరంతో చెయ్యడం అవధానిని అల్లరి పెట్టలేదు. సరికదా సంతోషంగా సామాన్యుని అధిగమించ డానికి 'తదనుగుణం' అనే మాటను ఎంచుకోవడం గొప్ప సమయస్ఫూర్తి 'పరప్రకాశపు వికాసము గూల్చెడు రీతి' అనే దానికి 'పాకిస్థాను వారి గొప్పతనం నశించేట్టు' అని అవధానిగారే వివరణ ఇచ్చుకున్నారు.

### చిత్రగణితం

ఘంటానాదం అంశానికి బదులు 'చిత్రగణితం' నిర్వహించారు. 4 x 4=16 గళ్ళు అవధాని వెనకవైపు కనిపించకుండా ఉంటాయి. పృచ్ఛకులు ఎలా కూడినా 54 రావాలని చెప్పి, తను కోరినట్లు ఒక్కొక్క గడిలో అంకెలు చెప్పమని అవధానిని కోరారు. అవధానం పూర్తి అయ్యేలోగా అన్ని అంకెలు పూర్తి చేశారు. ఏ మూలగా కూడినా 54 వచ్చింది. సభవారి ఆనందానికి హద్దులేదు.

### ఆశువు

ఇటీవలి తుఫాను బీభత్సం మీద పద్యం చెప్పమని అడిగితే 'కూలిన పాకలో పశులకొట్టములో' అంటూ చెప్పిన పద్యం బాగుంది.

పత్తి రైతుల ఆత్మహత్యల మీద పద్యం చెప్పమన్నప్పుడు 'చిత్త మెల్లను అక్కటాయని జీర్ణమయ్యెను జీవితమ్ము అని సాగిన పద్యం ప్రశంసనీయం.

శ్రీకాకుళం జిల్లా వెనుకబడిందని ఎందుకంటారు ? అని అడిగితే

కరము కమనీయమైన శ్రీకాకుళమ్ము
ఎర్రదనమునెకాదు సాహిత్యమందు
కుర్రదనమును చూపెడి గొప్ప ప్రౌఢ
వెనుకబడలేదు ఈనేల వినుము హితుడ !

సాంఘిక సంక్షేమం ఓ గుర్రం. కవితా ప్రసాదం మరో గుర్రం. భిన్న దృక్పథాలుగల రెండు గుర్రాలూ లాగుతున్న రాళ్ళబండి రసాలబండి ఎలా అయింది ? అని ఈ రచయిత అడిగితే

గుండెలోపలి భావాలు కొసరి కొసరి
రెండు పక్కల లాగెడు లీల చూచి
పేర్ల రెండిటి పెట్టితి వేడుకలర
రమ్యమౌ రీతి ఈనాడు రాళ్లబండి.

తండ్రి రాళ్ళబండి రామకోటీశ్వర రావుగారి అడుగుజాడల్లో, ప్రసాదరాయ కులపతి శుశ్రూషలో అవధాన విద్యమీద ఆసక్తి పెంచుకుని అభ్యసించి ఆంధ్రదేశాన్ని అలరిస్తున్న రాళ్ళబండి కవితాప్రసాద్ నలభై ఏళ్లలోనే నాలుగువందలకు పైగా అవధానాలు నిర్వహించారు. 'నవరస నవావధానం' శతావధానంతో సహా అనేక అవధానాలు నిర్వహించిన రాళ్లబండి, సాహిత్యాభిమానులకు చిరకాలం తీపి జ్ఞాపకంగా ఉండే అవధానం చేశారు. సంస్కృత పండితులు ఆరవెల్లి ఆచార్యులవారు అధ్యక్షత వహించారు. వంశధార ప్రాజెక్టు సూపరింటెండెంట్ ఇంజనీరు శ్రీ వి.వి.యస్.ఎన్.మూర్తి పదవీ విరమణ సందర్భంగా ఆ సాంస్కృతిక విభాగం వారు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో శ్రీమూర్తిగారే అప్రస్తుత ప్రసంగం చేయడం విశేషం. స్థానిక సాహిత్య సంస్థ 'మహతి' రాళ్లబండిని సత్కరించింది.




**Lakshmi Nandiwada** M.D., F.A.A.P.
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9
Englishtown, NJ 07726

**Tel: (732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

**Prem A. Nandiwada** M.D., M.S.
Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9
Englishtown, NJ 07726

**Tel: (732) 625-0210**

267 Hobart Street
Perth Amboy, NJ 08861

200 Perrine Road, Suite 227
Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

''ఏమిట్రా రాముా, ఈ టర్కిష్ టవల్ యింత మురికి చేశావ్? టవలెప్పుడు శుభ్రంగా ఉంచాలని తెలీదా?'' అని దండించింది శారదాంబ.

''అదేమిటమ్మా, అలా అడుగుతున్నావ్? టవల్ శుభ్రంగా వున్నప్పుడు చేతులు మురికిగా ఉంటాయ్. చేతులు శుభ్రంగా వున్నప్పుడు టవల్ మురికవుతుంది. టవలెందుకూ, చేతులు తుడుచుకునేందుకు కదా.'' తన కుమారరత్నం లాజిక్‌కి ఏం జవాబు చెప్పాలో తోచలేదు శారదాంబకు. ..........................కె. వసుంధర.

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 15 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

Dr. VAIDEHI JONNA HAS SPECIAL TRAINING IN ADOLESECENT GYNECOLOGY

*Dedicated & Experienced Associates*

**DR. KALPANA REDDY KONDA, DR. VAIDEHI JONNA**
**&**
**DR. RAVI CHENNAPRAGADA**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**

**(732) 752-8442**

**2 D Auer Court**
**Willamsburg Commons**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

# ఎంకన్నా! ఎంకన్నా!! ఎంకన్నా!!

ఏడనున్నావురా! ఎంకన్నా! సూడరావేమిరా ఎంకన్నా !
పలుకులేమాయరా ఎంకన్నా! పిలుపు యినబడలేద ఎంకన్నా !
పట్టెనామము తీయరా ఎంకన్నా !
సక్కంగా సూసేవు ఎంకన్నా !
సెవిని పోగులు తీయరా ఎంకన్నా !
సిత్రంగా ఇనగలవు ఎంకన్నా ! || పట్టెనామము ||

ఇలలోన ముదుసలులు పిలిసేరు పదెపదే ఎంకన్నా!
మసకమసకగ సూపులానంగ సూసేరు ఎంకన్నా!
దూరమైపోతున్న తమ కన్న పాపలను సూడ ఎంకన్నా !
దూరాననున్న నిను ఆర్తిగా పిలిసేరు ఎంకన్నా !
మూసావు కనులను పట్టెనామము యెట్టి ఎంకన్నా !
మూసావు సెవులను పెద్దపోగులనెట్టి ఎంకన్నా !
ఎంతెంత సేరినా సూడవెపుడు మా వంక ఎంకన్నా !
ఎంతెంత పిలిసినా యిసుమంత యినుకోవు ఎంకన్నా ! || పట్టెనామము ||

ఎనక జల్మంలోని తాము సేసిన పాపాలు ఎంకన్నా !
ఈ జల్మంలోన తము కన్న పాపలే యనుకొని ఎంకన్నా !
తమ నిందసేసిరి పరనింద పాపమని ఎంకన్నా !
ఆవేదన సెందారు, ఆర్తిగా పిలిసేరు ఎంకన్నా !
తమ కన్న పాపలను నీ కంటి పాపలుగ ఎంకన్నా !
సూడరమ్మని వేడేరు సూసుకొమ్మని కోరేరు ఎంకన్నా ! || పట్టెనామము ||

పుడమిపై పాపలు ఎలుగెత్తి పిలిసేరు ఎంకన్నా !
కనుల నీరులనెట్టి కనుల ధారలుకట్టి ఎంకన్నా !
దూరాననున్న తమ కన్నవారిని సూడ ఎంకన్నా !
దూరమైపోతున్న నీ ఉనికి జాడలు సేర ఎంకన్నా !
మాయతో మము నెంతో కట్టివేసితివి ఎంకన్నా !
మమతానుబంధాలు తెంచుకోమంటివి ఎంకన్నా !
కరమానుబంధం పట్టి వదలదులే ఎంకన్నా !
కష్టాలగూటిలో సుకమయము సేయుమో ఎంకన్నా ! || పట్టెనామము ||

ఏడుకొండలమీద ఎత్తు సికరము మీద ఎంకన్నా !
బసచేసియున్నావు సేదతీర్చగరార ఎంకన్నా !
భరతభూమిలో నుండె మా కన్న వారిని ఎంకన్నా !
పై దేసములలోని మా కన్నపాపలను ఎంకన్నా !
కంటిపాపలలాగ కంటిరెప్పల లాగ ఎంకన్నా !
దయతోన సూడరా దయయుంచి యినుమురా ఎంకన్నా ! || పట్టెనామము ||

''సాయిలక్ష్మి''
Hamilton, OH


**All Smiles**

**General, Cosmetic & Implant Dentistry**

**VISHALI NANDIWADA, D.M.D.**

**High Quality Personalized Care**

**Hours by Appointment**

**24 Plaza 9**
**Englishtown, NJ 07726**
**(732) 431-2622**



**Usha Avva, M.D.**

Board Certified in Pediatrics

Specialized in Pediatric Asthma

New Patients Welcome

Most Insurances Accepted

**Middlesex Pediatrics**
908 Oak Tree Road, Suite C
South Plainfield, NJ 07080

**(908) 754-6556**

Flexible Hours for Working Parents
Evening and Weekend Appointments

# WORLD CLASS TRAVEL

**A FULL SERVICE TRAVEL AGENCY**

IATA ARC CLIA

**DOMESTIC & INTERNATIONAL AIR TICKETS**



**AMTRAK TICKETS & VACATIONS**



GOLF VACATIONS

**HOTEL & CAR RESERVATIONS**

**VACATION PACKAGES DOMESTIC & WORLD WIDE**

**DREAM CRUISES TO FIT EVERY BUDGET**

SKI PACKAGES



**VISA SERVICES & PASSPORT PHOTOGRAPHS ON PREMISES**

**SPECIAL GROUP RATES**

**INCREDIBLE SPRING BREAK PACKAGES**

**FOR YOUR CONVENIENCE WE ARE OPEN**

**MONDAY THROUGH FRIDAY**
**9AM – 6PM**

**THURSDAY 9AM-- 8PM**
**SATURDAY 8.30AM-3.00PM**

**1329 PRINCE RODGERS AVENUE**
**(ACROSS BRIDGEWATER COMMONS)**
**BRIDGEWATER**
**NEW JERSEY 08807**

**PHONE: (908) 722 8300 FAX: (908) 722 1990**

---

ప్రశాంతంగా మీ ప్రయాణం కొనసాగాలంటే, మీ విశ్రాంతి దినాలలో కులాసాగా గడపాలనుకుంటే మీ ప్రయాణసౌకర్యాల నిమిత్తం మా ఉపాధ్యక్షురాలు శ్రీమతి ప్రేమ రొద్దంను సంప్రదించండి.



# శక్తి

సీతాపురం నదికి అవతల వున్న గ్రామంలో ప్రజలు ప్రతి ఏట అమ్మవారి పూజను కన్నుల పండుగగా జరుపుకోవడం అలవాటు.

చలమయ్య అనే ఓ జాలరి నదిలో పడవను నడిపించి ప్రజల్ని ఈ ఒడ్డుకు ఆ ఒడ్డుకు చేర్చి నాలుగు డబ్బులు సంపాదించుకునే వాడు.

ఒక పర్యాయం అమ్మవారి పూజల్లో చలమయ్య పడవను ఒడ్డుకు చేర్చి కూర్చున్నాడు. ఓ సాధువు పడవలోనికి వెళ్ళి కూర్చున్నాడు. మరికొంత సేపటికి అమ్మవారి సన్నిధిలో ప్రదర్శన ఇవ్వడానికి ఓ గాయకుడు, నటుడు, నర్తకి, హరిదాసు కలసికట్టుగా వెళ్ళి కూర్చున్నారు. వారిలో సంభాషణ ప్రారంభమైంది, నటుడు "నా నటన చూసిన ప్రతి ఒక్కరూ ముక్కు మీద వేలేసుకుంటారు" గర్వంగా అన్నాడు. ఆ మాటలకి ఏమాత్రం ఓర్వలేని గాయకుడు నా కంఠధ్వనికి కఠిన శిలలు సయితం కరిగి నీరై పారుతాయి!అంతటి మహత్తర శక్తి ఉన్నది నా సంగీతంలో అన్నాడు. ఆ మాటలు విన్న హరిదాసు అందుకొని "నా కథ వినాలని కూర్చున్న వారికి అర్ధరాత్రి దాటినా కంటికి కునుకు రాదు! తల్లి ఒడిలో పసికందులు పాలు త్రాగడం మాని చెవులు నిక్కరించుకొని కథ వింటారు. అంతటి విలువైనది నా కథ" అన్నాడు. ఆ వెంటనే నర్తకి అందుకొని, "నా నాట్యం మీరు చూడలేదనట్లుంది. కాటికి కాపలా కాచుకొని కూర్చున్నవారు సయితం ముగ్ధులై చప్పట్లు కొడతారు!" అన్నది తర్కంగా. వారి తర్క ప్రపంచాన్నంతా సాధువు శాంతంగా విని లోలోన నవ్వుకున్నాడు. వారు సాధువుతో "అయ్యా! ఇప్పుడు మీరు మాలో వున్న కళాశక్తులు ఎటువంటివో విన్నారు గదా! ఎవరిలో వున్న శక్తి గొప్పదో తెలియజేయగలరా?' అన్నారు.

ఈ లోగా చలమయ్య పడపడం ప్రారంభించాడు. గాలి తీవ్రత ఎక్కువైంది. ఆ కారణంగా పడవ అటు ఇటు ఊగసాగింది. చలమయ్య అందరితో "అయ్యా! భయపడకుండా కూర్చోండి. మీ ప్రాణాలకి నా ప్రాణం అడ్డు" అని సమర్ధవంతంగా పడవ నడిపించడం ప్రారంభించాడు.

సాధువు "చూడండి బాబూ నేను ఎవరి శక్తినీ చులకనగా అంచనా వేయలేము. కారణం ఉదాహరణకి ఈ పడవ నడిపించే ఆ చలమయ్యను తీసుకోండి- తనొక నిరక్షరాస్యుడు. కాని మనలో వున్న ఈ శక్తులన్నింటిని ఓ చిన్న చిన్న కఱ్ఱ చెక్కలతో తయారు చేయబడిన ఈ పడవలో తన చాతుర్యం, శక్తితో విషజీవులుండే ఈ అగాధమైన నది. అవతల ఒడ్డుకు సురక్షితంగా దాటిస్తున్నాడు. ఆలాంటప్పుడు తనకు వున్న శక్తి దగ్గర మీ శక్తీ, నా శక్తీ ఏపాటిది?' అన్నాడు.

సాధువు మాటలు వారిని ఎంతో ఆలోచింపచేశాయి.

— ఆరుపల్లి గోవిందరాజులు




## NIRMALA AKKAPEDDI, MD

*Board Certified Internist*

**66 Sunset Strip, Suite 400**
**Succussana, NJ 07876**
**(973) 584-3545**

*Evening & Weekend*
*Appointments Available*
*Most HMOs are Accepted*
*On Staff at*
**Morristown Memorial Hospital**

## Kalanjali School of Dance

*(An Academy of Indian Classical Dance)*

Classes offered in Bharatanatyam, Kuchipudi Styles

**By**

**Smt. Sudha Devulapalli**

*Weekdays & Weekends*

**At Kendall Park & Edison**

**(732) 398-0849**

*Registration is now going on for beginners and advanced levels*

శ్రీమతి దేవులపల్లి సుధచే

భరతనాట్యం, కూచిపూడి పద్ధతులలో నృత్యశిక్షణ

కెండల్ పార్క్, ఎడిసన్, న్యూజెర్సీ లలో

# మధు కైటభులు

–గురజాడ సత్యకుమారి, Freemont, CA

''తాంబూలం ఇచ్చేశాను యిహ తన్నుకు చావండి'' అని అనిపించారు అగ్నిహోత్రావధానుల చేత గురజాడ అప్పారావుగారు. అలాగే పరమాత్మ ''నేను సృష్టి చేసేశాను, ఎలా చేసానో ఆలోచించి చావండి'' అంటున్నాడు. ఒక్కొక్కరూ ఒక్కొక్క విధానం చెప్తున్నారు. ప్రతి వాడూ పరమాత్మ ఇలాగే సృష్టి చేసాడు ఇదే కరక్టు అంటాడు. ఉపనిషత్తుల భాష వేరు, పురాణ భాష వేరు, శాస్త్రజ్ఞుల భాష వేరు. ముసలమ్మ కథల భాష వేరు. ఇంతకూ ఏదో విధంగా సృష్టి జరిగింది. జరిగిన దానికి వ్యాఖ్యానాలు మాత్రమే అన్నీను. ఎవ్వరూ సూటిగా విషయం చెప్పరు. అందరికీ వ్యంగ్యమే. వున్నది వున్నట్లుగా నేను చెప్తున్నాను అంటే ''నీవు చూసావా'' అంటారని. అందరూ డొంక తిరుగుడుగా చెప్తారు, పిల్లి కథలు, ఎలుక కథలు చెప్తారు. అందరి కథలలో నాయకులు దేవతలు రాక్షసులే. "Good guy, bad guy" పిల్లల భాషలో. దేవాసురుల పేర్లతో అవతారాల పేర్లతో రకరకాల కథలు. ''ప్రయోక్ష ప్రియాః దేవాః'' దేవతలకు పరోక్షంగా చెప్పడమే ఇష్టం అని వాళ్ళ తరఫున సిద్ధాంతం చేసేవారు. అలాటి కథే మధు కైటభుల కథ.

పరమాత్మ యోగనిద్రలో వుండగా అతని నాభినుండి కమలం ఉద్భవించింది. దానిలో బ్రహ్మ ప్రకటన మైనాడు. చుట్టూ అపార జలరాశి. ఆ సమయంలో బ్రహ్మనుంచి వేదాలను, తమోగుణ సంపన్నులయిన మధు కైటభులనే రాక్షసులు వచ్చి ఎత్తుకొని పోయినారు. పరమాత్మ హయగ్రీవ అవతారం దాల్చి వారిని చంపి వేదాలను తిరిగి బ్రహ్మకు తెచ్చిచ్చాడు. వాళ్ళతో ఎంతకాలం యుద్ధం చేసినా వాళ్ళు చావలేదుట. పరమాత్మ వాళ్ళను మీరు ఎలా చచ్చిపోతారు అని అడిగితే మేము నీళ్ళపై చావము, స్థిరమైన నేలపైనే మేము చచ్చిపోతాము ఆవిధంగా నీవే మాకు పోయిన సృష్టి సమయంలో వరం ఇచ్చావు అని వాళ్ళు చెప్పారు. అప్పుడు పరమాత్మ వాళ్ళను తన తొడలనే విశాలంగా పెంచి వాటిపై మధు కైటభులను వుంచి సంహరించాడు. కనుకనే భూమికి 'మేదిని' అనే పేరు వచ్చింది. అదే భూమిగా మారింది అని పురాణ కథ పుక్కిటి పురాణ కథ. ఈ కథ విన్నవారికి కొన్ని ప్రశ్నలు అడగాలనిపిస్తుంది. సృష్టి జరుగక ముందే ఈ రాక్షసులు ఎక్కడి నుంచి వచ్చారు? బ్రహ్మలాగే మీరు కూడా స్వయంభువులా స్వయంభువలైతే పరమాత్మ వీరి దౌష్ట్యాన్ని సమర్థంచినట్లే గదా?

ఛాందోగ్య ఉపనిషత్తులో ఇంకొక కథ వుంది. ఒకసారి దేవాసురులు యుద్ధం చేసారు. దేవతలు అసురులను జయించాలనే కోరికతో 'ఉద్గత్య' సహాయంతో యజ్ఞం చేసారు. అప్పుడు దేవతలు నాసికకు సంబంధించిన దేవతను 'ఉద్గీత' (ఓంకారంగా)ఉపాసన చేసారు. అప్పుడు అసురులు ఆ దేవతను పాపం అనే ఆయుధంతో పొడిచారు. అందువలన ముక్కు సుగంధాన్ని, దుర్గంధాన్ని కూడా పీలవడం మొదలు పెట్టింది. దేవతలు వాక్కును ఉద్గీతగా (ఓంకారంగా) ఉపాసించారు. అసురులు దానిని కూడా పాపంతో పొడిచారు. అందువలన వాక్కు సత్యం, అసత్యం కూడా పలుకుతుంది. ఈ విధంగా చెవులు, కళ్ళను కూడా చేసారు. మనస్సును కూడా దేవతలు ఉద్గీతగా ఉపాసిస్తే అసురులు దానిని కూడా పాపంతో పొడిచారు. అందువలన మనస్సు కూడా మంచి చెడు రెండు విషయాలను ఆలోచిస్తుంది. ముఖ్య ప్రాణాన్ని దేవతలు ఉద్గీతగా వుపాసిస్తే దానిని అసురులు ఏమి చేయలేక పోయారు. అది చాలా బలంగా వుంది. అందుకే ఆమరణాంతం జీవితో స్థిరంగా వుండి పోయింది. ఇది కథ.

ఈ రెండు కథలను పోల్చి చూద్దాం. ఈ రెండు కథలలో మధు కైటభులు, హయగ్రీవుడు, దేవాసురులు, ఉద్గీత ఇంద్రియాలు మనస్సు ప్రాణం ఇవి పాత్రలు.

మధు –తీపి, రుచికరమైనది. ఇష్టమైనది (నిఘంటువు) తేనె.

కైటభ – కట+ ఇభ చేదు. షడుచులలో ఒకటి.

ఇభ -- ఏనుగు.

కట్ – వెళ్ళు, కనిపించు. ఆవిధంగా కైటభ అంటే విపరీతమైన చేదు కటికి విషం అన్నట్లుగా చెప్పుకోవచ్చు.

మధు కైటభులు విష్ణుమూర్తి చెవులోనుంచి పుట్టినవారే. మంచి విషయాలు చెడు విషయాలు ఎప్పుడూ వినికిడి వల్లనే తెలుస్తాయి. ఒక విషయం గురించి వింటేనే, చూస్తేనే దానికి అలవాటు పడ్తాము. అది దుర్వ్యసనంగా మారవచ్చు, సద్విషయంగావచ్చు. జ్ఞానేంద్రియాలు కండ్లు, ముక్కులు, చెవులు, స్పర్శ, నోరు, మనస్సు. ఇవి ఎప్పుడూ మంచి చెడూ విషయాలను గ్రహిస్తూ వుంటాయి. బాహ్య జగత్తులోని విషయాలకు అంతరంగంలో లేదా బుద్ధిలో మేధస్సులో జరిగే తపస్సుకు ఆలోచనలకు ఘర్షణ తప్పదు. అదే దేవాసుర సంగ్రామం. ఈ సంగ్రామంలో అసురులకు గెలుపు సాధారణంగా జరిగే విషయం. ప్రాణానికి మంచి చెడు అనేది లేదు కనుక అది అసురుల దాడికి తట్టుకుంది అని చెప్పారు. వ్యక్తిలో వుండే ఆలోచన, బుద్ధి, భక్తి ఇవే హయగ్రీవుడు.

హయ్ – పూజించు, వెళ్ళు అని అర్థం

గ్రీవము – గొంతు, కంఠము

హయము – ఏడు సంఖ్యకు గుర్తు

బాహ్య ప్రపంచంలో వెళ్ళి చెడు విషయాలను అనుభవించే ఇంద్రియాలకు గుఱ్ఱానికి కళ్ళెంలాగా వేసి లాగి పట్టి వేధస్సుతో నిలిపి మంచి మార్గంలో పెట్టాలి. పూర్తిగా పతనమవుతున్న స్థితిలో చంపి వేయాలి అంటే అణిచి పెట్టాలి. వేదాలను ఎత్తుకొని పోవడం అంటే జ్ఞానాన్ని చెడు విషయాలపై పెట్టడం. ఐదు జ్ఞానేంద్రియాలు మనస్సు అహంకారం. ఇవే అన్ని అనర్థాలకు, జ్ఞానానికి కారణం. ఇవి మొత్తం ఏడు. అశ్వం అంటే ఏడు కనుక ఈ ఏడింటినీ అశ్వంలాగ కళ్ళెం వేసి లాగి వుంచి మన అదుపులో వుంచుకోవాలి. శ్రేయస్సు, ప్రేయస్సు అని రెండు మార్గాలు. మొదట్లో ప్రేయస్సులాగ మంచి ఆనందంగా కనిపించే విషయాలే చివరకు వినాశనానికి కారణ మవుతాయి. మొదట్లో కఠినంగా కనిపించినా చివరకు శ్రేయస్సును, క్షేమాన్ని ఇచ్చేవి కొన్ని. తియ్యగా వున్నాయని లడ్డూలు ఎక్కువగా తింటే జబ్బు చేస్తుంది. ఆనందాన్ని కలుగ జేస్తాయని జూదమాడితే, విపరీతంగా సినిమాలు చూస్తే అరిష్టానికి కారణ మవుతాయి. మధు కైటభులు ముందుగా మంచిగా కనిపించి ఆనందాన్ని ఇచ్చి ఇంద్రియ లోలత్వంలోకి దింపి వ్యక్తిని నాశనం చేసే మదించిన దుర్గుణాలలాటి రాక్షసులు. వాటిని మనం ఎప్పుడూ బుద్ధితో హయాన్ని కళ్ళెంతో లాగి పట్టినట్లు మంచి మార్గంలో పెట్టాలి. అప్పుడే మనం మంచి పనులనే సృష్టికార్యం చేయగలం. మనలో వున్న బుద్ధి పరమాత్మ కావచ్చు, గురువు కావచ్చు, సత్సంగం కావచ్చు, మంచి మిత్రుడు కావచ్చు, విద్య విజ్ఞానం కావచ్చు. సన్మార్గంలో పెట్టిన వారెవరైనా పరమాత్ములే. స్థిరత్వం కలిగి సత్కార్యాలు చేయడమే మేదిని.

ఈ విధంగా పరోక్షంగా చెప్పిన జ్ఞానాన్ని అన్వయించుకొని అమలులో పెట్టగల్గాలి. అప్పుడు తన్నుకు చావకుండా సద్విషయమనే తాంబూల సేవనం చేయవచ్చు. ★



# అనంతర ప్రబంధకాలంలో స్త్రీ

- సత్యవాడ (ఓగేటి) ఇందిరాదేవి, **Hyderabad, AP**

ప్రబంధకాలం వచ్చేసరికి స్త్రీ పాత్రలకి వ్యక్తిత్వం మృగ్యమైపోయింది. అష్టాదశవర్ణనల్లోని పుణ్యస్త్రీ వర్ణన తప్పదని చేసేవారు కాని - ప్రబంధ కవులు స్త్రీని పట్టించుకోలేకపోయినారు. సృష్టిలో సగమై తమ శరీరంలో అర్ధాంగమై వర్ధిల్లిన వనితలకు పురుషుల ప్రబంధాల్లో ఏమాత్రం విశేష ప్రతిపత్తి లేదు. అష్టాదశ వర్ణనలూ, తమ పాండిత్య ప్రకర్షా ఇత్యాదుల మీద దృష్టి నుంచిన ప్రబంధ కవులు స్త్రీని విలాస వస్తువుగానే పరిగణించారు. అయినా అక్కడక్కడ తమ విశేష వ్యక్తిత్వంతో నాయికలు ప్రస్ఫుటంగా ప్రత్యక్షమౌతూనే ఉన్నారు.

అనంతర ప్రబంధ యుగంలో స్త్రీ పాత్రలు మరింత క్షీణ దశవేపు పయనించటం జరిగింది. విశృంఖల భోగలాలసులైన రాజుల, తదనుయాయుల రచనలు ఒకదానికంటే మరొకటి అశ్లీలంలో అధిగమించినై. మితిమీరిన అంగాంగ, శృంగార వర్ణనలు వెగటు కలిగించే విరహ వేదనలు సాహిత్యమంతా అల్లుకుపోయినై.

విశ్వ శ్రేయఃకావ్యమ్ అన్న సూక్తి పాత మాటైపోయింది. కానీ మొదట్లో జగద్ధితమును కాంక్షించి విశ్వశ్రేయంకోసం రచనలు చేసిన ఋషి తుల్యులు స్త్రీకి యథోచితంగా స్థానమిచ్చారు. ఆ స్త్రీలు సజీవ పాత్రలై మన కళ్ళ ముందెప్పుడూ నిలిచి ఉంటారు.

ఆంధ్ర మహాభారతం ఆదిపర్వంలో, అడవిలో అల్లాడుతున్న దమయంతిని ఒక బోయవాడు రక్షించి కామిస్తాడు. ఈ విషయాన్ని ప్రబంధ కవులు కొన్ని పుటలకు తక్కువ కాకుండా అంగాంగ వర్ణనతో విప్రలంభ శృంగారంగా వర్ణించేవారు. కానీ ఆదికవి అయిన నన్నయభట్టారకులు ఒక్కముక్కలో విషయం చెప్పించేశారు. బోయవాడు దమయంతికి నిజహృదయం ఎరింగించాడు అనేశాడు అంతే. ఋషులకు గనక అంత ఔచిత్యం సాధ్యమైంది.

ఉభయ కావ్య ప్రౌఢి పాటించు శిల్పంలో పారగుడైన తిక్కన అజ్ఞాత వాసంలో సైరంధ్రి వేషంలో ఉన్న ద్రౌపదిని కీచకుడు ఆరాధించేటప్పుడు మాత్రం కాస్త వివరంగా వర్ణించాడు. ద్రౌపది మన్మధుని ఆరవ సాయకంలాగా వున్నదంటాడు కీచకుడు.

ప్రబంధ పరమేశ్వరుడైన ఎఱ్ఱాప్రెగ్గడ అరణ్య పర్వంలో సత్యాద్రౌపదీ సంవాదంలో ఉత్తమ వనితా లక్షణాలను వివరిస్తాడు. ఈ ఘట్టం మొత్తం భారతానికే మకుటాయమానం అని నా ఉద్దేశం.

పాండవ పట్టమహిషి అయి ఆగర్భ శ్రీమంతురాలై, అగ్ని సముద్భూత అయి తేజరిల్లే ద్రౌపదీదేవి ఎంత చాకిరీ చేస్తుంది. భర్తృసేవ భోజన భాజనాలు అశ్వశాలల, గజశాలల పని తీరుని సమీక్షించటం, ఆదాయవ్యయాలు అన్నీ పాంచాల రాజకుమారి పర్యవేక్షిస్తుందట. "పాండు నందనులు వారి సమస్త కుటుంబ భారాన్నీ, రాజ్య భారాన్నీ నాకప్పగించేసి నిశ్చింతగా ఉన్నారు. ప్రేమ చేత సేవ చేత భర్త అనురాగాన్ని పొందాలిగాని మందులూ మాకులూ పెట్టి సాధించలేము భర్త అనురాగాన్ని" అని సత్యభామకి చెపుతుంది ద్రౌపది - "ఇన్ని పనులూ చూసుకుని అత్తగారి సేవచేసుకుని చివరికెప్పుడో తెల్లవారుజామున నిద్రపోతాను" అంటుంది.

ఓహో ద్రౌపదీ !

ఇట్లా కుటుంబ జీవనాన్ని తర్వాత ఒక్క కవీ వర్ణించడేం. ఎంతసేపూ శృంగారం, సౌందర్యం ఇవ్వేనా? పైగా పదాల గారడీలు - ఒక కవి చెప్పిందే ఇంకొకరు మరోవిధంగా చెప్పటం - విసుగొచ్చేస్తుంది మనకి - కానీ ఇంత చర్విత చర్వణంలోనూ అక్కడక్కడా కొన్ని స్త్రీ పాత్రలు మెరుస్తూ కనిపించటం హాయిగా అనిపిస్తుంది.

మెల్లి మెల్లిగా మారుతూ వచ్చిన పరంపరలో ఉత్తరహరివంశంలో నాచన సోమనాధుడు ఊర్వశీ నరకాసుర సంవాదఘట్టంలో మొదటిసారి - అదీ బహుశా అవసరాన్ని బట్టిగాబోలు హద్దులు దాటాడు.

శృంగార నైషధంలో శ్రీనాధుడు దమయంతి వాక్చమత్కృతిని శతథావిశదం చేసి ఔరా! అనిపించుకున్నాడు. స్వయంవరానికి ముందు కన్యకాంతఃపురంలోకి ప్రవేశించి దేవతల్లో ఒకరిని వరించమని నలుడు అడిగినప్పుడు దమయంతి ఎంత చక్కగా మాట్లాడుతుంది ! ఆమె సౌందర్యాన్ని అద్భుతంగా వర్ణించినా - ఆమె వ్యక్తిత్వమూ శీలసంపదా సైతం మనలను ఆకట్టుకునేటట్లు తీర్చాడు శ్రీనాథుడు.

వరూధినీ ప్రవరులదింకొకరకం సంవాదం. మనుచరిత్రలో పెద్దన రస పిపాసులకొకింత ఎక్కువ ఆనందాన్నే కలిగించాడు హద్దులు దాటి - చివరికి వరూధిని ప్రవరుని కౌగలించి అధరంబాశించిందంటే - అది ఆ కాలంవారి శృంగారాభివ్యక్తికి అద్దంపట్టటమే -

వసుచరిత్రలో నేర్పంతా మంజువాణిదే. ఆ చెలియ శృంగారనైషధంలోని కలహంస చాతుర్యం పుణికి పుచ్చుకున్నది. తాను ప్రభావతీ ప్రద్యుమ్నంలోని శుచిముఖికింకాస్త చేర్చి నేర్పింది. అప్పుడంతా అదొక రచనా సుగంధం. హద్దు మీరీమీరని ఒకానొక మధ్యావస్థ స్త్రీల విద్యావైశారద్యమూ, గానకళాభిరుచీ కొండొకచో వర్ణించపబడినవి. కళాపూర్ణోదయంలో రమణులు విశిష్టవ్యక్తులు. వారిలో సుగాత్రి కలకాలమూ నిలిచేమగువ.

పాండురంగ మహాత్మ్యంలో పతిభక్తితోపాటు భగవద్భక్తి పెనవేసుకున్న ఇల్లాలు సుశీల ఎన్నదగినది. నిగమశర్మ అక్క గురించి సరే ! అందరికీ తెలుసు. కానీ తెలిస్తే బావుండుననిపించేది నిగమశర్మ భార్యగురించే.

కాశీ ఖండంలో మరొక సుశీల ఉన్నది. ఆ పిల్ల కూడా శ్లాఘనీయ చరిత - వేద పురాణ శాస్త్ర పదవీ నదవీయసియైన పెద్ద ముత్తైదువ రూపంలో అన్నపూర్ణాదేవి వ్యాసుడికి భోజనం పెట్టే ఘట్టమూ జేగీయమానవే. పారిజాతాపహరణంలో సత్యభామ చిత్రణ అభినందనీయం.

మలి ప్రబంధకాలం లేక అనంతర ప్రబంధయుగంలోకి ప్రవేశిస్తే అది నాయకరాజుల కాలానికి చెందుతుంది.

సాహితీ సమరాంగణ సార్వభౌముడైన కృష్ణదేవరాయల యొక్క తదనుయాయుల యొక్క పరిపాలనానంతరం తెలుగు సాహిత్యలక్ష్మి దక్షిణాదికి తరలి వెళ్ళి తంజావూరు, మధుర, చెంజ నాయకరాజులను ఆశ్రయించింది.

అదుగో అప్పుడే --

పుంఖాను పుంఖాలుగా ప్రబంధాలు, తండోపతండాలుగా గ్రంథాలూ నాయకరాజయుగంలో వెలువడినాయి. యక్షగానాలు, నాటకాలు, పదాలు, పద్యాల సర్కస్ ఫీట్లు ఒకటనన్ వలదెన్నిట జూడ నన్నిటన్. వాసికంటే రాశి పెరిగింది.

కుప్పపోసిన ఈ సాహిత్య రాశి మధ్యలో ధగద్ధగాయమానమై వెలుగొందే (నారీ) మణులు సైతం దర్శనమివ్వడం ఆనందదాయకం. రఘునాథ విజయరాఘవనాయకులు సంగీత, కవి పండిత పోషకులే కాదు. స్వయంగా కవులు.

నిద్ర లేవగానే రఘునాథుని సాహిత్య గోష్ఠి ప్రారంభం అయ్యేది. నామతీర్థం అవడానికి ముందరే ఆయన మెరుపుల మంచం మీద కూర్చుంటే బిరుదు పాత్రలు విజృంభించేవారు. రూపవతి పదచారికవినిపించేది. చంద్రలేఖ, శశిరేఖ నాట్యం చేసేవాళ్ళు. మరికొందరు రమణులు వాద్యాలు వాయించేవారు. కావ్యాల నించి మధుర ఘట్టాలు చదివి వినిపించేవాళ్ళు. విదుషీమణులు సమస్యాపూరణం చేసేవారు. వాతావరణమంతా కళాలలితంగా విలసిల్లేది.

బొక్కసాన అపార ధనరాశులున్నా సామాన్య ప్రజలు చాలా కష్టపడుతూనే వుండేవారు. అది వేరే విషయం అనుకోండి.

రఘునాధుని ఆస్థానమైన ఇందిరా మందిరంలో వెలుగొందిన కవిరాజు చేమకూర వేంకటరాజు. ఈయన ప్రతిపద్యం రసపుష్టిమయం. చమత్కృతి సంయుతం. జాతి వార్తా భరితం - తను రచించిన విజయవిలాస నాయికలైన ఉలూచి, చిత్రాంగద, సుభద్రలను జీవంతో చిత్రీకరించాడు. ప్రౌఢ, మధ్య ,ముగ్ధలకు వీరు ముగ్గురూ వరుసగా ఉదాహరణలు. తీయగ పంచదార వెనుదీయగ గ్రహింపుమనను ద్వితీయగన్ అంటూ ఉలూచి నోట తీపులొలికించే మాటలనిపించాడు. వేమరున్ మరున్ మరున్ మత్తకోకిలాదులన్ ఇంద్రోపల రోచి జూచి తలయూచియులూచి రసోచితంబుగన్ అంటూ "శబ్ద చమత్కారాలొలికించాడు. నరుగనరు గనరుగానరుగా?" అని సుభద్ర అర్జునుడిగురించి అతన్నే భోగట్టా చేస్తుంది.

అరచందమామనేలిన

దొరగానెన్నుదురు నెన్నుదురు బిత్తరికిన్

పరువంపు మొల్లమొగ్గల

దొరగాబల్కుదురు బల్కుదురు జవ్వనికిన్.

అని మొదలు పెట్టి అద్భుతంగా వర్ణిస్తాడు చేమకూర వేంకటకవి సుభద్రని. పల్కుదురేమో కానీ తంజాపురాంధ్రాధీశుల కాలంలో వనితలు రాజాస్థానాల్లో పదిలంగా కుదురుకున్నారు --

అప్పటిదాకా అడపాదడపా ఆస్థానాలకు వచ్చి వెళ్ళేవారు పడతులు. కానీ ఇట్లా రాజాస్థానాల్లో మహిళలు ఆస్థాన విదుషీమణులై నిల్చిన వైనం కనపడదు. రాజుగారు ఎంతటి సాహిత్య పోషకుడైనా రాజకవి అయినా పూర్వం స్త్రీలకి సభా ప్రవేశ మర్యాద యివ్వటం తప్ప ఆస్థాన విదుషీమణులను చేసి గౌరవించటం మృగ్యం -- మొల్ల శ్రీకృష్ణ దేవరాయల ఆస్థానానికి వెళ్ళి ఆయనమీద చాటు పద్యం చెప్పిందని అంటారు. సాక్షాత్తూ బుక్కరాయల కోడలైనా -- గంగాదేవి వంటి కవయిత్రి సహకవులైన నాచన సోమనాధాదుల సరసన ఆసీనురాలైందనటానికి దాఖలాలు లేవు. అంతకంటే ఆశ్చర్యం ఆంధ్రభోజుడైన కృష్ణరాయల కుమార్తె కవయిత్రి మోహనాంగి సైతం సభా ప్రవేశ గౌరవానికి నోచుకున్నట్లు లేదు. వీళ్ళు తెరచాటు నించి తమ కవిత్వాన్ని వినిపించేవారో లేక పురుష కవులెవరన్నా వారి కవిత్వాన్ని సభలో వినిపించే వారో ?

అనంతర ప్రబంధకాలంలో ఇట్టి దురదృష్టాన్నించి స్త్రీ బయటపడ గలిగింది. నాయకరాజైన రఘునాధునికి స్త్రీజాతి ఋణపడి ఉన్నది. శతాబ్దాల వెనకబడ్డ తనాన్ని తోసిపారేసి రెట్టింపు వేగంతో విజృంభించింది అతివ. విజయ రాఘవుని కాలం వచ్చేసరికి అంతఃపురమంతా సాహిత్య చర్చా కేంద్రమైంది. సభా భవనం, నాట్యమండపం, రంగ స్థలం అంతటా స్త్రీలే. నర్తకీమణులు రతనాల మేడలో కెంపురాళ్ళ అంచులున్న అరుగుమీద కూర్చుని నెత్తాలాడేవారట. (వాల్మీకి చరిత్ర - కట్టుకున్న భార్యలు కుమిలి పోవడమూ వుంది).

మొట్టమొదట నాటకాల్లో స్త్రీ పాత్రలను పురుషులే వేసేవారు. రఘునాధుడు స్త్రీలచేత స్త్రీపాత్రలు వేయించసాగాడు. "రంగస్థలాన్ని రామాలంకృతంబుగ నొనర్చి"నాడు.

మధురవాణినీ, రామభద్రాంబనూ పండితులు నగరింటి లక్ష్మీ సరస్వతులు అనేవారు. అయినా సరే తగు విద్వాంసులచేత వారిద్దరినీ పరీక్షింపజేసి తరచుగా వారి ప్రజ్ఞ నికషోపలమని తేల్చుచుండేవారు. రఘునాధుడు స్త్రీల సామర్థ్యం బహుధా ప్రకటితం కాకపోతే పురుష కవులు వారిని సభలోకి రానిస్తారామరి ?

కవులు విదుషీమణులకనేక సమస్యలిచ్చేవారు. మధురవాణి మాధుర్యైక్య ధురాంధ్ర కవితా సమ్మాన్య" అని బిరుదునొందింది. అట్టి కలవాణికి కనకాభిషేకం చేసిన రఘునాధుని ప్రశంసించి తీరవలసిందే.

చతుర మధురవాణీమ్ సమ్యగాకర్ణ్యయస్యాః

సదసిమధురవాణీ నామదత్తంత్వయైవ

సరసకృతి విధాయాం సాధుమేధా విశేషాః

అధిక పటురశేషాః అంబుజాక్షీషుసైషా

అని రఘునాధుని చేత ప్రశంసించబడిన ఆమె బిరుదనామం మధురవాణి. అసలు పేరు తేలీదు.

తర్వాతి ప్రముఖ వనిత ముద్దుచంద్రరేఖ. రాజబహూకృతములైన అనేక లాంఛనాలతో ఈమె పల్లకీలో వస్తుంటే ప్రత్యేకమైన ప్రక్రియని ప్రదర్శించేవారుట!!

"తీగెమెరుంగుల తీరుననిరుగడ

వరుస బంగారు పాపడలు మెరయ

బరపుగావల గొన్న భానుమండలముల

హరువున నపరంజి హరి గెలమర

మొగిలు మొత్తమ్ములు మోహరించిన రీతి

బ్రమ్ము సాంబ్రాణి ధూపమ్ములలర

విద్యావిశేషముల్ వేర్వేర వివరించు

హవణిక బిరుదు వాద్యములు మెరయ

వీర వేంకటరాయ పృథ్వీ మహేంద్ర

దత్త బహువిధ బిరుదముల్ దనరుచుండ

సమ్ముఖమ్మున నిల్చి యా ముద్దు చంద్రరేఖ

వివిధ విద్యలు వినిపించె వింతయనగ"

అనే పద్యం దొరికిందిగాని చంద్రరేఖ వివిధ విద్యలూ దురదృష్టవశాత్తూ మనకి తెలియటంలేదు - రామభద్రాంబ - చంద్రరేఖ నృత్యం చూసి పరవశురాలై ఒక శ్లోకం చెప్పింది.

ఇంత ప్రఖ్యాతి వహించిన ఈ స్త్రీ లలామ కావ్యం ఒక్కటి కూడా దొరక్కపోవడం మన దురదృష్టం.

రామభద్రాంబ కావ్యాలు మట్టుకు కొన్ని లభిస్తున్నాయి. ఆమె రచించిన రఘునాధాభ్యుదయం వల్ల చారిత్రకవిశేషాంశాలు తెలుస్తున్నాయి. ఆమె చంద్రరేఖని ప్రశంసిస్తూ చెప్పిన శ్లోకం ఇది.

అదాహతాయాం ప్రతి సీరికాయా మాలక్ష్యమాణా హరిణాయతాక్షీ

సాంధ్య ప్రభాసంస్థధనేసద్యః సాక్షాత్కృతోవాజనిచంద్రరేఖా

మనోజ్ఞ ముక్తామణి కంకణ ప్రభా భరేణ సాకం ప్రసవాంజలిం పురః

ఆదాత్తదానాట్య కళాధిదేవతా మనోహరారూపవతీవమానినీ !

తంజపురి ఆస్థాన తరళాక్షులంతా దాదాపు అష్టభాషాపండితులే. రామభద్రాంబ రఘునాధనాయకాస్థాన విభూషణం - అష్టభాషా కవయిత్రి. సంగీత కళాకుశలశత లేఖినీ సమసమయ లేఖినీ యాష్ట భాషాకల్పిత చతుర్విధ కవితాను ప్రాణిత సాహిత్య సామ్రాజ్య భద్రపీఠారూఢ.

ఇందిరా మందిరంలో దిగ్దంతులవంటి పురుష కవులతోపాటు సమాన స్థాయిలో కవయిత్రులూ వుండేవారు. అంత ఉన్నత స్థానంలో వారున్నా కావ్యాల్లో మట్టుకు భోగవస్తువులుగానే మిగలటం మన దౌర్భాగ్యం - కనీసం స్త్రీలు రచించిన కావ్యాల్లోనన్నా ఉన్నతమైన ప్రాముఖ్యమున్న స్త్రీ పాత్రలు లేకపోవడం శోచనీయం.

విజయ రాఘవుని కొలువు కూటం పేరు రాజగోపాల విలాసం. అందులో రూపవతి, చౌపదాలు, చంపకవల్లి, శబ్ద చూడామణి, మూర్తమాంబ జక్కిణి, రత్నగిరి దరుపదాలు, కోమలవల్లి కొరవంజి, లోక నాయకి నవపదాలు, శశిరేఖ, భాగీరథి పేరిణి, కొందరు మదన పదాలు నవరత్న మాలికలు

వినిపించేవారు.

రంగాజమ్మ విజయరాఘవ నాయకుని ఆస్థాన విభూషణం. ఈ ప్రముఖ కవయిత్రికి విజయరాఘవుడు కనకాభిషేకం చేశాడు. ఈమె రాజు మనసును గెల్చుకున్న జాణ. శృంగారరస తరంగిత పద కవిత్వ మహనీయ మతి స్ఫూర్తి'ని' అని ఆవిడే సగర్వంగా చెప్పుకుంటే మనమేం అనగలం? ఇంతే కాక రంగాజమ్మ రాజకార్య ధురంధర. విచిత్ర తర పత్రికా శతలిఖిత వాచి కార్థావగాహన ప్రవీణ - తత్ ప్రతి పత్రికా శత స్వహస్త లేఖన ప్రశస్తకీర్తి. అష్ట భాషా కవయిత్రి. ఇట్టి ప్రతిభా విశేషములున్న విదుషీమణి అయి వుండి కూడా తన రచనల్లో స్త్రీల విశిష్ట వ్యక్తిత్వం స్ఫుటం చెయ్యలేదు - యుగధర్మం ప్రకారం ఈమె నాయికలంతా శృంగార నాయికలే అయినారు.

కృష్ణాజమ్మ అనే ధిషణాధురంధర ఛందశ్శాస్త్ర పారంగత కూడా .విజయరాఘవమహీజాని ఆస్థాన విదుషీమణియే. చెంగల్వ కాళకవి కృష్ణాజీ యొక్క పాండిత్యాన్ని ప్రస్తుతించాడు. కానీ కీర్తనీయ గుణాలంబ అయిన కృష్ణమాంబ రచనలు మనకి లభ్యం కాకపోవడం చాలా దురదృష్టం.

తొలి యక్షగానాన్ని వ్రాసిన బాల పాపాంబ, భక్తి కావ్యాలను రచించిన తరిగొండ వెంగమాంబలు కూడా దరిదాపుగా ఆకాలంవారే - ఇంకో కవయిత్రి సౌందరి.

తంజావూరును పరిపాలించిన మహారాష్ట్ర రాజైన ప్రతాపసింహుడు గారవించు చిలకల కొలికి ముద్దు పళని ఎన్నదగిన ప్రౌఢకవయిత్రి. ఈమె రాధికాసాంత్వనం రచించింది. పురుషకవులు ఒకవేపు గంపల కొద్దీ శృంగార కవిత్వం వంపుతూంటే, స్త్రీనని నేనెందుకు వెనుకంజవేయాలి? అనుకున్నదేమో ముద్దుపళని తన కావ్యంలో అతివేలమైన శృంగారం ఒలికించింది - ధారాశుద్ధి శోభితమైన ముద్దు పళని రాధికా సాంత్వనం నశించిపోకుండా నిలిచింది. అక్కడికి కొంత నయమే.

తంజావూరులో నవరత్నమయమైన నాటక శాల వుండేది. ఇప్పటికీ అది చెక్కు చెదరలేదు. దాన్ని సంగీత మహలు అంటారు. నాల్గు గోడల మధ్య రంగస్థలాలే కాక బయట నాటకశాలలు కూడా వుండేవి. లీలావతి అనే స్త్రీ బయట నాటకశాలలో నటించే పడుచు. తంజావూరి నాయకరాజులకాలం అన్న సత్రాలకి ప్రసిద్ధి. తంతు మాత్రపు వాడైనా తంజావూర ఉపవాసం వుండరాదు అని ఆ రాజులు దయతో అన్న సత్రాలు కట్టించారు. ఒకసారి వంటశాలల్లో శ్రీరంగంనించీ శ్రీ రంగనాయకి వచ్చి వంట చేసిందని ఐతిహ్యం.

రంగాజమ్మ అనుకోకుండా కొన్ని పనికొచ్చే మాటలు రాసింది తన కవిత్వంలో. సోమరిపోతులైన బ్రాహ్మణుల మోసాలను చమత్కారంగా బయట పెట్టింది. కులకాంతలేయూరు. వలపులేయూరు అని భావిస్తుంది రంగాజమ్మ. ఆనాటి బ్రాహ్మణ ముత్తైదువలనూ తాంబూలమైనా వేసుకోలేనివారి అశక్తత మీదనూ చెణుకులు విసిరింది. ఎంత కరుణాళువులై తంజాపురాధీశులు భోజనాలు పెట్టిస్తున్నా బ్రాహ్మణుల బీదరికం బీదరికంగానే వుంటోంది తప్ప అభివృద్ధిలేదు. ఏ ఒకరిద్దరు రాజాశ్రితులకో తప్ప ధనం సమకూడలేదు.

"నగరింటి పెండ్లినాడైనా ఒక్క వక్క బద్ధలేసుకుని నమల రాదషవో" అని పోలుభట్ల ఎల్లమ్మను రంగావజ్జుల తిమ్మక్క అడుతుంది "నాకు వక్క బద్ధవక్కటి కొదువా? నిన్న మావారు సుక్కరారంనంతలో ఫిండి కూరకంచున్నుగాను గబిండి దెచ్చిరి పెళ్ళి పందిట్లో నోరు మెదలించవలెనంచున్న యిత తెచ్చుకతించున్నానంతే --" అని ఎల్లమ్మ గుండె తరుక్కుపోయేటట్లు సమాధానం చెపుతుంది. పండితులు త్వమేవ శునకః త్వమేవసూకరః అని తిట్టుకుంటారు. తన కాలం నాటి ఈ విశేషాలను రంగాజమ్మ తన రచనల్లో పొందుపరచినందుకైనా సంతోషిద్దాం.

ఆరోజుల్లో రాజులకెందరు భార్యలో ఎందరు ఉపపత్నులో, ఎందరు భోగస్త్రీలో చెప్పలేము. బిలబిల్లాడుతూ అంతా స్త్రీలే. ఈ అయోమయంలోనూ వారు విశేష కృషిచేసినందుకు అభినందనీయులు. ముఖ్యంగా స్త్రీల సాహిత్య

## శ్రీమద్వీరాంజనేయ మంగళాష్టకమ్

1.శ్లో॥ గౌరీ శివవాయు వరాయ అంజనీ కేసరి సుతాయచ
అగ్నిపంచక జాతాయా ఆంజనేయాయ మంగళమ్

2. వైశాఖే మాసి కృష్ణాయాం దశమ్యాం మందవాసరే
పూర్వాభాద్రా ప్రభూతాయ ఆంజనేయాయ మంగళమ్

3. పంచాననాయ భీమాయా కాలనేమి హరాయచ,
కౌండిన్యగోత్ర జాతాయ ఆంజనేయాయ మంగళమ్

4. సువర్చలా కళత్రాయ చతుర్భుజ ధరాయచ,
ఉష్ట్రారూఢాయ వీరాయ ఆంజనేయాయమంగళమ్

5. దివ్య మంగళ దేహాయ పీతాంబర ధరాయచ,
తప్తకాంచన వర్ణాయ ఆంజనేయాయ మంగళమ్

6. కరుణారస పూర్ణాయ ఫలా పూప ప్రియాయచ
మాణిక్యహారకంఠాయ ఆంజనేయాయ మంగళమ్

7. భక్తరక్షణ శీలాయ జానకీ శోక హారిణే,
సృష్టి కారణ భూతాయ ఆంజనేయాయ మంగళమ్

8. రంభావన విహారాయ తాడ్బందు పురవాసినే,
సర్వలోకైకనాథాయా ఆంజనేయాయ మంగళమ్
ఇతి స్తుత్యా హనూమంతం నీల మేఘాగత వ్యథాః

గుళ్లపల్లి లక్ష్మీకమలమ్మ
Wayne, N.J.




కృషి ప్రశంసనీయం - అనంతర ప్రబంధయుగంలో ప్రతి పాదితమైన స్త్రీల స్థానం తదనంతరకాలంలో శాఖోపశాఖలైంది. కవిత్వంలో వారు సభాస్థానంలో పాదం మోపుతూనే వామన మూర్తిలా విజృంభించారు. వారి సామర్థ్యాన్ని శతథా సహస్రథా చాటుకున్నారు. అవకాశమిస్తే చాలు అల్లుకుపోగలరని నిరూపించారు. రాయసంపు పడుచులై రాణకెక్కారు. - 'ముదితల్ నేర్వగరాని విద్య గలదే ముద్దార నేర్పించినన్' అనిపించారు. విదేశాలకి పయనించారు. నేటి నవనాగరిక సమాజంలో తెలుగు తరుణులు అనేక బాధ్యతలు నిర్వహిస్తూనే 'త్రైవిక్రమ స్ఫురణ వెలయించడానికి పైన చెప్పిన స్త్రీలే ఆద్యులు - వారిని సతతం సంస్మరించుకోవటం మన విధి -

**Matrimonials................................ Jun/Jul '00**

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

New Procudures for Advertising in Matrimonials: For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue. As the procedures are being changed from this issue, you will not find the ads ending with nos. 4- 6 in this Matrimonials, in the next issue.

**Coding: 1st ltr: Male or Female; Next two digits: Year, Next two digits: Month in which the ad appeared first. Next three digits: ID ; Next digit: No.times it appeared.**

**F00021263:** Reddy parents invite alliance for 26 year old 5'1" daughter, US citizen with a masters' degree, employed. Seek well educated boys with permanent US residency. Please respond with biodata to seenu55@aol.com,

**F00041272:** Seeking match for a 20 yrs. old girl, BE (Civil), Telugu Brahmin, 5', lives in India from brahmin boys. Please call (410) 435-0578 or write to S.P. Allamaraju, 6209 York Rd. Baltimore, MD 21212 for details.

**F00041282:** Seeking a match for a 26 yr. old innocent divorcee, MBA (Systems Management including computer programming) pursuing Ph.D. in management in SK. University, Anantapur. Preferably Kammas, Please call 011 91 8554 24567 with details and ask for Nagaraj.

**M99121004**: Seeking match for a 29 year old professional, male, telugu brahmin, 5'8" - green card hodler. Works as a systems manager at amajor consumer products company. Please contact at kuchibotlas@email.msn.com.

**M00041012**: Telugu brahmin parents invie correspondedce for their son, 6', 26 yrs., US raised citizen, computer professional, doing MBA (Finance) in a prestigious Univ. from Telugu brahmin, non-kousika gothra, fair, US raised/born professionals, include photo with bio.




**For all your beauty needs:**

***Facials, Waxing, Threading, Haircuts***

***Treatments include Galvanic (for dry skin, spots)***

***High Frequency (for dandruff, pimples),***

***Brushing (for deep cleansing, spots, oily skin)***

**Call Shamla at 732-238-1914**

***Very reasonable prices***

**Located in East Brunswick**


**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 TAYLOR RUN, HOLMDEL, NJ 07733
(732) 957-0404

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From________ (Month/Year) To________ (Month/Year) (New/Renewal)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ________ Last Name ________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Last Name ________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ________ Maiden Last Name ________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH ________ ________

ADDRESS: ________ Number Street Apartment No.

________ City State/Zipcode

PHONE: ________ Home (Member) ________ Office (Member)

________ E-Mail ________ Office Phone (Spouse)

OCCUPATION:________ Member ________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE:________ DATE: ________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Mr. Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windson, NJ 08550

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. *US post office do not redirect bulk mail.* When it is returned to us, it costs $0.50 each time. *Please send us your new address everytime you move promptly.*

Effective Date:________

Name:________

**New Adress**: Street:________

City, State, Zip:________

Phone & E -Mail:________

**Old Address**: Street:________

City, State, Zip:________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated

# ఎంతో అందంగా వుంది జయ

## శ్రీచంద్ర




మంగళ వాయిద్యాలు మ్రోగుతున్నాయి. రాజారాం తన ప్రక్కన పీటలమీద కూర్చున్న జయలక్ష్మి వైపు మురిపెంగా చూసుకుంటున్నాడు. పెళ్ళి కూతురు అలంకరణలో ముచ్చటగా వుంది జయ. సిగ్గో, చేరుకోగానే వంచిన తలఎత్తడం లేదు. 'ఒక్కసారి ఓరగా అయినా తనవేపు చూడేం? మరీ ఇంత సిగ్గా!' అనుకున్నాడు రాజారాం.

'పెళ్ళయిపోయింది. శోభనమూ అయిపోయింది. రాజారాంకి భూమిమీద కాలు ఆనడం లేదు. చక్కటి భార్య. అందునా అత్తమామలకి ఒక్కతే కూతురు. బంగారం లాంటి నాలుగెకరాల పొలం, పొలాన్నానుకుని విశాలమైన ఆరు గదుల ఇల్లు. పల్లెటూళ్ళోనయితేనేం, పొలం ప్రక్క నుంచే నేషనల్ హైవే. దగ్గర్లో వున్న పట్నం గాని పెరిగితే ఇంకొక పదేళ్ళలో ఎకరం అధమపక్షం పది, పదిహేను లక్షలు చేస్తుంది. అదనుచూసి ఇళ్ళస్థలాల కింద గాని అమ్మేశాడా, కోటీశ్వరుడయిపోవచ్చు. ఈ ప్లానంతా జయకి తెలియకూడదు. అమ్మో! తెలిస్తే ఇంకేమైనా వుందా? నువ్వెంత? నీ సంపాదనెంత? అని ఫోజు కొట్టెయ్యదూ! ఏదయినా భరించగలడు గాని, ఆడదాని ఆధిపత్యాన్ని సహించగలడా తను? అయినా తనకేం తక్కువ? తన తండ్రిపోయాక వచ్చిన ఆరు లక్షలూ ప్రస్తుతానికి అమ్మ పేరునే వున్నా ఒక్కడే కొడుకు గనక అవి ఖచ్చితంగా తనకే వస్తాయి. పట్నంలో వుంది కనుక తమ ఇల్లు కూడా ఆ రోజున పది లక్షలకి తక్కువ చెయ్యదు. సెంట్రల్ గవర్నమెంట్‌లో బంగారం లాంటి ఉద్యోగం తనది. జీతమూ ఎక్కువే. పై సంపాదనా ఎక్కువే. తనలాంటి భర్త దొరకడం జయకి మాత్రం అదృష్టం కాదూ!

పక్కకి తిరిగి అలిసిపోయి నిద్రపోతున్న భార్యని తట్టి లేపుతూ అన్నాడు. "ఏయ్ పల్లెటూరి పిల్లా! మొదటి రాత్రి నిద్రపోకూడదని మీ పల్లెటూర్లో నీకెవరూ చెప్పలేదా?" అని.

మామగారి డబ్బుతో భార్యని తీసుకుని హనీమూన్‌కెళ్ళొచ్చేసేడు రాజారాం. ఇంట్లో అడుగు పెట్టేసరికి చంకలో మూడేళ్ళ పసిపిల్లతో ఎదురయింది తల్లి అరుణమ్మ. తల్లికి ఆడ పిల్లలంటే మోజెక్కువని తెలును రాజారాంకి. ఇరుగు పొరుగు వాళ్ళ పిల్లల్ని ఆవిడ చేరదియ్యడమూ అతనికి మామూలే. అందుకనే పెద్ద పట్టించుకోలేదు. కాని ఆ రోజు రాత్రే బాంబు పేల్చింది అరుణమ్మ.

"రాజా! మీ నాన్నగారు పోయాక బొత్తిగా తోచడం లేదురా. నీకు కూడా పెళ్ళయింది కనుక నీ అవసరాలు ఇకమీదట మీ ఆవిడ చూసుకుంటుంది. నాకేం తోస్తుంది చెప్పు, అందుకని అనాధ శరణాలయం నుంచి ఈ పసిపిల్లని తెచ్చుకున్నాను. ఇంక మమత అదే ఈ పాప మన దగ్గరే ఉంటుంది" అంది.

అదిరిపడ్డాడు రాజారాం. "నీకేమైనా మతిపోయిందా అమ్మా? ఇంకొక ఏడాది ఆగితే మాకే ఒక పిల్ల పుట్టదా? ఈలోగా తొందరపడి ఆ లంపటాన్నెందుకు తెచ్చేవు? రేపే వెళ్ళి ఇచ్చేసిరా. "ఆజ్ఞ జారీ చేశేడు. అయితే అతనన్నట్టు అరుణమ్మ ఆ పిల్లని తిరిగి ఇచ్చెయ్యలేదు సరికదా, పదే పదే అతను ఆ విషయమై వత్తిడి చేస్తుంటే "పోనీ లేరా, నీ కిష్టం లేకపోతే మానెయ్యి. మీ నాన్నగారి

దయవల్ల నా దగ్గర ఆరు లక్షలున్నాయి. ఎలాలేదన్నా నెలకయిదు వేలు వడ్డీ వస్తుంది. దొడ్లో అద్దెకున్న వాళ్ళని ఖాళీ చేయించి అందులో నేనూ, మమతా వుంటాం" అని అల్టిమేటం ఇచ్చేసింది.

"ఇదెక్కడి గోల?" మతిపోయింది రాజారాంకి. ఇల్లూ, డబ్బూ నాన్నగారి స్వార్జితం. ఆయన పోతూ పోతూ అన్నీ అమ్మ పేరున పెట్టేరు. ఈవిడ అంతా ఆ అనాధ పిల్లకి రాసిచ్చినా ఇచ్చెయ్యగలదు. ఏదయినా తెగేదాకా లాగకూడదు అనుకున్నాడు.

"సరేలే నువ్వంత పట్టపడితే నేను మాత్రం ఏం చెయ్యగలను? ఈ మాత్రానికి నిన్ను వేరు పెట్టేననే చెడ్డపేరు నాకెందుకు? ఇంట్లోనే వుండండి" అని తప్పుకోబోయేడు.

అయితే అరుణమ్మగారు మాత్రం అలా వదలలేదు. "ఇంత ఇష్టంలేని వాడివి రేపు నేను పోతే ఈ పిల్లని రోడ్డుమీదకి గెంటవన్న నమ్మకం ఏమిటి? నిజంగా నేనీ ఇంట్లో వుండాలనే అనుకుంటే, నువ్వూ, జయ కలిసి మమతని దత్తత తీసుకోండి"

జయరాంకి తల తిరుగుతోంది. తల్లెందుకింత పట్టువిడుతోంది. నిజంగా తన ఉద్దేశం అదే. తల్లెన్నాళ్ళు బ్రతుకుతుంది? తరవాతాపిల్ల నెలాగో ఏదో ఒక అనాధాశ్రమంలో చేర్పేద్దామనుకున్నాడు. కానీ ఇలా ఎదురు తిరుగుతుందనుకోలేదు. "నన్నాలోచించుకోనీ" అని అప్పటికి బయటపడ్డాడు.

వారం రోజుల తరువాత ఒక రోజు ఉదయాన్నే తలంటుకుని తయారై వచ్చిన జయ రాజారాంని నిద్రలేపింది. "లేవండి తొందరగా. అవతల బ్రాహ్మడూ, పెద్ద మనుషులు వచ్చి కూర్చున్నారు" అంటూ.

బయటికొచ్చి చూసి తెల్లబోయేడు రాజారాం దత్తతకి అన్ని ఏర్పాట్లూ పూర్తి చేసుకుని రాజారాం కోసమే ఎదురుచూస్తున్నారందరూ. భార్యని చెయ్యిపట్టి పక్కకి లాగి "నువ్వు కూడా ఏమిటి? అమ్మతో పాటు నీకూ పిచ్చెక్కిందా?" అన్నాడు సీరియస్‌గా.

"పోనిద్దురూ ఇప్పుడు గొడవపడితే ఏం లాభం? అయినా ఒక్కపిల్ల తిండికీ, బట్టకీ ఏమంత ఖర్చయిపోతుందని వద్దంటున్నారు?" వీరకుచ్చిళ్ళు సర్దుకుంటూ తేలికగా అంది జయ.

తల పట్టుకుని కూర్చున్నాడు రాజారాం. ఇప్పేడింతమందిలో గొడవపడితే, లోకుల దృష్టిలో తల్లి అనాధపిల్లని ఉద్దేరించే దేవత, తాము అడ్డువడ్డ రాక్షసుడు అయిపోతారు. అయినా తన తల్లసలే మొండిఘటం, తను కాదన్నాడన్న కోపం కొద్దీ ఇల్లూ, డబ్బూ ఆ పిల్ల పేర రాసేసి, వచ్చినవాళ్ళచేత సాక్షి సంతకం పెట్టించేసినా పెట్టించెయ్యగలదు. జయ చెప్పిందే నిజం. ఏదో ఇంత తిండివడేస్తే అదే పెరిగి పెద్దవుతుంది. అయిష్టంగానే వళ్ళు కొరుకుతూ లేచి దత్తత స్వీకారానికి తయారయ్యేడు.

ఏడాది గిర్రున తిరిగింది. జయ, అరుణమ్మ కలిసి లక్షణంగా అక్షరాభ్యాసం చేసి మరీ మమతను స్కూల్లో వేశేరు. దత్తత అయిన దగ్గర నుంచి జయ మమతకి కన్నతల్లే అయింది. వాళ్ళిద్దరి ముద్దూమురిపాలతో ఆ పిల్ల మహారాణిలాగే పెరుగుతోంది. అయితే రాజారాం పిలిస్తే మాత్రం మమతని అత్తగారికిచ్చేసి వెంటనే భర్త దగ్గరకొచ్చేసేది జయ. ముందు అతని అవసరాలు చూసేకే మిగిలిన విషయాలు పట్టించుకునేది. అది రాజారాంకి సంతృప్తిగానే వున్నా మమతనంత ముద్దు చెయ్యడం మాత్రం సహించలేకపోయేవాడు.

ఇప్పుడు జయ నిండు చూలాలు. పాపో, బాబో పుడితే వాళ్ళే ఆ పిల్లని దూరం పెడతారు. ఎంతయినా సొంతవాళ్ళు సొంతవాళ్ళే కదా! అనుకున్నాడు రాజారాం.

ఆ రోజు ఆదివారం. జయ మమతకి స్నానం చేయించి ముస్తాబు చేస్తోంది. అరుణమ్మగారు వంటింట్లో టిఫినుకి సన్నాహాలు చేస్తున్నారు. రాజారాం డ్రాయింగ్ రూమ్‌లో తన కాలేజీ స్నేహితుడు చలపతితో మాట్లాడుతున్నాడు.

"అప్పుడు నువ్వు మీ ఊళ్ళో ఏదో ప్రేమాయణం వెలగబెట్టేవు కదా! నిరుద్యోగపర్వంలో ఖాళీగా వుండకుండా, అదేమయింది?" నవ్వుతూ అడిగేడు రాజారాం.

"అదా! ఆ అమ్మాయి బాగుంటుందిరా. నాకెలాగా ఉద్యోగం రాలేదు. మా నాన్నకున్న రెండెకరాలూ, వాళ్ళకున్న అయిదెకరాలూ మొత్తం కలిపి సాగు చేసుకుంటే జీవితం గడిచిపోతుందనుకున్నాను. తను కూడా మంచి వయసులో వుందేమో ఆవేశంలో హద్దులు కూడా దాటేసేం. ఇంతలో మా బంధువొకాయన కూతురికి ఎక్సిడెంట్‌లో కాలు పోయింది. మామూలుగా అయితే మాలాంటి వాళ్ళవేపు కన్నెత్తి కూడా చూడని ఆయన, కూతురిచ్చి కొడుకుతో సమానంగా ఆస్తిలో వాటా కూడా ఇస్తామని, ఇక్కడున్న పొలం అమ్మేసుకుని రమ్మని కబురు పెట్టేరు. వాళ్ళకున్న ఫేక్టరీలు, షేర్లు, బంగళాలూ అన్నీ కలిపితే ఏలా లేదన్నా నా వాటాకి ముప్పై, నలభై లక్షల ఆస్తి వస్తుంది. వెంటనే అవకాశం అంది పుచ్చుకున్నాను. ఎగిరిపోయాను" తను కూడా నవ్వుతూ అన్నాడు చలపతి.

"మరి నువ్వు ప్రేమించిన అమ్మాయి ఊరుకుందా?" కుతూహలంగా అడిగేడు రాజారాం.

"ఊరుకోలేదు. ఏడ్చింది. నువ్వు కూడా కడుపు తీయించుకుని ఇంకో అమాయకుడికి వలెయ్యి" అని చెప్పేను.

స్నేహితులిద్దరూ పెద్దగా నవ్వుకున్నారు.

టిఫిన్ ప్లేట్లు పట్టుకుని ఆ గదిలోకి ప్రవేశించిన జయక్కి గుమ్మం దగ్గరే స్థాణువులా నిలబడిపోయింది.

"రా! జయా!' అక్కడే ఆగిపోయావేం? ఇతను చలపతని నా కాలేజీమేట్. ఆమె నా భార్య

ఆంధ్రజ్యోతి సచిత్రవారపత్రిక
తెలుగు కళాసమితి (న్యూజెర్సీ)
రాజాలక్ష్మీ ఫౌండేషన్ (మద్రాసు)
సంయుక్తంగా నిర్వహించిన
1997 కథల పోటీలో
సాధారణ ప్రచురణకు ఎంపికైన కథ

జయ" అంటూ చలపతి వైపు తిరిగి తెల్లబోయేడు రాజారాం. రెప్ప వెయ్యకుండా జయవైపే చూస్తూ నిలుచుని వున్నాడు చలపతి.

జయ చేతిలోని ప్లేట్లు భళ్ళుమని శబ్దం చేస్తూ కిందపడిపోయాయి. కసాయివాడిని చూసిన మేకలా 'అత్తయ్యా!' అంటూ కేకపెట్టి నేలమీద కూలబడిపోయింది జయ.

అరుణమ్మ పరుగెత్తుకుని వచ్చింది. పిచ్చిదానిలా శూన్యంలోకి చూస్తున్న జయ భుజంమీద చెయ్యేసి "ఏం జరిగింది జయా!" అంది ఆత్రంగా.

"వాడు... ఆ చలపతి... ఆయన స్నేహితుడు" మాటలు పేర్చుకుంటూ అంది జయ. తిరిగి చూస్తే స్నేహితులిద్దరూ అక్కడ లేరు. చప్పన కోడల్ని పొదివి పట్టుకుని కూర్చుండిపోయింది అరుణమ్మ.

నిప్పులు కక్కుతూ ఇంటికి తిరిగివచ్చేడు రాజారాం. గోడకానుకుని అలాగే కూర్చుని వున్నారు జయ, అరుణమ్మ. అరుణమ్మ ఒళ్ళో మమత కూర్చుని వుంది.

"ఛీ ఇంకా ఇక్కడే వున్నావా? ముందు బయటికి నడు" అరుస్తూ వచ్చి జయ చెయ్యి పట్టుకోబోయేడు రాజారాం.

"ఆగు" తీవ్రంగా హెచ్చరించింది అరుణమ్మ. "జయ వంటిమీద చెయ్యేశావా జాగ్రత్త!"

"నీకు తెలీదమ్మా ఇదెంత పాపిష్టిదో..."

"నీ స్నేహితుడికన్నా పాపిష్టిదా?" మధ్యలోనే ఆపింది అరుణమ్మ.

"అయితే నీకన్నీ తెలుసన్నమాట. తెలిసే ఈ ఛండాలవుదాన్ని సమర్థిస్తున్నావా?"

"నోర్ముయ్" ఆవేశంగా లేచి కొడుకు చెంప ఛెళ్ళుమనిపించింది అరుణమ్మ. "ఎవరిదిరా ఛండాలం? నీదా, జయదా? ఇంతవరకూ వచ్చింది కనుక అసలు జరిగింది నీకు చెప్తాను విను. నువ్వు

నార్తులో పల్లెటూళ్ళో చేసిన నిర్వాకం నాకు తెలియదనుకోకు. మీ నాన్నగారు అర్ధంతరంగా గుండెపోటుతో చచ్చిపోతూ మనవల్ని చూసుకోలేదని మధనపడినప్పుడు కూడా నువ్వు నీ కొడుకు గురించి మాకు చెప్పలేదు. ఒకరోజు నీ గది తుడుస్తూ వుంటే ,చింపేసిన ఉత్తరం ముక్కలు కనిపించేయి. ఈ పిల్లాడు చచ్చిపోతాడు అన్న వాక్యం కనిపించి అన్ని ముక్కలూ ఒకచోట చేర్చి చదివేను. నిన్నే నమ్మి సర్వం అర్పించిన ఆ అనాధ పిల్లని మోసం చెయ్యడం తగదని, నీకు ఎన్ని ఉత్తరాలు రాసినా జవాబు రాలేదని. ప్రస్తుతం నీ కొడుకు జబ్బు పడ్డాడని, స్కూలు మాస్టరయిన తను జాలిపడగలడే గాని వైద్యం చేయించలేడని, నెలకొక్క నాలుగు వందలు పంపితే వాళ్ళు బ్రతుకుతారని, లేకపోతే అన్యాయంగా ఆ పిల్లాడు చచ్చిపోతాడని అందులో రాసుంది. నిర్ఘాంతపోయాను. నిన్నడిగినా నువ్వు నిజం చెప్తావనే నమ్మకం నాకు కలగలేదు. అందుకే తీర్థయాత్రలనెపంతో ఉత్తరదేశం బయలుదేరాను. తిన్నగా ఆ అడ్రసు పట్టుకుని వెతుక్కుంటూ వెళ్ళేను. అంతదూరం వెళ్ళి నేను అందుకోగలిగింది ఇదుగో నీ భార్యా, కొడుకు ఫొటో మాత్రమే" కొడుకు మొహం మీదకి ఒక ఫొటో విసిరేసింది అరుణమ్మ.

"అనారోగ్యంతో పిల్లాడు మరణించాడనీ, ఆ బాధ తట్టుకోలేక ఆ అమాయకురాలు కూడా ఆ రాత్రే నూతిలోకి దూకి చచ్చిపోయిందనీ ఏ సంబంధమూ లేని ఆ స్కూలు మాస్టరు ఏడుస్తూ చెప్పేడు. నిరాశగా వెనుతిరిగేను. తిరుగు ప్రయాణంలో మీ నాన్నగారి స్నేహితుడు తారసపడి వాళ్ళింటికి తీసుకువెళ్ళేరు. వాళ్ళమ్మాయి జయ. అక్కడ ఇంకో. విషాదగాధ విన్నాను. ప్రేమించినవాడు మోసం చేస్తే, ఏ పాపమూ ఎరుగని పసిబిడ్డని చంపుకోలేక, ఒక ఎకరం పొలం అమ్ముకుని తీర్థయాత్రల నెపంతో దూర ప్రాంతాలకి వెళ్ళిపోయి పుట్టిన పసిపిల్లని మనవూళ్ళోనే ఒక నర్సుకి పెంపకానికిచ్చి, ప్రతినెలా డబ్బు పంపి ఆ పిల్లని పెంచుతూ వున్నారు వాళ్ళు. ఎలాగయినా కూతురికి పెళ్ళి చేసి ఆ పసిబిడ్డని వాళ్ళే పెంచుకోవాలని వాళ్ళ తాపత్రయం. అయితే మోసం చేసి పెళ్ళి చెయ్యలేక. నిజం చెపితే ఎవరూ చేసుకోరనే భయంతో రోజులు గడిపేస్తున్నారు వాళ్ళు. ఆ తల్లినీ పిల్లనీ ఆదుకుంటే నువ్వు చేసిన పాపం, నిన్ను కని నేను చేసిన పాపం కొంతయినా ప్రక్షాళన అవుతాయనిపించి మీ పెళ్ళి నేనే జరిపించేను. ఈ మమతే జయ కూతురు" ఆగింది అరుణమ్మ.

"కన్నతల్లివయ్యుండి ఇంత మోసం చేస్తావా? ఇప్పుడే ఈ జయని బయటికి గెంటేస్తాను. నేను లక్షణంగా ఇంకో పెళ్ళి చేసుకుంటాను. ఎవరడ్డమొస్తారో చూస్తాను" కోపంతో ఊగిపోతూ అన్నాడు రాజారాం.

"నేనే అడ్డమొస్తాను. నా పేరనున్న డబ్బూ, ఈ ఇల్లూ, జయవాళ్ళ నాన్నగారి పొలమూ, ఆస్తీ, అన్నీ జయ పిల్లలిద్దరి పేరునా రాసి జయని గార్డియన్‌గా పెట్టేం. ఎందులోనూ నీకు చిల్లిగవ్వ రాదు. ఇంక ఇంకో పెళ్ళంటావా, నువ్వా పిచ్చి ప్రయత్నం చేస్తే. వెంటనే నేనొక పేపరు నోటీసు ఇస్తాను. నా కొడుకు పిచ్చివాడు. వాడు పెళ్ళాం పిల్లల్నొదిలేసి కట్నం కోసం ఇంకో పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాడు. వీడినెవరూ నమ్మకండి అని నీ ఫొటోతో సహా వేయిస్తాను. ఎంత ఖర్చయినా ఫరవాలేదు. దేశంలో వున్న అన్ని పేపర్లలోనూ నెల రోజులు వరుసగా వచ్చేలా చేస్తాను" దృఢంగా అంది అరుణమ్మ.

నిజంగా పిచ్చివాడిలాగే నిలబడి చూస్తున్నాడు రాజారాం.

జయ మెల్లగా లేచింది. సూటిగా భర్త కళ్ళలోకి చూసింది. "తొందరగా స్నానం చేసి రండి. భోజనం వడ్డిస్తాను" అంటూ లోపలికి నడిచింది. నిండు గర్భిణీ, ఎంతో ఆత్మవిశ్వాసంతో అలా నడుస్తూ వుంటే "ఎంతో అందంగా ఉంది 'జయ".

## Prashant Kocherlakota Recipient of 1999-2000 Sangeet Shringar Sanmaan

The Federation of Indian Students Associations and the International Student Council have selected Tabla Maestro Prashant Kocherlakota as the recipient of the Sangeet Shringar Sanmaan Award for the 1999-2000 year. Thousands of students, lecturers, Professors and audience members selected the young virtuoso as the recipient after nominating leading internationally recognized Indian masters as Pandit Vishwa Mohan Bhatt, Shubha Mudgal, Yogam Santhanam, Chitra Vishweshwaran and others. Professor Kocherlakota, although the youngest of those nominated, was selected as having the most powerful and positive influence as an artist not only in the University arena, but among general audiences as well, for his Tabla Solo performances. ***Son and disciple of veteran Tabla master Sri K. Paramjyoti***, Prashant Kocherlakota was awarded the title of "Kalaprapoorna" in 1995 by then Prime Minister P.V. Narasimha Rao, and this is the second International Award that the young maestro has been awarded in five years for his concerts, teaching, and his inspiring countless younger generation Indians to inquire into and study Indian music and culture. Prashant Kocherlakota was invited in 1998, in recognition of his service to Indian music, to join the faculty of the University of Pennsylvania where he has had the prestige to serve ever since as a Professor of Classical Indian Music and Tabla. ***Hailing from Hyderabad, A.P.***, Prashant arrived in the U.S. at the age of three and has since been influenced and groomed by stalwarts such as G.S. Sachdev, Zakir Hussain, and Pandit Ravi Shankar in the development of his music career. Professor Kocherlakota began the Matra Institute for Indian Music in 1993 through which he has produced top ranking young Tabla players. **The Sangeet Shringar Sanmaan Award will be conferred on Prashant Kocherlakota on the occasion of India's Independence, in August by the Indian Ambassador after a Tabla Solo performance in Harrisburg, PA.** ***Those interested in corresponding with Prashant Kocherlakota can reach him at*** pkocherlakota@hotmail.com *and his agent Diana Scotts at* Diana_Scotts@hotmail.com.

**Prashant Kocherlakota has been a lifelong member of the Telugu Fine Arts Society and credits TFAS and heartfully thanks its members for all of their support and inspiration over the years.**

**TFAS congratulates Prashant on his achievements and wishes his success in all his endeavours.**

# స్వాతి తిరునాళ్ 'నవరాత్రి కృతులు' ఒక పరిశీలన

ద్వారం వి.జె. లక్ష్మి
తిరుపతి

భారతీయ సంగీత చరిత్రలో వాగ్గేయకారులుగా తమ సంగీత రచనలతో భక్తి మార్గాన్ననుసరించి భగవదాశీస్సులను పొందిన మహనీయులెందరో వున్నారు. ఐతే, మహారాజులుగా ఉన్నత రాజవంశంలో జన్మించి, కళాభివృద్ధికి దోహదం చేస్తూ పండితులను పోషించడంతోపాటు 'స్వయంగా కళారూపాలెన్నింటిలోనో అత్యంత ప్రావీణ్యాన్ని' పొంది వాగ్గేయకారులుగా కూడా చరిత్ర ప్రసిద్ధులైనవారున్నారు. వీరిలో శాహ్‌జీ, రెండవ శెర్ఫోజీ, స్వాతి తిరునాళ్ సుప్రసిద్ధులు కాగా తనదైన ప్రత్యేకస్థానాన్ని పొందిన వాగ్గేయకారుడు స్వాతి తిరునాళ్ (1813 - 1847). ఈయన కర్ణాటక సంగీత త్రిమూర్తులైన త్యాగరాజస్వామి, ముత్తుస్వామిదీక్షితులు, శ్యామశాస్త్రులకు సమకాలికుడు.

**జననం - రాజ సింహాసనం :** రాజరాజవర్మ, లక్ష్మీబాయి రాజ దంపతులకు జన్మించారు. కేరళ రాష్ట్రంలోని తిరువాన్కూరులో తల్లి గర్భంలో ఉండగానే స్వాతి తిరునాళ్ సింహాసనానికి వారసుడు కావడంవల్ల ఈయనను 'గర్భ శ్రీమాన్' అని పిలిచేవారు. ఈయన పూర్తిపేరు శ్రీ పద్మనాభదాస, వంచీపాల, శ్రీరామవర్మ, కులశేఖర పెరుమాళ్.

**పోషకుడు:** భోజమహారాజు, హర్ష చక్రవర్తుల ఆస్థానాలను పోలి, స్వాతి తిరునాళ్ సంస్థానం కవులు, పండితులు, చిత్రకారులు, సంగీతజ్ఞులతో నిండి వుండేదని పెద్దలు చెబుతారు. ఈయన ఆస్థాన విద్వాంసులలో ముఖ్యులు క్షీరాబ్ధి శాస్త్రి, షట్కాల గోవిందమారార్, కన్నయ్య (శ్రీ త్యాగరాజస్వామి శిష్యుడు), తంజావూరు సోదరులు చిన్నయ, పొన్నయ, శివానందం, వడివేలు (Tanjore Quarteite), కోకిలకంఠ మేరుస్వామి, రంగ అయ్యంగార్ (హిందూస్థానీ విద్వాంసుడు), సులేమాన్ (హిందూస్థానీ విద్వాంసుడు), పరమేశ్వర భాగవతార్ చింతామణి (సారంగీ నాట్య నిపుణుడు) మరియు రవివర్మన్ తంపి.

**సంగీతసేవ**

**వివిధ రచనలు :** స్వాతి తిరునాళ్‌ను మహారాజ వాగ్గేయకారుడు, Royal Composer అని పిలుస్తారు. గీతాలు, తానవర్ణాలు, చౌకకాల వర్ణాలు, శబ్దాలు, స్వరజతులు, జతిస్వరాలు, కృతులు, తిల్లానాలు, జావళీలు, రాగమాలికలు, పదాలు వంటి వివిధ కర్ణాటక సంగీత రచనలతో బాటు టప్పా, ధ్రుపద్, ఖ్యాల్‌వంటి హిందూస్థానీ సంగీత రచనలు కూడా చేసిన ఘనత చరిత్రలో కేవలం స్వాతి తిరునాళ్ మహారాజుకే కలిగింది. 'అజామీళోపాఖ్యానం', 'కుచేలోపాఖ్యానం' అనే రెండు సంగీత నాటకాలను కూడా ఈయన రచించారు.

**ముద్ర :** స్వాతి తిరునాళ్ తమ కులదైవమైన విష్ణుదేవుని భక్తుడు పద్మనాభునిగా తన ఆరాధ్యదైవాన్ని ధ్యానిస్తూ తన రచనల్లో 'పద్మనాభ' 'కమలనాభ', 'సరసిజనాభ', 'అబ్జనాభ', 'అంబుజనాభ', 'వనజనాభ', 'వారిజనాభ', 'సరసీరుహనాభ', 'సరోజనాభ', 'సరసనాభ' మొదలైన పర్యాయముద్రలతో రచనలు చేశారు.

**సాముదాయ కృతులు :** 'నవరాత్రి కృతులు', 'నవరత్నమాలికా కీర్తనలు' అనే సాముదాయ కృతులను రచించారు స్వాతి తిరునాళ్. స్వాతి తిరునాళ్ రచనల్లో 'నవరాత్రి కృతు'లను ప్రత్యేకించి తిరువాన్కూరు (Travancore) లోని దసరా ఉత్సవాలకూ, ఈ కృతులకూ గల అవినాభావసంబంధాన్ని పరిశీలిద్దాం.

**నవరాత్రి కృతులు - విశేషాంశాలు**

స్వాతి తిరునాళ్ తమ ఇష్టదేవతామూర్తి ఐన జగజ్జనని మీద తొమ్మిది కృతులను గుచ్ఛ కృతులుగా రచించడం జరిగింది. వీటినే 'నవరాత్రి కృతులు' అంటారు.

ఈ కృతులు వరుసగా -

1. దేవీ జగజ్జననీ - శంకరాభరణం - ఆది
2. పాహిమాం శ్రీ రాజేశ్వరీ - కళ్యాణి - ఆది
3. దేవీ పావనే - సావేరి - ఆది
4. భారతీ మామవ - తోడి - ఆది
5. జననీమామవ - భైరవి - చాపు
6. సరసీరుహాస నజాయే - పంతువరాళి - ఆది
7. జననీ పాహి - శుద్ధసావేరి - చాపు
8. పాహి జననీ - నాటకురంజి - చాపు
9. పాహి పర్వతనందిని - ఆరభి - ఆది

**దేవీ స్తోత్రాలు :** ఈ నవరాత్రి కృతుల్లో మొదటి ఆరు శ్రీ సరస్వతీదేవి మీద, తదుపరి మూడూ శ్రీ పార్వతీదేవిని స్తుతిస్తూ రచించబడ్డాయి.

'వీణా పుస్తక రంజిత కరతలవికసిత కంజవరే అంబికే !' 'బుధజనపాలికే', 'ప్రీణిత మునిగేయే', 'సకల కళాలయ శారద హిమకర సదృశ విలాసయుతాననే', 'శుకసనకాది మునీశ్వర విరచిత సుందర పదయుగ పూజనే', 'శరణ సమాగత జనపరిపాలన సతతోద్యత కరుణాకులే', 'కరుణామయి', 'శుకశౌనక కౌశిక ముఖముని పరిదుపాసితే', 'బాహులాలసిత పుస్తక జపవట బంధురాభయవరే', 'వినుతనారదే', 'భావుకదాయికటాక్షవిలాసిని', 'నారదాది మునినుత నామ సముదాయే, 'భూరిమనోజ్ఞ కరాంచిత వీణాపుస్తక భాసిని', 'సుహాసిని', 'చారుహాసే', 'విద్యారూపే', 'శుభదే', 'వాసవాది సురవినుతే', 'దానభూతజనవిద్యా దానలోలే', 'నారదాది మనోనిలయే', 'భువనత్రయనాయికే', 'వరవీణావాదనలోల కరాంగుళజాలే', 'సుధామధురాలాపే', 'పూర్ణశరదిందు సమకాంతే', పరమామృత సుమధుర భాషిణి'. 'వినతజనవిద్యావితరణలోలే', 'శుభశీలే', 'నానాముని మనోమయవనజనిలయే', 'సతత పరిచిత వీణా నినాదే', లవంటి హృద్యమైన పదజాలంతో శ్రీ సరస్వతీదేవిని స్తుతిస్తూ, శ్రీ సరస్వతీదేవి పవిత్రతకు చిహ్నమైన ధవళ వస్త్ర ధారిణిగా తెల్లని కలువపై ఆసీనురాలై వీణావాద్యంతో పుస్తకాన్ని చేతధరించి తన శిరస్సుపై చంద్రబింబంతో కాపాడుతూ వుండే తల్లియనీ, ఆమె సృష్టికర్తయైన శ్రీ బ్రహ్మదేవుని రాణి, ఇంద్రాది సకల దేవతలచేత, శుక, శౌనక, నారదాది మునులచేత

నిరంతరం ఉపాసించబడుతుంది సరస్వతీదేవి దయామూర్తి, భక్తజనపరిపాలిని, వరప్రదాయిని అని అన్నారు స్వాతి తిరునాళ్.

చివరి మూడు నవరాత్రి కృతుల్లో శ్రీ పార్వతీదేవి పరమేశ్వరుని రాణిగా సింహాన్ని అధిష్టించి, చండ, ముండ, మహిషాసుర రాక్షసుల మదమణచి, భక్త జనకోటికి సకలవరాలను ఇచ్చే తల్లిగా కీర్తించబడింది. 'శైలరాజతనయే', చండముండనాశిని', 'శూలశోభితకరే', 'స్మరహరవల్లభే, 'పరమకృపావతి', 'పాలితసుజనమాలికే', 'మహిత బాహుబల మహిషాసురాదిగహన దహనాయితే', 'కేసరివాహవాహే', 'చరిత దూరిత భక్తదరనికరే', 'సకలశుభదే', 'హిమాచలకన్యే', 'సాహసికదారుణ చండముండనాశిని', 'పరమకృపావతి', 'శ్రీనీలకంఠదయితే', 'భక్తకల్పవల్లికే', 'కమనీయతమరూపే', 'శాంతహృదయగేహే', 'కేసరివాహనే', 'సమధికగుణవసతే' వంటి చక్కని వర్ణనలు కన్పిస్తాయి 7, 8, 9 కృతుల్లో శ్రీపార్వతీదేవి పరంగా.

### కృతుల్లోని వివిధ దేవీనామాలు

| | | |
|---|---|---|
| దేవీ జగజ్జననీ | → | శ్రీదేవి, జగజ్జనని, వాణి, శారద |
| పాహిమాం శ్రీరాజేశ్వరి | → | శ్రీ వాగీశ్వరి, భువనేశ్వరి, భారతి |
| దేవీ పావనే | → | భారతి, భువనేశ్వరి |
| భారతీమామవ | → | భారతి, భువనత్రయ నాయిక, శారద, ఆగమ మాయారూపి |
| జననీ మామవ | → | భారతి, కళ్యాణి, శ్యామల |
| సరసీరుహాసనజాయే | → | జగదీశ్వరి, భారతి |
| జననీ పాహి | → | జగదీశ్వరి, గౌరి |
| పాహిజననీ | → | పార్వతి,కౌముది, చండముండనాశిని, మతంగిణి |
| పాహిపర్వతనందిని | → | శాంభవి |

### సౌందర్యలహరి - ప్రభావం

'క్వణత్కాంచీదామా కరికలభ కుంభస్తననతా
పరిక్షీణా మధ్యే పరిణత శరశ్చంద్ర వదనా
ధనుర్బాణా న్పాశం సృణిమపి దధానా కరతలైః
పురస్తా దాస్తాం నః పురమథితు రాహో పురుషికా

ఈ శ్లోకమే స్వాతి తిరునాళ్‌కు స్ఫూర్తినిచ్చి, మహిషాసుర మర్దనియైన ఆ తల్లియొక్క వర్ణనలతో, దేవీ స్తోత్రాలుగా కూర్చబడ్డ నవరాత్రి కృతుల రచనకు ప్రేరణయ్యిందని విజ్ఞుల అభిప్రాయం.

### తిరువాన్కూరు దసరా మహోత్సవాలు - నవరాత్రి కృతుల ప్రాధాన్యత - గాన క్రమం

నవరాత్రులు తొమ్మిది రోజులలో ఈ నవరాత్రి కృతులు - తప్పనిసరిగా పూజతోబాటు గానం చేయడం తిరువాన్కూరు దసరా ఉత్సవాల సంప్రదాయంగా నాటి నుండి నేటివరకూ నిలిచి ఉంది. మొదటిరోజు మొదటి నవరాత్రి కృతి, రెండవరోజు రెండవకృతి - ఈవిధంగా ఏరోజుకుద్దేశించబడిన కీర్తనతో ఆ తొమ్మిదిరోజులు తొమ్మిది కృతులు ఒక్కొక్కటి చొప్పున వరుసగా పాడతారు. ఆనాడు, ఈ కీర్తనా గానసరళి ఈవిధంగా ఉండేదని సంగీతజ్ఞులు చెబుతారు. ముందుగా ఆస్థాన ప్రధాన గాయకుడు నవరాత్రుల్లో ఆరోజుకుద్దేశించబడ్డ కృతిని తీసుకుని, రాగాన్ని, వెంటనే తానాన్ని ఆలాపిస్తాడు. తరువాత సంగీత విద్వాంసులందరూ కలిసి బృందగానంగా ఆ కృతిని పాడేవారు. వెంటనే ప్రధానగాయకుడు స్వరకల్పన ప్రారంభించగా, విద్వాంసులందరూ ఒకరితర్వాత ఒకరుగా వరుసక్రమంలో స్వరకల్పనలు చేసేవారు. ఇది కన్నులపండువగా, వీనుల విందుగా ఉండేది. కాలక్రమేణా ఆస్థానాలు రద్దు అయినా, నేటికీ దసరా మహోత్సవాల్లో రోజుకొక్కటి చొప్పున అదే క్రమంలో తొమ్మిదిరోజులూ కలిసి నవరాత్రి కృతులు గానం చేయడం సంప్రదాయబద్ధంగా నిలిచిఉండడం 'సాంప్రదాయ విశిష్టతను' గౌరవించే మన భారతీయ సంస్కృతికి నిదర్శనం.

**నవరాత్రి కృతుల్లోని వివిధ ముద్రలు - ప్రత్యేకత:** సర్వసాధారణంగా ప్రతి సంగీత రచనలో వాగ్గేయకారముద్ర (Signature of the Composer) ఉంటుంది. దీనితోబాటు వాగ్గేయకారులు రాగముద్ర (The name of the raga in which the particular composition is being composed), క్షేత్రముద్ర (ఏ క్షేత్రంలో వెలిసిన దైవాన్ని స్తుతి కీర్తనలో చేస్తున్నారో ఆ క్షేత్రం పేరు) సాధారణంగా కొన్నిసార్లు వాడటం జరుగుతుంది.

ఐతే, స్వాతి తిరునాళ్ తన ప్రత్యేకశైలిలో ఈ కృతుల్లో 'నవరాత్రోత్సవ', 'నవరాత్రికోత్సవ' అనే ప్రయోగాలలో 'ఉత్సవముద్ర'ను 'వంచీ నృపాలక వంశ శుభోదయ' అనే 'రాజముద్ర'ను ప్రవేశపెట్టారు. ఇది సంగీత రచనల్లో ప్రత్యేక ప్రయోగంగా చెప్పుకోవచ్చును. ఈ నవరాత్రి కృతుల్లోని ముద్రలను గమనిద్దాం.

| | | |
|---|---|---|
| మొదటి కృతి | — | 'నవరాత్రోత్సవ' (ముద్ర) |
| రెండవకృతి | — | 'నవరాత్రికోత్సవ' (ముద్ర) |
| మూడవ కృతి | — | 'పద్మనాభ భవవిలాసినీ' |
| నాలుగవ కృతి | — | 'పద్మనాభ పదసేవక' |
| ఐదవ కృతి | — | 'పద్మనాభ సేవక' |
| ఆరవ కృతి | — | 'పద్మనాభ పదసేవక' |
| ఏడవ కృతి | — | 'శ్రీ పద్మనాభ సహోదరి' |
| ఎనిమిదవ కృతి | — | 'శ్రీ పద్మనాభ సహోదరి' |
| తొమ్మిదవ కృతి | — | 'వంచీ నృపాలక వంశ శుభోదయ' |

**రాగభావ దర్పణం :** ప్రధాన (Major) రాగాలైన శంకరాభరణం, తోడి, కళ్యాణి, భైరవి, పంతువరాళి, సావేరి రాగాలతోబాటు రక్తిరాగాలైన శుద్ధసావేరి, నాటకురంజి, ఆరభిలవంటి రాగభావం తొణికిసలాడే రాగాలు ఉపయోగించారు స్వాతి తిరునాళ్. సంగీత పరంగా చక్కని రాగస్వరూపాన్నీ, ప్రౌఢ సాహిత్యాన్ని కలిగిన జీవంతో తొణికిసలాడే భారీ ఆకృతులీ నవరాత్రి కృతులు.

**తాళగతులు :** నవరాత్రి కృతులు ఆది, చాపు ఈ రెండు తాళాల్లో మాత్రమే రచించబడ్డాయి. ఎత్తుగడ (గ్రహం)ల్లో సమ, అనాగత, అతీత పద్ధతులు మూడింటినీ వినియోగించారు స్వాతి తిరునాళ్.

కళ్యాణి, పంతువరాళి, ఆరభిరాగకృతులు-సమగ్రహంలో

సావేరి, ఆరభి, భైరవి, శంకరాభరణం, నాటకురంజి, శుద్ధసావేరి, పంతువరాళి అనాగత గ్రహంలో రచింపబడ్డాయి. కొన్ని చరణాల ఎత్తుగడల్లో, అనుపల్లవి పాదాలమధ్య అతీత గ్రహం కూడా వినియోగింపబడింది.

**కృతి విభజన** : నవరాత్రి కృతుల్లో పల్లవి, అనుపల్లవి, చరణాలు - ప్రధాన విభాగాలు. సాధారణంగా ప్రతి కృతికి మూడేసి చరణాల చొప్పున రచించారు. ఐతే మొట్టమొదటి 'దేవీ జగజ్జననీ' కృతికి మాత్రం ఐదు చరణాలు వున్నాయి. ఇందులో మొదటి చరణం ఐదు ఆవర్తాలలో రచింపబడింది.

**సంగీత, సాహిత్యాలు - యతి, ప్రాస, అలంకారాది విశేషాలు**

సాహిత్యం : నవరాత్రి కృతుల్లోని సాహిత్యభాగం గొప్పశబ్దవిన్యాసాలతో, ధ్వనిలో, - భావంలో కూడా గొప్పగా అలరిస్తుంది. ఈ కృతులు 'సంస్కృతభాష'లో ప్రౌఢరీతిలో ఉంటాయి. శ్రీ ముత్తుస్వామి దీక్షితులవారి నవావరణకృతులను జ్ఞప్తికి తెస్తాయీ నవరాత్రి కృతులు. మాధుర్యం, ఓజస్సు, ప్రసాద లక్షణాలవంటి కావ్యగుణాలు గల్గిన ఈ నవరాత్రికృతులు మాత్రయతిని కలిగి ఉంటాయి. పెద్ద పెద్ద సమాసాలు, రీవితో సంస్కృతభాషలో నడిచినా, అందులో సంగీతలయ గతులహొయలు కన్పిస్తుంది.

ఉదా: 'సకల కళాలయశారద హిమకర సదృశ విలాసయుతాసనే' 'మకరవరాంక శరాసనమౌర్వీమహితతరాలక మోహనే!

ఉపమ, ఉత్ప్రేక్ష, స్వభావోక్తి వంటి అలంకారాలను ఈ కృతుల్లో విరివిగా ప్రయోగించారు స్వాతితిరునాళ్. 'ప్రాస' ల్లో ద్వితీయాక్షరప్రాస, అంత్యప్రాసలురెండూ కన్పిస్తాయీ సాహిత్యాల్లో.

ఉదా: ద్వితీయాక్షరప్రాస
దేవీ, జగజ్జననీ దేహీ కృపయా మమ
తావక చరణ భక్తిమ్ ॥
దేవ మకుటమణి దేదీప్యమానపదే
కేవలానందపూర్ణే కీరసువాణి వాణి ॥
అంత్యప్రాస
వీణాపుస్తకరంజిత కరతల వికసిత కంజవరామ్బికే
వేణీ మంజిమపుంజ వినిర్జిత వితత వనమాలికే ॥
'అంతరుక్తి' కి ఉదాహరణగా -
జననీ! మామవమేయే! భారతీ జయ
సరసిజాసన జాయే!
అనుపమిత కమలవాసే! చారు
హసితకృత కుందనిరాసే! దేవీ
మునివరేడిత విమల చరితే!
మోహనీయ గుణౌఘ భరితే!

'యతి' ప్రయోగం కూడా ఈకృతుల్లో పలుచోట్ల కన్పిస్తుంది. సంగీత రచనల్లో మొదటి అక్షరం తిరిగి పాదం మధ్యలో తిరిగి రావడాన్నే యతి అంటారు. ఇది 'వర్గాక్షరాలకు' కూడా వర్తిస్తుంది.

దేహీ తవక దయామయిభారతీ
దేహీ బోధ శుభోదయకమిహ
.......................................
బాహులాలసిత పుస్తకజపవత
బంధుర అభయరపరచిన్మయి ॥

సంగీతాలంకరణలు: సంగీతరచనల్లో అలంకరణలుగా (Musical embellishments) మధ్యమకాలసాహిత్యం, స్వరాక్షరాలు, చిట్టస్వరం, శోలికట్టు స్వరాలవంటివి ఈకృతుల్లో శోభించాయి. స్వరాక్షరాల్లోని మూడురకాలైన శుద్ధ, సూచిత, మిశ్రమస్వరాక్షరాలుకూడా పలుచోట్ల కనిపిస్తాయి.

ఉదాహరణకు: 1. 'దేవీజగజ్జననీ' కృతిలో
గ మ పా; గమపా; [గ] రిసా
దే - వీ జ - - [గ] - -
శుద్ధస్వరాక్షరం
సా ద [నీ] సా;
జ - [న] నీ
సూచితస్వరాక్షరం
2. సా రి [నీ] ద
మోహ [నీ] య శుద్ధస్వరాక్షరం - భైరవి కృతి అనుపల్లవిలో.
3. [పా,] దప 'పాహిపర్వతనందినీ' కృతిలో
[పా] హి
4. పా; పమ [దా] ద సావేరి 'దేవీపావనే' కృతిలో
భా వుక [దా] యి
ద సనిదా డ పదు పా [ప] స
క టా - - క్ష వి - లా [పి] ని

**చరిత్ర ప్రసిద్ధాలు** : ఘనమైన సంగీత, సాహిత్య సంపద కలిగిన ఈ నవరాత్రి కృతులు Structural, Verbal, Musical అలంకారాలతో, సంప్రదాయబద్ధంగా నేటికీ దేవీ ఉత్సవాల్లో గానంచేయబడుతున్న చారిత్రాత్మక సంగీతరచనలు. కేవలం **34** యేళ్ళకాలంపాటు మాత్రమే జీవించి భగవంతుడి సన్నిధికి చేరుకున్న స్వాతితిరునాళ్ మహారాజు ఇటువంటి యెన్నో సంగీతరచనలు చేసుకొని తన జీవితాన్ని ధన్యం చేసుకొన్న సద్భక్తుడు స్వాతితిరునాళ్. వీరు రచించిన నవరాత్రికృతులు మొదలైన సంగీత రచనలూ భారతీయ సంస్కృతి నిలిచిఉన్నంతకాలం చరిత్రలో నిలిచివుంటాయి అంటే అతిశయోక్తి కాదు.

---

# అష్టలక్ష్మి గీతం

ప. శ్రీ దేవీ శివమనోహరీ శ్రీ భువనేశ్వరీ
మాధవసుమనోహరీ మంగళకరీ శుభకరీ....

చ. ఆదిలక్ష్మి ధాన్యలక్ష్మి ధనలక్ష్మి సంతానలక్ష్మి
ఆదరమున అఖిలజనుల పాలించే పరమపావని .....

చ. విజయలక్ష్మి ధైర్యలక్ష్మి గజలక్ష్మి విద్యాలక్ష్మి
నిజభక్తుల తరుణజూపు నిరుపమ గుణశాలినీ......

- చల్లా సత్యవతి
Matawan, NJ



Sekhar Vemparala MBA, CFP

# American Express Finanical Advisors Inc.

## Talk To Us About A Roth IRA. We *Might* Make A Convert Out Of You.

With all the media attention about the new Roth IRA, you might think converting to one is an automatic decision.

For many, a Roth conversion is a good move. But for others, a traditional IRA is still the way to go. So how do you decide?

At American Express Financial Advisors we can interpret the new rules — then help you determine what works best for you.

Call today for a free, initial consultation.

*Financial advice for changing times.*


**Sekhar Vemparala MBA, CFP**

**61, South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652**

**(800) 437-8526**


AMERICAN EXPRESS®

FINANCIAL ADVISORS

0198 /

# Shanthi Travel, Inc.

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07506

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**

AUTHORIZED AGENT FOR AIR INDIA
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY & COURTEOUS SERVICE

FULLY COMPUTERIZED

WE SPEAK TELUGU, HINDI, KANNADA & URDU

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

HOURS
Mon. – Fri. : 10 am - 6 pm
Saturday : 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS **Travel Agency** Representative

Member
ASTA
American Society of Travel Agents